# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 88 | శుక్రవారం 28-03-2025 | పేజీలు : 12 | వెల-6




## ఇంటి ఆడపడుచుకు చీర..సారెతో
# వందలాది కిలోమీటర్ల పాదయాత్ర

ఆత్మకూరు మార్చి 27 నంది పత్రిక

వివరాలు 2లో



ఏళ్ల తరబడి కొనసాగుతున్న
సంప్రదాయం,
నెల రోజుల ముందు నుంచే
పాదయాత్ర,
మండుటెండలను లెక్కచేయని
కన్నడ భక్తులు
అన్న దానం చేస్తున్న స్వఛ్ఛరేద
సంస్థలు














## వైసీపీకి వేసవి సెలవులు

వానాకాలం వచ్చేదాకా కార్యక్రమాల్లేవ్..
ప్రతి గురువారం బెంగళూరుకు జగన్
లోక్‌సభ స్థానంలో మూడేసి రోజులు బస
చేస్తానంటూ గతంలో హామీ
జిల్లాల్లో పర్యటిస్తాననీ ప్రకటన.. అతీగతీ
లేదని వైసీపీ శ్రేణుల్లో అసంతృప్తి

2లో



## అవిశ్వాసం వైపుగా..

అధినేతల రంగప్రవేశంతో
ఊపందుకున్న మున్సిపల్ రాజకీయం
అటు బొత్స, చిన్నశ్రీను, ఇటు
నాయన సోదరులు
తీర్మానం ప్రవేశపెట్టే అవకాశం
టీడీపీ, వైసీపీ అసమ్మతి
కౌన్సిలర్లలో ఉత్కంఠ

2లో



## కాళేశ్వరం ప్రాజెక్టుపై రేవంత్ రెడ్డి వర్సెస్ కేటీఆర్

రైతులు నష్టపోతున్నా ప్రభుత్వం
పట్టించుకోవడం లేదన్న కేటీఆర్
కాళేశ్వరంను కూలేశ్వరమని మంత్రులు
అనడం సరికాదని వ్యాఖ్య
గతంలో కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులతోనే
నీటిని ఇవ్వవచ్చన్న రేవంత్ రెడ్డి

2లో





# పుష్కరాల్లోపే పోలవరం

## ముందు పరిహారం.. ఆ తర్వాతే ప్రారంభం: చంద్రబాబు

2026 డిసెంబరుకల్లా చెల్లింపులు
ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేశారు
వారికి న్యాయం చేసే బాధ్యత ప్రభుత్వానిదే
గత పాలకులవన్నీ మాయమాటలే
పరిహారం ఇస్తామన్నారు.. ఎక్కడ?
మేమే ఇచ్చాం.. ఇంకా ఇస్తాం
పోలవరం నిర్మాణం నా సెంటిమెంటు
చెప్పిన పనులు చేయకపోతే బ్లాక్
లిస్టులోకి కాంట్రాక్టర్లు: సీఎం
పోలవరంలో క్షేత్ర స్థాయి పర్యటన
ఏరియల్ వ్యూ ద్వారా పనుల పరిశీలన
నిర్వాసితులతో ముఖ్యమంత్రి
ముఖాముఖి

2లో

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం నా సెంటిమెంట్. నష్టం జరిగినా, జాప్యం జరిగినా ఎక్కువ బాధపడేది నేనే. ప్రాజెక్టు నిర్మించే అవకాశం నాకు దక్కింది. దీనిని వినియోగించుకుని పూర్తి చేయాలన్నదే నా అభిలాష. నేనే పూర్తి చేయాలని ఆశిస్తున్నా..జగన్ హయాంలో జరిగిన తప్పు చరిత్ర క్షమించరాని నేరం. అహంభావం, తెలియనితనం, రాజకీయ కక్షతో ప్రాజెక్టుకు నష్టం కలిగించారు. జాతీయ ప్రాజెక్టును, ప్రజల ఆస్తిని నాశనం చేసే హక్కు ఎవరికీ లేదు.

## విజయవాడలో ముస్లింలకు ఇఫ్తార్ విందు.
# హాజరైన సీఎం చంద్రబాబు



కొనసాగుతున్న రంజాన్ మాసం
విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్ లో ముస్లింలకు ఇఫ్తార్
ఏర్పాటు చేసిన ఏపీ సర్కారు
ముస్లింలతో కలిసి నమాజ్ చేసిన చంద్రబాబు
ప్రతి ముస్లిం కుటుంబాన్ని పైకి తీసుకువస్తామని హామీ

ప్రస్తుతం పవిత్ర రంజాన్ మాసం కొనసాగుతుండడంతో ఏపీ ప్రభుత్వం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసింది. విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. ముస్లింలతో కలిసి నమాజ్ చేశారు. వారితో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరించారు. ఈ సందరరేగా చంద్రబాబు మాట్లాడుతూ, కూటమి పాలనలో ప్రతి ముస్లిం కుటుంబాన్ని పైకి తీసుకువస్తామని భరోసా ఇచ్చారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడతామని హామీ ఇచ్చారు. పేదలతో నేనుండాలనేదే నా జీవితాశయం అని స్పష్టం చేశారు. పేదవాళ్లను పైకి తీసుకువచ్చేందుకే ఈ నెల 30న పీ4 అమలుకు శ్రీకారం చుడుతున్నామని చెప్పారు.

# పదో తరగతి పేపర్ లీక్...
## ముగ్గురు ఉపాధ్యాయులపై వేటు

తెలంగాణలో జరుగుతున్న పదో తరగతి పరీక్షలు
కామారెడ్డి జిల్లా జుక్కల్ లో నిన్న పేపర్ లీక్
కొన్ని ప్రశ్నలను పేపర్ పై రాసి బయటకు పంపిన సిబ్బంది

తెలంగాణలో పదో తరగతి పరీక్షలు జరుగుతున్నాయి. ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరగనున్నాయి. మరోవైపు, పలు ప్రాంతాల్లో క్వశ్చన్ పేపర్ లీకేజీ ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా నిన్న కామారెడ్డి జిల్లాలో పేపర్ లీక్ అయింది.

2లో



# పుష్కరాల్లోపే పోలవరం

గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసే విధంగా కార్యాచరణ రూపొందించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. రాష్ట్రానికి జీవనాడి అయిన ఈ ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రాజెక్టు నుంచి నీళ్లు విడుదల చేయకముందే నిర్వాసితులందరికీ పునరావాసం పూర్తిచేస్తామని.. ఆ తర్వాతే ప్రాజెక్టును ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. గురువారం ఆయన క్షేత్ర స్థాయిలో ప్రాజెక్టు ప్రాంతంలో పర్యటించారు. తొలుత పనులను ఏరియల్ వ్యూ ద్వారా, తర్వాత ప్రత్యక్షంగా పరిశీలించారు. అధికారులు, కాంట్రాక్టు సంస్థలతో సమీక్ష జరిపారు. నిర్వాసితులతో ముఖాముఖి సమావేశమయ్యారు. విలేకరులతోనూ మాట్లాడారు. గోదావరి పుష్కరాలు 2027 జూలై 23 నుంచి ఆగస్టు 3 వరకు జరగనున్నాయి. ఆ ఏడాది డిసెంబరునాటికి పోలవరాన్ని పూర్తిచేయాలని ప్రభుత్వం తొలుత లక్ష్యంగా పెట్టుకుంది. అయితే పుష్కరాలు వచ్చేలోపే పూర్తిచేస్తామని సీఎం తాజాగా ప్రకటించారు. ప్రాజెక్టు మొదటి దశలో ఆర్ అండ్ ఆర్, భూసేకరణ కింద వచ్చే ఏడాది డిసెంబరు నాటికి 6,000 కోట్లకుపైగా ఖర్చవుతాయన్నారు. మొదటి దశ పూర్తయ్యాక 45.74 కాంటూరు పరిధిలో పనులు చేపట్టాల్సి ఉందన్నారు. పరిహారం విషయంలో అందరికీ న్యాయం జరగాలని, ఎక్కడా అక్రమాలు జరగడానికి వీల్లేదని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. 2019లో టీడీపీ ప్రభుత్వమే మళ్లీ వచ్చి ఉంటే 2020కే ప్రాజెక్టు పూర్తయ్యేదన్నారు. గత పాలకులు దీనికి ఏ గ తి పట్టించారో చూశామని.. ఆలస్యం చేయడం వల్ల ఖర్చు భారీగా పెరిగిపోయిందని చెప్పా రు. డయాఫ్రం వాల్ దెబ్బతిన్నా ఎవరికీ తెలియలేదని, కాఫర్ డ్యాం సకాలంలో పూర్తి చేసి ఉంటే ఈ నష్టం జరిగేది కాదని అన్నారు. పోలవరం ప్రాజెక్టు అ?థారిటీ (పీపీఏ), కేంద్రం ముందే చెప్పినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని, ఒక్కసారి ఓట్లేసినందుకు రాష్ట్రానికి జీవనాడి దెబ్బ తినే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. నిపుణుల కమిటీ పరిశీలించి, దెబ్బతిన్న వాల్ మళ్లీ నిర్మించాలని చేసిన సూచనకు కేంద్రం, రాష్ట్రం ఆమోదముద్ర వేశాయన్నారు. రూ.400 కోట్లతో తాము వాల్ పూర్తిచేశామని.. ఇప్పుడు జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మళ్లీ రూ.990 కోట్లతో కొత్తది కట్టాల్సి వస్తోందన్నారు. ఎగువ కాఫర్ డ్యాం నుంచి సీపేజీని నివారించేందుకు బట్రస్ డ్యాం నిర్మిస్తున్నామని.. రెండు నెలల్లోనే పూర్తవుతుందన్నారు. ప్రాజెక్టు వద్ద ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణంతోపాటు పర్యాటకులను ఆకర్షించే విధంగా అభివృద్ధి చేయాలని సూచించారు. పోలవరం–బనకచర్ల అనుసంధాన పథకం జీవితానికి ఒక పరమార్థమని.. ప్రధాని మోదీ సహకారంతో ఇది కూడా పూర్తిచేస్తామని తెలిపారు. ఇంకా సీఎం ఏమన్నారంటే..

**అలసత్వం కూడదు..** అత్యంత ప్రతిషా'త్మకంగా నిర్మిస్తున్న ప్రాజెక్టు నిర్మాణ పనులన్నీ శరవేగంగా పూర్తి చేయాల్సిన బాధ్యత కాంట్రాక్టు ఏజెన్సీది.. ఇంజనీరింగ్ అధికారులదే. అలసత్వం కూడదు. పనులు పూర్తిచేసేందుకు దశల వారీగా లక్ష్యాలను నిర్దేశిస్తున్నాం. ఈ ఏడాది డిసెంబరుకల్లా డయాఫ్రం వాల్ పూర్తిచేయాలి. కుడి ప్రధాన కాలువ కనెక్టివిటీలను 2026 జూలై నాటికి పూర్తి చేయాలి. ఈసీఆర్ఎఫ్ గ్యాప్–1 పనులను 2026 మార్చి నాటికి, ఈసీఆర్ఎఫ్ గ్యాప్–2 పనులను 2027 డిసెంబరు నాటికి పూర్తి చేయాలని లక్ష్యం విధించినా ఆలోపే పూర్తి చేయాలి. గడువులోగా పూర్తి చేయని కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెడతాం.

**రూ.10 లక్షల పరిహారం ఇచ్చారా?** 2014–19 మధ్య మా ప్రభుత్వం ఇచ్చిన పరిహారం సరిపోదని.. ప్రతిపక్షంలో ఉన్న జగన్ రూ.10 లక్షలు పరిహారం ఇస్తానన్నాడు.. గద్దెనెక్కాక ఇచ్చాడా? ఐదేళ్లలో రూపాయి కూడా ఇచ్చింది లేదు. కనీసం వరదలు వచ్చినప్పుడూ నిర్వాసితులను పట్టించుకోలేదు. ప్రాజెక్టు పూర్తవ్వాలంటే తెలంగాణలోని ఏడు ముంపు మండలాలు ఏపీలో విలీనం చేయాలని అప్పట్లో ప్రధానిని ఒప్పించాం. 2014లో మేం రాక ముందు చాలా తక్కువ పరిహారం ఇచ్చారు. మేమొచ్చాక రూ.4,311 కోట్లు చెల్లించాం. 2019లో వచ్చిన జగన్ ప్రభుత్వం ఆ ఐదేళ్లలో ఒక్కసారి కూడా మీ గురించి ఆలోచించలేదు. 2024లో కూటమి ప్రభుత్వం వచ్చాక నిర్వాసితుల ఖాతాల్లో రూ.829 కోట్లు జమ చేశాం. సోమవారాన్ని పోలవరంగా మార్చుకుని పనిచేశాను. 33 సార్లు ప్రాజెక్టును సందర్శించా. 2027 నాటికి పునరావాసాలు పూర్తిచేస్తాం. కొందరి పేర్లు తొలగించారని బాధితులు చెబుతున్నారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. అర్హులైన అందరికీ పరిహారం చెల్లిస్తాం. పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిధులను గత పాలకులు ఇతర అవసరాలకు మళ్లించారు. ప్రాజెక్టు సకాలంలో పూర్తయి ఉంటే మీరు ఈ పాటికే స్థిరపడేవారు. పోలవరం హైడల్ ప్రాజెక్టు పూర్తయి ఉంటే రూ.2,500 కోట్లు ఆదాయం వచ్చేది. దానినీ ఆలస్యం చేయడంతో అదనపు భారం పడి ఖర్చు పెరిగింది.

**ఇప్పుడా మాయమాటలు ఉండవు..** పునరావాసం కల్పించిన తర్వాత మీ ఆదాయ మార్గాలు, జీవన ప్రమాణాలు పెరగడానికి చర్యలు తీసుకుంటాం. మీరంతా ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించారు. మీరు ధైర్యంగా ఉండండి. ఇది మీ ప్రభుత్వం. మనందరి ప్రభుత్వం. మంచిని మంచిగా చెబితే మరింత మంచి జరుగుతుంది. మంచి చేసిన వారికి సహకరించకపోతే తప్పే అవుతుంది. ఈ ప్రభుత్వంలో దళారులు, దొంగలు, మోసగాళ్లు, మాయమాటలు చెప్పేవారు అసలు లేరు. చేసే పని మాత్రమే చెప్పి చేసి చూపిస్తాం. ప్రాజెక్టు కోసం గిరిజనులు ఎక్కువ త్యాగం చేశారు. ఇళ్లు నిర్మించుకునే గిరిజనులకు రూ.75 వేలు అదనంగా మన ప్రభుత్వం అందిస్తుంది. ఖర్చు పెట్టే ప్రతి పైసా మీకే చెందాలి.

**886 కోట్లు కావాలి..** ప్రాజెక్టు అత్యవసర పనుల నిమిత్తం రూ.400 కోట్లు, భూసేకరణ, పునరావాస కార్యక్రమానికి రూ.486 కోట్లు అవసరమని.. మొత్తమ్మీద రూ.886 కోట్లు అందుబాటులో ఉంచాలని ఇంజనీరింగ్ అధికారులు సీఎంను కోరారు. పర్యటనలో ఆయన వెంట జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు, పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్, సలహాదారు–ఈఎన్‌సీ ఎం.వెంకటేశ్వరావు, ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్ ఎస్.రామచంద్రారెడ్డి, జెన్‌కో ఎండీ చక్రధరబాబు, ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ నరసింహమూర్తి, మేఘా ఇంజనీరింగ్ కంపెనీ డైరెక్టర్ సుబ్బయ్య, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, పితాని సత్యనారాయణ, సొంగా రోషన్ కుమార్, కామినేని శ్రీనివాస్, మాజీ మంత్రి పీతల సుజాత తదితరులు ఉన్నారు

# పదో తరగతి పేపర్ లీక్

జుక్కల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రశ్నాపత్రంలోని కొన్ని ప్రశ్నలను సిబ్బంది లీక్ చేశారు. పరీక్షకు కొన్ని నిమిషాల ముందు కొన్ని ప్రశ్నలను కాగితంపై రాసి బయటకు పంపారు. ఆ ప్రశ్నలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ సునీల్, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్ భీమ్, ఇన్విజిలేటర్ దీపికను విధుల నుంచి సస్పెండ్ చేశారు.

# వైసీపీకి వేసవి సెలవులు

వైసీపీకి ఆ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వేసవి సెలవులు ప్రకటించేశారా? వానాకాలం వచ్చేదాకా పార్టీ కార్యక్రమాలు చేపట్టే యోచనే లేదా? ..వైసీపీ శ్రేణుల్లో ఇప్పుడు వీటిపైనే చర్చ జరుగుతోంది. జగన్ దంపతులు గడచిన కొన్ని నెలలుగా ప్రతి గురువారం బెంగళూరు యలహంక ప్యాలెస్‌కు వెళ్తున్నారు. తిరిగి సోమవారం రాత్రి లేదా మంగళవారం ఉదయం తాడేపల్లి ప్యాలెసకు చేరుకుంటున్నారు. అంటే.. గట్టిగా రెండ్రోజులు మాత్రమే తాడేపల్లిలో బస చేస్తున్నారు. ఈ రెండు రోజుల విడిదిలోనూ జగన్ పార్టీ తరఫున ప్రత్యేక కార్యక్రమాలేమీ చేపట్టడం లేదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా తలపెట్టిన రైతు పోరు, విద్యుత్ చార్జీల పోరు, యువత (ఫీజు) పోరు ఆందోళనల బాధ్యతలను పార్టీలో మిగిలి ఉన్న ముఖ్య నేతలపైనే వేసేశారు. తానెక్కడా పాల్గొనలేదు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కోటరీలో కీలకమైన నేతలుగా చెలామణి అయిన వారెవరూ ఈ నిరసనల్లో పాల్గొనడం లేదు. పైగా వాటికి ప్రజాస్పందన కూడా లేదు. అయినా భారీ స్థాయిలో ఉద్యమించినట్లుగా ఐప్యాక్ బృందం మార్ఫింగ్ ఫొటోలు, వీడియోలు చూపింది. యువత పోరులో పాల్గొనేందుకు విద్యార్థులను పంపాలని కాలేజీల యాజమాన్యాలతో వైసీపీ స్థానిక నేతలు గొడవ పడిన ఉదంతాలు బయటపడ్డాయి. విద్యార్థుల బదులు 45 ఏళ్లు పైబడినవారిని తీసుకొచ్చి నిలబెట్టారు. దీంతో ఈ ఆందోళన నవ్వులపాలైంది. రాష్ట్రంలో ఎండలు మండుతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలకు జనం రావడం లేదు. పార్టీ నేతలు జన సమీకరణ కూడా చేయడం లేదు. ఈ పరిస్థితుల్లో ఆందోళనలపై జగన్ పునరాలోచనలో పడ్డారని, వేసవి తీవ్రత తగ్గేంతవరకూ.. అంటే వానాకాలం వచ్చి వాతావరణం చల్లబడేవరకు నిరసనలు, పార్టీ సమావేశాలు చేపట్టకూడదని నిర?యించారని వైసీపీ నేతలు చెబుతున్నారు. ఇది ఒక విధంగా వైసీపీకి వేసవి సెలవులు ప్రకటించినట్లేనని అంగీకరిస్తున్నారు.

**జిల్లా టూర్ల ఊసేదీ?** సంక్రాంతి తర్వాత జిల్లాల పర్యటనకు వస్తానని.. ప్రతి లోక్‌సభ నియోజకవర్గంలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో రెండు రోజులపాటు సమీక్షలు నిర్వహిస్తానని డిసెంబర్లో జరిగిన ముఖ్య నేతల భేటీలో జగన్ చెప్పారు. ఆ తర్వాత ప్రతి లోక్‌సభ స్థానంలో మూడేసి రోజులు బస చేసి.. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై కీలక నిర?యాలు తీసుకుంటానన్నారు. కానీ ఉగాది వస్తున్నా.. ఆ ఊసే ఎత్తడం లేదు.

# అవిశ్వాసం వైపుగా..

బొబ్బిలి మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టే దిశగా పరిణామాలు జరుగుతున్నాయి. ఇప్పటికే దీనిపై బొబ్బిలి అంతా చర్చలు సాగుతున్నాయి. మాజీ మంత్రి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఆర్‌వీ సుజయ్‌కృష?రంగారావు మున్సిపల్ అవిశ్వాస తీర్మానంపై ఇటీవల తొలిసారిగా పెదవి విప్పడంతో వైసీపీ శిబిరంలో కలకలం రేగింది. అన్నకు మద్దతుగా ఎమ్మెల్యే బేబీనాయన కూడా ప్రకటించారు. దీంతో మున్సిపల్ రాజకీయం కాస్త వేడెక్కినట్లయింది. అన్నదమ్ములిద్దరూ మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టేందుకు మొగ్గుచూపినట్లు నిర్ధారణ కావడంతో తెలుగుదేశం శిబిరంలోనే కాకుండా వైసీపీలో ఉన్న అసమ్మతి వర్గంలోనూ జోష్ పెరిగింది. సుజయ్ మాట్లాడాక మున్సిపల్ చైర్మన్ సావు హుటాహుటిన పక్కి గ్రామానికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత శంబంగి వెంకటచినఅప్పలనాయుడుతో మంతనాలు జరిపారని సమాచారం. ఎమ్మెల్సీ, మాజీ మంత్రి, వైసీపీకి పెద్ద దిక్కుగా ఉన్న బొత్స సత్యనారాయణ సైతం ఈ అంశంలో చాలా సీరియస్‌గా ఉన్నట్లు తెలిసింది. వైసీపీలో ఉన్న అసమ్మతి కౌన్సిలర్లందరినీ తనతో ఫోన్‌లో మాట్లాడే ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు ఆ వర్గాలు తెలిపాయి. బుధవారం సాయంత్రం విజయనగరం జిల్లాపరిషత్ చైర్మన్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు చిన్న శ్రీను దగ్గరికి వైసీపీ కౌన్సిలర్లు వెళ్లి భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఆ సమావేశానికి గాని, మున్సిపల్ చైర్మన్ ప్రీ కౌన్సిల్ సమావేశానికి గాని అసమ్మతి వర్గీయులైన కౌన్సిలర్లు ఎవరూ హాజరు కాకపోవడం మరో ట్విస్టుగా పరిశీలకులు భావిస్తున్నారు. – అసమ్మతి వర్గంలో ఉన్న తొమ్మిది మంది వైసీపీ కౌన్సిలర్లలో కొంతమంది స్థానిక మాజీ ఎమ్మెల్యేకి అనుచరులు కాగా, మరికొంతమంది బొత్స, చిన్నశ్రీను అనుచరులుగా ముద్ర పడినవారే కావడం గమనార్హం. అవిశ్వాస తీర్మానం పెట్టాలన్న డిమాండ్‌లో వారు కీలక పాత్ర పోషిస్తున్నారు. – అవిశ్వాస తీర్మానం నెగ్గితే తర్వాత చైర్మన్‌గా పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు కావొచ్చునంటున్నారు. మున్సిపల్ ఫ్లోర్ లీడరుగా వ్యవహరిస్తున్న గెంబలి శ్రీనివాసరావు కూడా ఈ పదవి పట్ల ఆసక్తితో ఉన్నారు. సామాజిక వర్గం సమీకరణాలకు సంబంధించి తర్జనభర్జనలు జరుగుతున్నాయి. వైస్‌చైర్మన్ పదవుల విషయంలో ఎటూ తేల్చుకోలేకపోతున్నట్లు తెలిసింది. – ఈ నెల 29 న మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని నిర?యించారు. ఆ సమావేశంలో చర్చకు సుమారు 50కి పైగా అంశాలను పేర్కొన్నారు. అయితే రాజకీయంగా ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో కౌన్సిల్ సమావేశం తీరుతెన్నులు ఎలా ఉంటాయోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై రేవంత్ రెడ్డి వర్సెస్ కేటీఆర్

కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్య మాటల యుద్ధం కొనసాగింది. పంటలు ఎండిపోయి రైతులు నష్టపోతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేటీఆర్ విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టును 'కూలేశ్వరం' అంటూ మంత్రులు మాట్లాడటం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఆలోచన లేకుండా భారీ ప్రాజెక్టును 'కూలేశ్వరం' అని సంబోధించవద్దని కేటీఆర్ హితవు పలికారు. కాళేశ్వరం కూలిపోయిందని చెబుతున్న ముఖ్యమంత్రే, కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ నుంచి హైదరాబాద్?కు నీరు తెస్తానని పేర్కొనడం విడ్డూరంగా ఉందని అన్నారు. అందుకే ముఖ్యమంత్రి అపరిచితుడిలా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కూలిపోతే కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్, బస్వాపూర్ ప్రాజెక్టులు కూడా ఉండవని ఆయన స్పష్టం చేశారు. రైతులను పట్టించుకోవడం లేదన్న కేటీఆర్ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేకపోయినా గోదావరి జలాలను వినియోగించే అవకాశం ఉందని ఆయన తేల్చి చెప్పారు. కమీషన్లు, ఫామ్ హౌస్‌ల కోసమే రీడిజైన్ల పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఆయన ఆరోపించారు. కాళేశ్వరం పేరుతో ఎవరెన్ని అక్రమాలు చేశారో నిరూపించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ఇంకా ఎంత కాలం అబద్ధాలు చెబుతారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడో నిర్మించిన ప్రాజెక్టులతోనే సాగునీరు అందించవచ్చని, కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులు అవసరం లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. ఈ ప్రాజెక్టులపై నిజనిర్ధారణ కమిటీ వేయడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ, దీనిపై ఏకసభ్య కమిషన్ విచారణ జరుపుతోందని తెలిపారు. ఈ కమిషన్ ఇచ్చే నివేదికను రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో సభ్యుల ముందు ఉంచుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# రంగారెడ్డి జిల్లాలో కారులో మంటలు

**చేవెళ్ల మండలం కందవాడ స్టేజ్ సమీపంలో ప్రమాదం**

**కేసారం గ్రామవాసి చేవెళ్ల నుంచి హైదరాబాద్ వెళుతుండగా ప్రమాదం**

**ప్రమాదాన్ని గుర్తించి కారులో నుంచి దిగిపోయిన రాజశేఖర్ రెడ్డి**



రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం కందవాడ స్టేజ్ సమీపంలో ఓ కారులో నుంచి మంటలు చెలరేగాయి. కేసారం గ్రామానికి చెందిన రాజశేఖర్ రెడ్డి చేవెళ్ల నుంచి హైదరాబాద్ వెళుతుండగా ఈ ప్రమాదం సంభవించింది. డ్రైవింగ్ చేస్తున్న రాజశేఖర్ రెడ్డి ప్రమాదాన్ని గుర్తించి కారులో నుంచి కిందకు దిగిపోయాడు. దీంతో ప్రాణాపాయం తప్పింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు వ్యాపించినట్లు కారు యజమాని తెలిపారు. విషయం తెలియగానే ఘటనాస్థలానికి పోలీసులు చేరుకున్నారు.

# ఇంటి ఆడపడుచుకు చీర..,.. సారెతో, వందలాది కిలోమీటర్ల పాదయాత్ర,







భ్రమరాంబదేవినికన్నడీగులుఇంటిఆడపడుచుగా కొలుస్తారు.ఉగాది మహోత్సవాల కల్లా శ్రీశైలానికి చేరుకుంటారు. వందలాది కిలోమీటర్లు నడిచి ఆమె సన్నిధికి చేరుకోని పుట్టింటి సారే (పసుపు,కుంకుమ,గాజులు, వస్త్రాలు, పడి బియ్యం) సమర్పించి మొక్కులు చెల్లించాలని భక్తిశ్రద్ధలతో లక్షలాదిగా కన్నడిగులుపాదయాత్రగా శ్రీశైలానికి తరలివెళ్తున్నారు. జగదంబా.. భ్రామరీ శరణు.. శరణు అంటూ ఎలుగెత్తి చేస్తున్న ప్రార్థనలతో నలమల అటవీ ప్రాంతం ప్రతిధ్వనిస్తోంది. మండుటెండను సైతం లెక్కచేయకుండా వందల కి.మీ. దూరం నుంచి ఉగాది పర్వదినానికి శ్రీశైలం చేరుకునేందుకు వడివడిగా అడుగులు వేస్తున్నారు.

**కన్నడిగుల ఆడపడుచు..** పురాణాల ప్రకారం శివభక్తురాలైన భ్రమరాంబ కన్నడ ప్రాంతానికి చెందినవారు. స్వప్నంలో సాక్షాత్కరించిన పరమేశ్వరుడిని వరించారు. శివుడు ఓ భ్రమరాన్ని (తుమ్మెదను) చూపించి, అది నిలిచిన చోటుకు వస్తే తానే వరిస్తానని స్వప్నంలో చెప్పడంతో అమ్మవారు భ్రమరాన్నిఅనుసరించారు. అయితే శ్రీశైలం వద్ద ఆగిన భ్రమర సమీపంలోనే భ్రమరాంబ వచ్చి నిలిచింది.. అక్కడికి వ ృద్ధుడి రూపంలో వచ్చిన పరమేశ్వరుడు స్వప్నంలోఅగుపించింది. తానేనని చెప్పడంతో ముదుమ సలి వేషంలో ఉన్న శివుడిని వివాహమాడిం ది.అందుకే శ్రీశైల క్షేత్రంలో వ ృద్ధ మల్లికార్జు న స్వామికి ప్రత్యేక ఆలయం ఉంది. భ్రమ రాంబ దేవిని మల్లికార్జున స్వామి వరించ డంతో కన్నడిగులు ఆమెను తమ ఆడపడు చుగా బావిస్తారు. ప్రతిఏటా శ్రీశైలానికి సారెతోరావడం సంప్రదాయంగా మారింది. ఇందులో భాగంగానే భ్రమరాంబకు సమ ర్పించేందుకు మిరియాల చూరా?న్ని (మిరి యాలపట్లు) తీసుకొస్తారు. మహాశివరాత్రి ఉత్సవాల భక్తుల రద్దీతో అమ్మవారికి తలపోటు వస్తుందన్న భావనతో తమ ఆడపడుచుకు ఆ కష్టాన్ని తొలగించాలని కన్నడీగులు తమ ఇంట్లో అఖండ జ్యోతిని వెలిగించి వస్తారు. ఈ జ్యోతి మల్లన్న దర్శ నం అనంతరం ఇంటికి తిరిగి వెళ్లేవరకువెలుగుతుండన్ను అపార విశ్వాసం వీరిది.

**వందలాది కిలోమీటర్ల నుంచి పాదయాత్రగా** కరా?టక రాష్ట్రంలోని బైస్వాల్, కన్నల్ని, కూడలి, కపాలి, సోలాపూర్, బాగల్ కోటా, అత్తిని, బళ్లారి,హుబ్లీ గుల్బర్గ్, ఉగ్రీ,సింధన కుసూర్, అరి కెరి,రాయచూర్ మహారాష్ట్ర అరికెర వంటి సుదూర ప్రాంతాల నుంచి వందల కి.మీ. దూరంలో ఉన్న శ్రీశైలానికి భక్తులు పాదయాత్రగా బయలుదేరుతారు సుమారునెలరోజుల ముందేతమసొంతప్రాంతాల నుండి పాద యాత్రను ప్రారం భిస్తారు.

**కోర్కెల కొండలో:...** పెచ్చెరువు భీముని కొలను ప్రాంతాల మధ్యలో వెలసిన కోర్కెల కొండలోని కోర్కెలు నెరవేరాలంటూ వ ృక్షాలకు కాషాయ రంగు వస్త్రంతో ఊయలకట్టి అం దులో ఏదైనా వస్తువును వుంచి నమస్కరి స్తారు. కొందరు సొంత నిర్మాణ స్వప్నాన్ని నిజం చేసుకునేందుకు అక్కడ ఉన్న కొండ రాళ్లను ఒకదానిపై ఒకటి అమర్చుతారు.

**ఆత్మకూరు నుంచి శ్రీశైలానికి పాదయాత్ర ఇలా** సుదూర ప్రాంతాల నుంచి కాలినడకన ఆత్మకూరు దగ్గర నుంచి వెంకటాపురం గ్రామానికి చేరుకుంటున్నారు. తర్వాత అటవీ మార్గం లో కావాల్సిన సామగ్రిని ఆత్మకూరులో కొనుగోలు చేసుకుంటారు. దీంతో దుకాణాల్లో రద్దీ నెలకొంది. నల్లమలలో పోటెత్తిన కన్నడికిల భక్తిభ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆశీస్సుల కోసం నెలల తరబడి పాదయాత్రగా వెళ్తున్న కనిడీకుల భక్తితో నల్లమల్ల అంతా పోటే త్తిన కన్నడిగులతో వెంకటాపురం అడవి మార్గం నుంచి నాగులుటివీం భద్రాలయం,పెచ్చెరువు,భీమనుకొలను, హఠకేశ్వరం, సాక్షి గణపతి, మీదిగా భక్తాదులుపాదయాత్రగా వెళ్తారు అటవీ మార్గం మధ్యలో కన్నడిగుల ట్రస్టు స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో కావాల్సిన భోజన శిబిరాలు మరియు మంచి నీటి వసతులు కల్పించుకుంటారు నల్ల మలంతా కన్నడిగుల భక్తి జనంతో పోటెత్తడంతో ఈ ప్రాంతమంతా శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి నామస్వరమే వినిపిస్తోంది.





# ఎల్1 కంపెనీలపై గప్‌చుప్

## ఆరోగ్య శాఖలో రహస్యంగా టెండర్ల ఖరారు

## ప్రక్రియపై ఎమ్మెల్యేల ఫిర్యాదు..

## విచారణ

ప్రభుత్వాసుపత్రుల్లో శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ నిర్వహణకు టెక్నికల్ కమిటీ టెండర్లను ఖరారు చేసింది. ఏయే కంపెనీలను ఎంపిక చేశారన్న విషయాన్ని మాత్రం అధికారులు బయటకు రానివ్వడం లేదు. ఎల్1 కంపెనీల పేర్లు బయట పెట్టకుండా రహస్యంగా ఉంచారు. గురువారం ఆరోగ్య శాఖ స్పెషల్ సీఎస్ నేత ృత్వంలో కమిటీ సభ్యులు సుదీరంగా చర్చించారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, సెకండరీ హెల్త్ డైరెక్టరేట్ పరిధిలో ఉన్న ఆసుపత్రులకు సంబంధించి మొత్తం 18 ప్యాకేజీలకు టెండర్లు ఖరారు చేశారు. అన్ని జోన్‌లకు ఎల్1 కంపెనీలను ఎంపిక చేశారు. ఇప్పటికే ఈ టెండర్ ప్రక్రియపై అనేక అనుమానాలు, ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎల్1 కంపెనీల పేర్లు రహస్యంగా ఉంచడం మరిన్ని సందేహాలకు తావిస్తోంది. దీనికితోడు ఏపీఎంఎసఐడీసీ టెండర్ ప్రక్రియ మొత్తాన్ని గందరగోళం చేసింది. శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ టెండర్లు మొత్తం మెడికల్ టెర్మనాలజీ, కెమికల్స్ వ్యవహారాల్లో అనుభవం ఉన్న అధికారికి అప్పగించాలి. అయితే దాదాపు రూ.1400 కోట్లు విలువైన టెండర్ల విషయంలో సాధారణ ఇంజనీర్‌కు అప్పగించారు. సదరు అధికారి తనకు నచ్చినట్లు టెండర్ నిబంధనలతో కంపెనీలకు అర్హత కల్పించారన్న విమర్శలున్నాయి. టెండర్ల ప్రక్రియపై ఉత్తరాంధ్ర, రాయలసీమ ఎమ్మెల్యేలు అనేక మంది ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు.

**నిబంధనలు మార్పు** శానిటేషన్, సెక్యూరిటీ టెండర్లల్లో నిబంధనలను అధికారులు ఇష్టారాజ్యాంగా మార్చేశారు. అధికారులు టెండర్ డాక్యుమెంట్‌లో పొందుపరిచిన నిబంధనలకు వారే తిలోదకాలు ఇచ్చారు. తొలుత టెండర్ డాక్యుమెంట్‌లో జోన్‌ల వారీగా ఎంతమంది శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బందిని నియమించాలి? వారికి ఎంత జీతం ఇవ్వాలి? ఎంత మొత్తంలో కెమికల్స్ ఉపయోగించాలి? దానికి అయ్యే ఖర్చు ఎంత? అన్న వివరాలు ఏపీఎంఎసఐడీసీ అధికారులు పొందుపరిచారు. బిడ్ దాఖలు చేసే కంపెనీ కేవలం సర్వీస్ చార్జీ ఎంత అన్న విషయాన్ని మాత్రమే బిడ్‌లో పొందుపరచాలని స ృష్టంగా చెప్పారు. దాని ఆధారంగానే ఎల్1 కంపెనీ ఎంపిక జరుగుతుందని స ృష్టం చేశారు. అది కూడా సర్వీస్ చార్జీ 3.38 శాతం నుంచి 7.7 శాతం మించకూడదన్న నిబంధన పెట్టారు. చివరికి బిడ్ దాఖలు చేసే సమయంలో జోన్ల వారీగా ఎంతమంది సిబ్బందిని నియమిస్తారు? వారికి ఎంత మొత్తంలో జీతాలు చెల్లిస్తారు? ఎంత మొత్తంలో కెమికల్స్ ఉపయోగిస్తారు? అన్న వివరాలు కూడా పొందుపరచాలన్న నిబంధనలు పెట్టారు.

**ఫిర్యాదులు పరిశీలిస్తాం** టెండర్ ప్రక్రియలో పాల్గొన్న ఒక కంపెనీపై కొంతమంది ఎమ్మెల్యేలు ఫిర్యాదులు చేశారు. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, విచారణ చేస్తామి, ఆ తర్వాత టెండర్ ప్రక్రియపై ముందుకు వెళ్తామని ఆరోగ్య శాఖ స్పెషల్ సీఎస్ ఎంటీ క ృష?బాబు తెలిపారు.



# ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కళాశాల నడుస్తున్నది అంటే అది యోగి వేమన యూనివర్సిటీ అధికారుల తప్పిదమే....

## పూర్తి బాధ్యత యోగి వేమన యూనివర్సిటీ అధికారులు బాధ్యత వహించాలి... శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి.... జిల్లా కలెక్టర్ గారు ఇటువంటి అధికారులపై చర్యలు తీసుకొని పై అధికారులకు రిపోర్ట్ చేయాలి... విద్యార్థి యువజన ప్రజా సంఘాల నాయకులు డిమాండ్...

ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 27 ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్, ప్రగతిశీల స్టూడెంట్స్ యూత్ ఫెడరేషన్ ఓబులేసు, తెలుగు రాష్ట్ర స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి జయరాజ్, ఆంధ్ర ప్రదేశ్ మాదిగ పోరాట సమితి గద్దం నరసింహులు, రాయలసీమ పరిరక్షణ సమితి ప్రతాపరెడ్డి, తదితరులు మాట్లాడుతూ, ప్రొద్దుటూరు పట్టణంలోని శ్రీ క ృష? గీతాశ్రమంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తు పది సంవత్సరాలు గడుస్తున్న ఎటువంటి ఓన్ బిల్డింగ్ లేకుండా విద్యార్థులకు సరిపడు మౌలిక వసతులు కల్పించకుండా ఎటువంటి ప్లేగ్రౌండ్ కానీ లేకుండా యుజిసి నామ్స్ ప్రకారం 10 సంవత్సరాలు దాటితే ఓన్ బిల్డింగ్ కట్టుకోవాలని నిబంధన పక్కన పెట్టి ఒక ఆశ్రమంలో సంవత్సరాల కొద్ది నడుపుతూ ఆశ్రమ అధికారి ఎటువంటి అగ్రిమెంట్ రాపించకపోయిన 99 సంవత్సరాలకు లీజుకు తీసుకున్నట్టుగ దొంగ అగ్రిమెంట్ స ృష్టించి యూనివర్సిటీ అధికారులకు ఫైల్ చేసినప్పుడు ఈ విషయంపై యూనివర్సిటీ అధికారులు విచారణ చేయకపోవడంలో అంతర్యమేమని వారు విమర్శించారు అదేవిధంగా యూనివర్సిటీ అధికారులు విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులను తప్పు దావా పట్టిస్తూ యుజిసి గైడ్లెన్స్ ప్రకారం కాకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ వారు చెప్పినదే యూజీసీ గైడ్లెన్స్ అంటూ వ్యవహరిస్తూ ఈరోజు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటూ నిబంధనలకు విరుద్ధంగా వారి ఇష్టానుసారంగా కళాశాలలు నడుస్తూ ఉంటే చూస్తూ ఉన్నారే తప్ప చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని చర్యలు తీసుకోవాల్సిన అధికారులు వారితో లాలూచీలు పడి యూజీసీ గైడ్లెన్స్ పక్కనపెట్టి వారి ఇష్టానుసారంగా కళాశాలలకు పర్మిషన్లు ఇస్తూ ప్రజాస్వామ్యంలోని విద్యార్థులతో విద్యార్థుల తల్లిదండ్రుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ప్రభుత్వ నిబంధనలు




తుంగలో తొక్కుతున్నారని వారు విమర్శించారు, ఎటువంటి ఓన్ బిల్డింగ్ లేకుండా ఒక ఆశ్రమంలో నడుస్తున్న కళాశాలకు యూనివర్సిటీ అధికారులు తప్పుడు ఇనార్మేషన్ తో కమిటీ లు ఏర్పాటు చేస్తూ సంబంధిత యుజిసి అధికారులకు రిపోర్టు రాస్తూ ఇటువంటి కళాశాలకు వత్తాసు పలుకుతున్న యూనివర్సిటీ అధికారులపై జిల్లా కలెక్టర్ గారు చొరవ చూపి ఇటువంటి అవినీతి అధికారులను తక్షణమే విధుల నుండి తొలగించే విధంగా సంబంధిత హయ్యర్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ అధికారులకు తెలియపరచాలని అక్రమంగా అటానమస్ కళాశాలని చెబుతున్న శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకొని ఆ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం లేనిపక్షంలో ఉద్యమాలను చేపడతామని వారు డిమాండ్ చేశారు....

## భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి



పల్లె వెలుగు మార్చి 27 డోన్ పట్టణ అభివ ృద్ధిలో మరో ముందడుగు ఆటోనగర్ ప్రాంతంలో 23 లక్షల వ్యయంతో నిర్మించబోయే సిసి రోడ్ల భూమి పూజ కార్యక్రమం. ఈ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, భూమి పూజ చేసి అభివ ృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, డోన్ పట్టణాన్ని అభివ ృద్ధి చేయడం తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన రవాణా మార్గాలను అందించేందుకు ప్రభుత్వం క ృషి చేస్తుందని, ఇందులో భాగంగానే ఈ సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామనితెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ఆటోనగర్ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గారు ప్రజల సమస్యలను పరిశీలించి, వాటికి తగిన పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.

## కూటమి ప్రభుత్వం ముస్లిం ల కు మరోసారి అన్యాయం చేసింది:

### అనంత మేయర్ మొహమ్మద్ వాసీం



అనంతపురం అర్బన్ మార్చ్ 27 రాజకీయ వార్త పల్లె వెలుగు కూటమి ప్రభుత్వం ముస్లిం సోదరులకు మరోసారి అన్యాయం చేసిందని అనంతపురం మున్సిపల్ మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. మసీదు ల కోసం ప్రతేక ఫండ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు కానీ ఏ ఒక్కరూ పాయి కూడా ఇవ్వలేదన్నారు. ముస్లిం మైనార్టీల కోసం దేశ విద్య అన్నారు. కానీ ఏ ఒక్కకరైన వెళ్ళారా? అని ప్రశ్నించారు. జిల్లాకు ఇఫ్తార్ విందుకు వైసీపీ ప్రభుత్వం ?5 లక్షల కేటాయిస్తే,టీ డీ పీ ప్రభుత్వం మాత్రం 3,50,000 మాత్రమే కేటాయించింది. రంజాన్ తోఫా ఎక్కడా ఇవ్వలేదన్నారు. ముస్లింల పట్ల ఓటమి ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను చూపిస్తుంది. అని పత్రిక ముఖంగా తెలియజేశారు.

## ఎంపీపీఎస్ పాఠశాల ను తనఖీ చేసిన ఎంఈఓ.



ఉప్పరపల్లి (సత్య సాయి జిల్లా) మార్చి 27 విద్యా వెలుగు

పల్లె వెలుగు మడకశిర మండలం ఉప్పరపల్లిలోని ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలను గురువారం మండల ఎంఈఓ నరసింహమూర్తి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం తరగతి గదిలో వెళ్లి విద్యార్థులతో స్వయంగా వారి నైపుణ్యాన్ని పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని పాఠశాల సిబ్బందికి ఎంఈఓ సూచించారు.

## పేద కుటుంబాలకు ఉగాది, రంజాన్ పండుగ కిట్లను అందించిన స్వూర్తి సేవా సమితి

పల్లె వెలుగు మార్చి 27 డోన్ పట్టణానికి చెందిన సూర్తీ సేవా సమితి ఆధ్వర్యంలో డోన్ పట్టణంలో గల కొన్ని నిరుపేద కుటుంబాలకు సూర్తీ దాతల సహాకారంతో ఉగాది, రంజాన్ పండుగ కిట్లను అందించడం జరిగింది. పండుగ సరుకులను అందుకున్న పేదలు సాయం అందించిన దాతలకు, సేకరించి ఇంటికి తెచ్చి ఇచ్చిన సూర్తీ టీమ్ కి క ృతజ్ఞతలు తెలిపారు. ఉగాది, రంజాన్ కిట్లకు సాయం అందించిన దాతల దేవుళ్ళకు పేరు పేరున సూర్తీ సేవా సమితి తరుపున హ ృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమలో సూర్తీ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సూర్తీ మధు, సభ్యులు భాస్కర్, నారాయణ స్వామి, అంజి యాదవ్, వసంత్, శివయ్య,



కోచెర్వు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టగొడుగులు ప్రకృతి యిచ్చిన ప్రసాదం





### -ఛైర్మెన్ రామక్రిషారెడ్డి

నంద్యాల ప్రతినిధి. మార్చి 27 .పల్లె వెలుగు ):రామక్రిషా? డిగ్రీ (అటానమస్) కళాశాలలో పుట్టగొడుగుల పెంపకంపై బీఎస్సీ వ ృక్ష శాస్త్రం విభాగం నికి సంభందించిన అధ్యాపకులు మోహన్ మురళీధర్ మరియు ఆంద్రుస్ బీఎస్సీ వ ృక్ష శాస్త్ర మొదటి, మరియు ద్వితీయ. విధ్యార్థిని . విధ్యార్థులకు గత 45 రోజుల నుంచి శిక్షణ ఇవ్వడం జరిగింది. గురువారం పుట్ట గొడుగులు అభివ ృద్ధి చెందినందున, ఈ విజయోత్సవ సభకు కళాశాల ఛైర్మెన్ ప్రో. జి. రామక్రిషా?రెడ్డి అతిథలుగా విచ్చేసి వాటి యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగినది . పుట్టగొడుగులు ప్రక ృతి యిచ్చిన ప్రసాదం అని, ప్రాచీనా కాలంలో ఏ విధముగా లభించేవి ప్రస్తుత పరిస్థితులలో ఏ విధంగా సాగు చేయాలని వివరించడం జరిగింది. అలుగే డీన్ ఆఫ్ అకడమిక ప్రగతి రెడ్డి మట్లాడుతు పుట్టగొడుగులు ప్రాముఖ్యత, మరియు మాంసాహారానికి మారుగా వీటిని మన అహరపు అలవాట్లు గా చేర్చుకోవటం వలన మన ఆరోగ్యము మెరుగు పడుతుందని వివరించారు. కలాశాల ప్రిన్సిపల్ సబ్బయ్య మాట్లాడుతూ సేంద్రియ పద్దతులలో. పుట్టగొడుగులు పెంచడం ఎంతో ఆనంద దాయకముగా. ఉందని. ఈ పెంపకం ద్వారా విధ్యార్థిని విద్యార్థులను. స్వయం ఉపాధి వైపు మల్లించ డానికి ఒక గొప్పఅవకాశం అని వివరించారు. ఈ పుట్టగొడుగల విజయోత్సవ-సభను జయప్రదం చేసిన కళా శాల వ ృక్షశాస్త్ర విభాగం అధిపతి మోహన్ ము రళీధర్ మరియు కే. ఆంద్ర్యూస్ ను కళాశాల యాజమాన్యం అభినం దిస్తూ. భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమాలు చెపట్టాలని. కళా శాల ఛైర్మన్ ప్రో. జి. రామక్రిషా? రెడ్డి సారు పిలుపు నిచ్చారు.






## పేద వితంతు ముస్లిం మహిళలకురంజాన్ తోఫా కిట్లను పంపిణీ

### -ఎన్ఎండి ఫయాజ్

నంద్యాల ప్రతినిధి. మార్చి 27 .పల్లె వెలుగు :నంద్యాల స్థానిక 38 వార్డ్ వై.యస్.ఆర్ నగర్ టిడిపి ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు స్వగ ృహం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ,మైనార్టీ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ సతీమణి, ఎన్ఎండి ఫిరోజ్, ఎన్ఎండి ఫయాజ్ మాత ృమూర్తి షహనాజ్ జ్ఞాపకార్థంగా మరియు రంజాన్ పండుగ సందర్భంగా పేద వితంతు ముస్లిం మహిళలకు నిత్యావసర సరుకులు (రంజాన్ తోఫా) మరియు చీరలు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో మా మాత ృమూర్తి జ్ఞాపకార్థంగా ఇలాంటి కార్యక్రమం నిర్వహించిన ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు ని అభినందించారు. అంతేకాక వార్డు నందు రోడ్లు, డ్రైనేజి, వంటి పనులు తెలుగుదేశం ప్రభుత్వం లోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాక వార్డు నందు ఎలాంటి అభివ ృద్ధి పనులు చేయాలన్న పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చాడు. అనంతరం తాటికొండ బుగ్గ రాముడు ఆధ్వర్యంలో రంజాన్ తోఫా లను స్థానిక పేద ముస్లిం మహిళలకు ముఖ్య అతిథుల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్యాంసుందర్ లాల్, ఖలీల్ , మున్నా, జోసెఫ్, శ్రీకాంత్ నాయుడు, గోవింద నాయుడు, మహేష్ బాబు, నందం బాబురావు, ముర్తుజావలి , మరాఠీ సూరి, డాక్టర్ కరిముల్ల, షక్షావలి, ప్రసాద్ రెడ్డి, దిలీప్, జాఫర్, ఉమాకాంతయ్య, సురేంద్ర గౌడ్, నారాయణ, ఇమామ్ హుస్సేన్, హుజార్ భాష, ఖాజా తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అరకులోయ ప్రపంచ సోయగాల ఘని



మంత్రాలయం మార్చి27 పల్లె వెలుగు (ప్రతినిధి) నాకు ఎప్పటి ఇష్టమయినది అరకులోయ. దాన్ని గురించి ఎక్కువగా పరిచయం చేసినది దర్శకులు జంధ్యాల గారు రచయిత దర్శకులు వంశీ గారు. వలిస పూల అందాలూ చూడాలంటే డిసెంబర్ లో వెళ్ళాలి. వలిసె పూల అందం పక ృతికి పసుపు చీర కట్టినట్టనిపిస్తుంది. నిత్య అందాలతో తళుకులీనే అరకు సుందరమైంది. మంచు తెరల మధ్య ప్రక ృతి సోయగాలతో అలరారుతోంది. ప్రక ృతికి పసుపు చీర కట్టినట్టు బంగారు శోభసంతరించుకున్న ఆంధ్రాఊటీ అరకు. మంచు కురులు ఆరబోసుకున్న గిరుల సిగలో తెలిమబ్బులు. ఆ నీలి మేఘాలను తొలగించుకుని సింధూర మందారంలా భానోదయం అరకులోయ ఒక నిద్రా సుందరి. గోరు వెచ్చని సూర్యోదయంలో అక్కడి ప్రక ృతి బంగారు సోయగాలు సంతరించు కుంటుంది. పక్షుల కిలకిలా రావాలతో సెలయేటి గలగలలతో మంచుతెరల మధ్య చిరుగాలి గిలిగింతలు%ాా% కొండ కోనల మధ్య పారే స్వచ్ఛమైన సెలయేటి జలకాలు ఆ అనుభూతే వేరు. కవిత్వం వచ్చేస్తుంది. అరకు వెళ్లే ఇరువైపులా దట్టమైన అడవులు ఉండే ఘాట్ రోడ్ భలే ఆహ్లాదకరంగా ఉంటుంది. అరకు టూర్లో ముఖ్యంగా చూడాల్సినవి. బొర్రా గుహలు. పద్మాపురం గార్డెన్స్. ట్రైబల్ మ్యూజియం పుణ్యగిరి ఆలయం. చాపరాయి. జలపాతం ,అబ్బ ఆ నీళ్ళు యెంత స్వచ్ఛంగా ఉంటాయో, మత్స్యగుండం కూడా బావుంటుంది. ఒంపులు తిరిగే రోడ్లు అరకు లోయకు దారితీస్తాయి. అనంతగిరి, దుంబ్రిగుడ, పెదబయలు, ముంచంగిపుట్టు, చింతపల్లి మండలాల గుండా ప్రయాణం సాగుతుంది. ఇక్కడ శీతాకాలం మంచు కురిసే వేళ అరుకులో తప్పకుండా చూడాల్సింది%ాా% ఇక్కడి గిరిజన సాంప్రదాయ న ృత్యం దింసా గిరిజన మహిళలు పాటలు పాడుతూ లయబద్ధంగా చేసే డాన్స్ జీవిత కాలపు మధురాను భూతిని మనసులో పదిల పర్చు కోవడానికి తప్పకుండా అరకు వెళ్ళాలి. అయితే అక్టోబర్ నుంచి ఫిబ్రవరి కు చాలా ఆహ్లాదంగా ఉంటుంది. ఇంకా అరకు గురించి వివరాలు కావాలంటే వంశీ గారి గాలికొండాపురం రైల్వే స్టేషన్ నవల చదవండి. ఆలాపన సినిమా కూడా చూడండి.



## మంత్రాలయంలో ట్రాఫిక్ ఆంక్షలు కరువు.

### -అధిక ట్రాఫిక్ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయి.

మంత్రాలయం మార్చి 27 పల్లె వెలుగు (ప్రతినిధి) మహిమాన్విత మంత్రాలయ పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది. దీనికి తోడు ప్రధాన రోడ్డుపైనే స్థానికుల పంచాయతీలు వెరసి ఈ రాఘవేంద్ర సర్కిల్ ప్రమాదభరితంగా మారింది. మరో విషయం ఏమిటంటే భారీ లోడులలతో భారీ లారీలు వస్తుండటం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై మంత్రాలయం పోలీసు అధికారులుగనీ, పోలీసులు గానీ స్పంధించిన దాఖలాలు లేవనే చెప్పవచ్చు. సాదారణ పల్లెటూరు ప్రజలు ఏదో ఒక పనిపై మంత్రాలయం రాఘవేంద్ర సర్కిల్లో బాతఖానీ కొడుతుంటారు. ఏ ఒక్క పోలీసు కూడా స్పందించిన ఆనవాళ్ళు లేవనే చెప్పవచ్చు. ఇక మండలంలోని ప్రజలు ఏదో వ్యవహారం నిమిత్తం పోలీసుస్టేషన్ కు చేరి తమ బాధలను చెప్పాలనుకుంటే పోలీసులు ఫిర్యాదులు పట్టించుకోవటం లేదన్న ఆరోపణలున్నాయి. మంత్రాలయం సర్కిల్ ఇనిస్పెక్టరు స్టేషన్ కు వెళ్ళిన వారిపట్ల దురుసుగా మాట్లాడటం గమనార్హం. ఇక రాఘవేంద్ర సర్కిల్లో విపరీతమైన రద్దీ వల్ల వాహనదారులు, కాలినడకన తిరిగే స్థానికులు ఇబ్బందులకు గురౌతున్నారు. మండల పరిధిలోని సూగూరు గ్రామానికి చెందిన ఎస్సీలు తమ సమస్యను పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయడానికి మూడురోజులు స్టేషన్ చుట్టూ ప్రదక్షిణలు చేసినా పట్టించుకోక పోవటంతో వారు జిల్లా ఎస్పీ వారి దివ్యసమ్ముఖమునకు వెళ్ళడం జరిగింది. అయితే ఎస్పీ గారు లేక పోవడంతో నిరాశతో వారు వెనుదిరిగారు. ఇక మంత్రాలయంలో సీఐగా విధులు నిర్వహిన్న ఆయన గ్రామంలో పర్యటించి సమస్యలు పరిష్కరించడం లేదని ఎస్సీలు వాపోయారు. ఈ సందర్భంగా స్థానిక రిపోర్టరు స్టేషన్ కు వెళ్ళితే కేసు నమోదు చేసి జైలుకు పంపాలా అంటూ అవమానించడం జరిగింది.

## నీకు,నీవే గొప్పగా భావించకు. తనకు తానే గొప్ప అనుకున్న వాడు. జీవితంలో రాణించడు.

మంత్రాలయం మార్చి27 పల్లె వెలుగు అలెగ్జాండర్ లాంటివాడు ప్రపంచాన్ని ఏలాలని అకున్నాడు. కానీ చివరికి ఏమైంది..? పురుషోత్తముడి చేతిలో ఓడిపోయాడు ఇదే నిజమైన చరిత్ర. నేను అనే అహంకారం. ఈ రోజు నీకు అందమైన ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది కావచ్చు. నిన్ను ఒక మహారాజు లాగా భ్రమింప జేస్తుంది. కానీ ముందుంది ముసళ్ల పండుగ అని ఊరికే చెప్పలేదు పెద్దలు. ఆ పరిస్థితి నీకు దాపురించిన రోజు..చావల్లా.? బ్రతకాలానే.. ఏమి తోచని స్థితిలో నీవు బ్రతుకు వెళ్ళదిస్తుంటావు ఇదే జీవితం. అందుకే కర్మా ఎవరిని వదిలిపెట్టదు. అది రాబోయే కాలంలో వడ్డీతో చెల్లిస్తుంది.. ఎంతటి వాడైనా కర్మకు బద్దుడే అనీ..అంత లోనే అంత తొందర ఎందుకు? నాది.. నాది.. నేను.. నేను.. అన్న వాళ్ళందరూ కూడా చివరికి మట్టిలో కలిసి పోయారు. కనుమరుగై పోయారు. ప్రపంచాన్ని శాసించిన ధీరులెక్కడ ? యువరాజు లెక్కడ? రాజ్యాలు ఎక్కడ? బటులెక్కడా? వారు సాధించిన రాజ్యాలు ఎక్కడ? అన్ని చివరికి మట్టిలోనే కలిసిపోయాయి. అందులో నువ్వెంత.? నీ బ్రతుకెంత ? ప్రపంచాన్ని జయించాలని అనుకునే అలెగ్జాండరే వట్టి చేతులు సవపేటిక నుంచి బయటి పెట్టి తాను గ్రహించిన అంతిమ సారాంశాన్ని ఈప్రపంచానికి చూపిస్తున్నట్టే. తన శవయాత్ర తన కోరిక మేరకు జరిపించు కున్నాడు చివరికి నేను ఏమి తీసుకవెళ్లలేక పోయాను అన్నది దాని సారాంశం. అహంకారముతో ఆస్తి, డబ్బు, హెూదా చూసి విర్రవీగకు. ఏదో ఒకరోజు బెడిసి కొట్టిన రోజు. ఈ సమాజంలో దోషిలా మిగిలిపోతావు. అందుకే మంచిని పెంచండి. మంచిగా జీవించండి. మానవత్వంతో సాగిపొండి. సర్వేజనా సుఖినోభవంతు అనే నినాదంతో సర్వజనుల హితాన్ని కోరుకోండి. అంతకన్నా దైవత్వం ఉంటుందా. పుట్టినందుకు ఏదైనా ఈ సమాజానికి పెట్టి వెళ్ళు పుట్టిన మా సచ్చినామా అనేది కాదు. స ృష్టిలో ఎన్నో జీవరాసులు పుడుతున్నాయి, గిట్టుతున్నాయి. మనిషిగా పుట్టినందుకు కనీసం

## డబ్బు డబ్బు డబ్బు

మంత్రాలయం మార్చి 27పల్లె వెలుగు ) నాలుగు వెళ్ళు నోట్లోకి ప్రశాంతంగా పడుకోవాలి అన్న నచ్చిన మనిషి మన పక్కన ఉండాలి అన్న మన దగ్గర ఉండాల్సింది డబ్బు. పది మందిలో మన గౌరవాన్ని నిలబెట్టేది డబ్బే అయిన వాళ్ళ ముందు నిస్సహాయుకుడిగా నిలబెట్టేది కూడా డబ్బే. కట్నం డబ్బులు తేని భార్యని బానిసగా చూస్తాడు భర్త ఎక్కువ డబ్బులు సంపాదించలేని భర్తని లోకువగా చూస్తుంది బార్య డబ్బులు కూడబెట్టడం చేతకాని తండ్రిని అసమార్ధులుగా చూస్తారు బిడ్డలు. సంపాదించడం చేతకాని బిడ్డలని చేతకాని వాళ్ళకింద చూస్తాడు తండ్రి డబ్బుల కోసం ఒక ఆడది ఒళ్ళు అమ్ముకోవడానికి సిద్ధ పడుతుంది అదే డబ్బుల కోసం ఒక మగవాడు కుటుంబన్ని, ఐనవాళ్ళని వదిలి రాష్టాలు దేశాలు దాటి వెళ్తాడు ఆస్తి పంపకాలలో తేడా ఉంది అని తోడబుట్టిన వారితో సంవత్సరాలు మాట్లాడుకొని అన్నదమ్ములు పంపకాలలో అమ్మ బంగారం ఇవ్వలేదని పుట్టింటి గడప తొక్కనని శపథం చేసే అక్కాచెల్లెళ్ళు అందుకే డబ్బుని గౌరవించండి పోయేటప్పుడు ఏం పట్టుకొని పోకపోయిన మనం పోయాక మన శవాన్ని తీయడానికి కూడా డబ్బే కావాలి. డబ్బుకి లోకం దాసోహం పైసామే పరమాత్మ అని ఊరికే అనలేదు మరి.

# జొన్నల కొనుగోలును తక్షణమే చేపట్టి రైతులను ఆదుకోవాలి



**నంద్యాల ప్రతినిధి. మార్చి 27 . పల్లె వెలుగు** :నంద్యాల జిల్లాలో రైతులు విస్త ృతంగా జొన్న సాగు చేసారనీ అయితే బహిరంగ మార్కెట్లో ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువగా వుండటం వలన ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ విషు? చరణ్ కి విజ్ఞప్తి చేశారు.గురువారం పాణ్యం, గడివేముల, గోస్పాడు మండల రైతులతో కలిసి జాయింట్ కలెక్టర్ కి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.జొన్నల కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా ప్రజాప్రతినిధులు ప్రభుత్వం ద ృష్టికి తీసుకొచ్చిన నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పి మూడు వారాలు అయినప్పటికీ నేటి వరకు రైతుల దగ్గర నుండి సేకరణ ప్రారంభం కాకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు. రైతులు తమ ధాన్యాన్ని తమ కల్లాలలోనే వుంచుకున్నారని ప్రస్తుతం అకాల వర్షాలు పడుతున్న నేపథ్యంలో రైతులు నష్టపోకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని సేకరంచాలని జాయింట్ కలెక్టర్ గారిని కోరారు. ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జొన్నల సేకరణకు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో వచ్చే వారం నుండి జొన్నల సేకరణ కేంద్రాలను ప్రారంభిస్తామన్నారు. అంతవరకు రైతులు వర్షాల నుండి తమ ధాన్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని జాయింట్ కలెక్టర్ కోరారు.జాయింట్ కలెక్టర్ ని కలిసిన వారిలో గడివేముల మండలం గడిగరేవుల సర్పంచ్ హరినాథరెడ్డి, బలపనూరు మురలీధరరెడ్డి, యాళ్ళూరు గ్రామం దశరథరామిరెడ్డి మరియు పాణ్యం , గడివేముల, గోస్పాడు రైతులు పాల్గొన్నారు.

## శ్రద్ధాంజలి ఘటించిన గౌతమ్ రెడ్డి



**డోన్, పల్లె వెలుగు మార్చి 27** మంగళవారం జరిగిన మెట్టుపల్లి దేవర కార్యక్రమం ముగించుకొని తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగి మాజీ కౌన్సిలర్ మంగమూరి గోపాల్ మ ృతి చెందడు. మ ృతునికి భార్య సుధారాణి, కుమారుడు సాయి, కుమార్తె శ్రీనిధి ఉన్నారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి డోన్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రినందు మంగమూరి గోపాల్ పార్థివదేహాన్ని సందర్శించి, శ్రద్దాంజలి ఘటించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ చేశారు.

## ఈ నెల 28వ తేది పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో వేదం లైవ్ చాంటింగ్ కు సెలెక్ట్ అయిన చాగలమర్రి వాసి బింగుమళ్ళ సుప్రజ



**పల్లె వెలుగు /చాగలమర్రి న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో బింగుమళ్ళ సుప్రజ ఇటీవలే పుట్టపర్తిలో జరిగిన వేదం చాన్టింగ్ కు వెళ్లారు.అక్కడ దాదాపుగా 800 మంది ఆడిషన్స్ లో పాల్గొన్నారు. అందులో కేవలం 20 మంది మాత్రమే సెలెక్ట్ అయ్యారు. జిల్లా స్థాయిలో చాగలమర్రి వాసి బింగుమళ్ళ సుప్రజ సెలెక్ట్ అయింది.కావున పుట్టపర్తిలో జరిగే యూత్ పర్తి యాత్ర సత్య సాయి కుల్వంత్ హాల్లో వేదం చాంటింగ్ కు సెలెక్ట్ అయింది.బింగుమళ్ళ సుప్రజ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నేను సెలెక్ట్ అవ్వడం అనేది నాకు చాల సంతోషకరంగా ఉందని ఆమె తెలిపారు.ఈనెల 28వ తేది వేదం ఛాన్టింగ్ లో చెప్పడం జరుగుతుందని ఆమె తెలిపారు.ఈ వీడియో యూట్యూబ్ లో శుక్రవారం ఉదయం 8గంటలకు" ప్రశాంతి నిలయం "అని టైప్ చేస్తే లైవ్ టెలికాస్ట్ అయ్యేది వస్తుందని తెలిపారు.చాగలమర్రి ఆర్యవైశ్య మహిళలు , ప్రజలు బింగుమళ్ళ సుప్రజకు అబినందనలు తెలిపారు.

## ఎఫ్ ఏ పి టి ఓ జిల్లా సెక్రటరీ జనరల్ గా గుమ్మల భాస్కర్ ఎన్నిక పట్ల హర్షం

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 28** ఎఫ్ ఏ పి టి ఓ రాష్ట్ర కమిటీ ఆదేశాలకు అనుగుణంగా 2025-2027 సంవత్సరంలో ఎఫ్ ఏ పి టి ఓ కర్నూలు జిల్లా ఎన్నికలు రాష్ట్రఎన్నికల పరిశీలకులు ఆప్త రాష్ట్ర నాయకులు కె , ప్రకాష్ రావు అద్వైర్యం లో కర్నూలు జిల్లా ఎఫ్ ఏ పి టి ఓ నూతన కార్యవర్గ కమిటి నీ ఎన్నుకున్నారు బి టి ఏ జిల్లా అధ్యక్షులు గుమ్మల భాస్కర్ జిల్లా ఎఫ్ ఏ పి టి ఓ సెక్రటరీ జనరల్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ ఎన్నిక పట్ల బి టి ఏ జిల్లా నాయకులు కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తంచేశారు ఉపాద్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల ద ృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తామని ఆయన అన్నారు అలాగే ప్రభుత్వము నుండి రావలసిన ఆర్థిక బకాయిలను కొరకు అపరిష్క ృతంగా ఉన్న సమస్యలకు పరిష్కారం కోసం ఏప్రిల్ 2వ తేదీన కలెక్టరేట్ వద్ద జరుగు నిరసన కార్యక్రమం ఉపాద్యాయులందరు పాల్గొని విజయ వంతం చేయాలని ఫ్యాప్తో సెక్రటరీ జనరల్ భాస్కర్ పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమం లో చంద్రశేఖర్, సీనియర్ నాయకుడు జయరాం , కేసన్న తదితరులు పాల్గొన్నారు



# ఈకేవైసీ గడువు మూడు నెలలు పొడిగించాలి

**-ఈకేవైసీ పేరుతో రేషన్ కార్డుల కోత తగదు**
**-రేషన్ పంపిణీలో కందిపప్పు ఇవ్వాలి**




**నంద్యాల ప్రతినిధి. మార్చి 27 . పల్లె వెలుగు** ):రాష్ట్రంలో తొమ్మిది నెలల కూటమి ప్రభుత్వ హాయంలో ఏ ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకపోగా ఉన్న కార్డులను కుది%శీ%చేందుకు ఈ నెలాఖరులోపు ఈకేవైసీ కచ్చితంగా చేయించాలని లబ్ధిదారులను భయాందోళనకు గురి చేయడం తగదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్ ఒక ప్రకటనలో అధికారులకు తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డు దారులందరూ డీలర్ల దగ్గర వేలిముద్రలతో ఈకేవైసీ ఈనెల 31 లోపుచేయించాలని ప్రభుత్వ ప్రకటన చేయటం వల్ల లబ్ధిదారులందరూ తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారని కుటుంబాల్లో నీ కొంతమంది ఉపాధి కోసం, చదువుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్ళిన వాళ్ళు కుటుంబం తో కలిసి ఈకేవైసీ చేయించుకునేందుకు గడువు జూన్ చివరి వరకు పొడిగించాలన్నారు.ఈ నెలాఖరు సోమవారం లోపు ఈ కేవైసీ చేయించకపోతే రేషన్ కార్డు కట్ అవుతాదని, తద్వారా రేషన్ మరియు సంక్షేమ పథకాలకు అర్హత కోల్పోతామని పనులు పోగొట్టుకొని రేషన్ షాపుల చుట్టు ప్రజలు ప్రదక్షిణలు చేస్తున్నారన్నారు. బాడుగ ఇళ్లలోని కార్డుదారులు రేషన్ కార్డుల ఈ కేవైసీ చేయించుకునేందుకు ఇక్కడ కాదు అక్కడ అంటూ అక్కడ కాదు ఇక్కడ అంటూ లబ్ధిదారులు పలు రేషన్ షాపుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. రాష్ట్రంలో, జిల్లాలో ఎక్కడైనా , రేషన్ డీలర్ వద్ద గాని, సచివాలయం వద్ద గాని చేసుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో బియ్యం, చెక్కర తో పాటు ఇవ్వవలసిన కందిపప్పు పంపిణీ సక్రమంగా జరగడం లేదని, అందరికీ కందిపప్పు సరఫరా చేయాలన్నారు. సచివాలయాల్లోనూ ,రెవెన్యూ కార్యాలయంలోనూ కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరించి వెంటనే మంజూరు చేసేందుకే కూటమి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## శ్రీశైలంలో ఉగాది బ్రహ్మోత్సవాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు





**-భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విధులు నిర్వహించండి**
**-నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని దిశా నిర్దేశం**
**-జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా**

**నంద్యాల ప్రతినిధి. మార్చి 27 . పల్లె వెలుగు** ):ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్త , అడిషనల్ డీజీపీ మధుసూదన్ రెడ్డి మరియు కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఆదేశాలు మేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా రాష్ట్రంలో అక్కడక్కడ జరిగిన సంఘటనలు ద ృష్టిలో పెట్టుకొని ఈసారి శ్రీశైలం మహా పుణ్య క్షేత్రం ఉగాది బ్రహ్మోత్సవాలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ ఉగాది బ్రహ్మోత్సవాలకు నంద్యాల, కర్నూలు, కడప, అన్నమయ్య జిల్లాలు నుండి 6 మంది డీఎస్పీ లు, 40 మంది సిఐ లు, 100 మంది ఎస్ఐ లు, సుమారు 1500 మంది సివిల్ పోలీసులు, 200 మందిన ఆర్మెడ్ పోలీసులు, 200 మంది పోలీసులు మరియు 100 మంది స్పెషల్ పార్టీ పోలీసు లను బందోబస్తు విధులలో ఉపయోగిస్తున్నారు. అంతేకాక ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం సుమారు 800 సీసీ కెమెరాలు మరియు 3 డ్రోన్స్ తో శ్రీశైల పరిసర ప్రాంతాలపై నిఘాలి ఏర్పాటు చేయడం జరిగింది.దొంగతనాలు జరగకుండా ఉండేందుకు క్రైమ్ పోలీసు లను ఏర్పాటు చేయడం జరిగింది.గుడిలోకి ప్రవేశించు మార్గాలలో బాంబ్ దిస్పోజల్ టీమ్స్,లైన్స్ వద్ద భక్తులను తనికి చేసేందుకు లు ఏర్పాటు చేశారు.ఈ సమావేశం లో నంద్యాల ఏఅర్ ఎస్పీ చంద్రబాబు, ఆత్మకూర్ డీఎస్పీ రామంజి నాయక్, శ్రీశైలం 1 టౌన్ సిఐ ప్రసాదరావు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో ఉగాది మహోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు





**ట్రాఫిక్ పై ప్రత్యేక నిఘా కొరకు 03 డ్రోన్ కెమెరాల వినియోగం....**
**ట్రాఫిక్ నియంత్రణకు 15 బ్లూ కోట్స్ వాహనాలు 10 రక్షక్ వాహనాల ఎర్పాటు....**
**సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన వాహనాల తొలగింపునకు టోయింగ్ వెహికల్స్ ఏర్పాటు....**
**నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అదిరాజ్ సింగ్ రాణా**

నంద్యాల జిల్లా శ్రీశైలంలో ఉగాది మహోత్సవాల సంధరరేగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దర్శన నిమిత్తం శ్రీశైలంనకు వచ్చు భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసేందుకు నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అదిరాజ్ సింగ్ రాణా %శ్రూ% గారి ఆదేశాలమేరకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ సందరరేగా పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ గారు దిశా నిర్దేశం చేయడం జరిగింది. శ్రీశైలం శిఖరం వద్ద నుండి వద్ద నుండి ముఖద్వారం, సాక్షి గణపతి, హటకేశ్వరం,రామయ్య టర్నింగ్ టోల్గేట్ మరియు శ్రీశైలం లోని పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా 15 బ్లూ కోర్ట్ వాహనాలను మరియు 10 రక్షక్ వాహనాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వాహనాలు నిరంతరం మూవింగ్ చేస్తూ ఎక్కడ ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎక్కడ ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం మరియు ఇతర అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యమైన కూడళ్ల యందు పికెట్స్ లను ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ కొరకు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది. ఏదైనా సాంకేతిక కారణం వల్ల నిలిచిపోయి ట్రాఫిక్ అడ్డంగా ఉన్న వాహనాలను తొలగించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోయింగ్ వాహనం ద్వారా ఇతర ప్రాంతాలకు తొలగించడం జరుగుతుంది.ట్రాఫిక్ నియంత్రణకు సరిపడా సిబ్బందితోపాటు ఇద్దరు డిఎస్పీ లతోపాటు 12 మంది ఇన్స్పెక్టర్లను ఏర్పాటు చేయడం జరిగింది . జిల్లా పోలీస్ కార్యాలయం,నంద్యాల



## ఆధ్యాత్మిక , పౌరాణిక విషయాలపై పోటీ పరీక్షలో పాల్గొన్న విజేతలకు నగదు బహుమానం



**పల్లె వెలుగు / చాగలమర్రి న్యూస్** నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో శ్రీ వాసవి డిగ్రీ కళాశాలలో 23వ తేది ఆదివారం ఉదయం 10గంటలకు నియోజకవర్గస్థాయిలో ఆధ్యాత్మిక , పౌరాణిక , విషయాలపై పోటీలు నిర్వహించారు.పోలిశెట్టి మాట్లాడుతూ 108ప్రశ్నలకు ఖాళీలను పూరించే పద్ధతిలో పరీక్షా పెట్టామని తెలిపారు.అయ్యపు సుబ్రమణ్యం మాట్లాడుతూ మహాభారతం , భాగవతం , పురాణ విశేషాలపై పరీక్ష నిర్వహించామని దాదాపుగా 29 మంది ఈ పరీక్షకు హాజరు అయ్యారని తెలిపారు.విజేతలైన వారికి గురువారం ఉదయం 10గంటలకు మొదటి బహుమతి పి.వి.జశ్వంత్ కు ?5,116 వేముల పోలిశెట్టి అందించారు. రెండో బహుమతి సత్యావతికి ?2,516 బైసాని మురలీక ృష? అందించారు . మూడో బహుమతి నాగేశ్వరమ్మ ?1,516 బొద్దు రవీంద్రా రెడ్డి అందించారు. నాల్గవ బహుమతి జి.ఆంజనేయ రెడ్డి కి ?1,116 అయ్యపు సుబ్రమణ్యం నగదు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి డిగ్రీ కళాశాల యాజమాన్యం , విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

## మార్చి (29 ) శనివారం వేలం పాటలు.

**-నగర పంచాయితీ కమిషనర్ హరిప్రసాద్**



**బేతంచెర్ల మార్చి 27 పల్లె వెలుగు** బేతంచెర్ల నగర పంచాయితి దిన వారపు సంత మార్కెట్ బండ్ల మెట్ట కబేలా మొదలగు వాటిని శనివారం బహిరంగముగా వేలం పాటలు నిర్వహింప బడునని నగర పంచాయితి కమిషనర్ హరి ప్రసాద్ తెలియజేశారు.1965 మున్సిపాలిటీ నిభందనముల ప్రకారం పైన తెలిపిన వాటికి బహిరంగముగా వేలము నిర్వహింతురని వేలం పాట లో పాల్గొను వారు ధరావత్ చెల్లించి వేలం పాటలో పాల్గొన వలయునని తెలియజేశారు.

## బైరెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి



**నంద్యాల ప్రతినిధి. మార్చి 27 .పల్లె వెలుగు** :ఆళ్లగడ్డ మండలం పాత కందుకూరు గ్రామానికి చెందిన బి. క్రిష?వేణి అను భాధితురాలికి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ద్వారా మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయ నిధి రూ. 49,665 వేల చెక్కును మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఆశ్రయించిన బాధితురాలు క్రిష?వేణికి సీఎం చంద్రబాబు వెంటనే మంజూరు చేసిన చెక్కును తాను అందజేయడం జరిగిందని అన్నారు. తన ఆసుపత్రి వైద్యం కోసం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరమ్మ స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించడం సంతోషం అని ఎంపీ బైరెడ్డి శబరమ్మకు ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు.

## డోన్ పట్టణంలో రామ్ చరణ్ జన్మదిన వేడుకలు



**పల్లె వెలుగు మార్చి 27** డోన్ పట్టణం లో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా అఖిల భారత చిరంజీవి యువత డోన్ నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డం బ్రహ్మం ఆధ్వర్యంలో మెగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.స్థానిక పాత బస్టాండ్ లో దాదాపు 500 మందికి పైగా అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది.భవిష్యత్తులో రామ్ చరణ్ ఇంకెన్నో అవార్డులు పొందాలని ఉన్నత స్థాయి కి ఎదుగుతూ, అభిమానుల ఆదరణ పొందుతూ, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన గణేష్, జయచంద్ర, శివాజీ, మధు పుల్లయ్య, ఆర్య ,రంగారెడ్డి, సాయి, ప్రసాద్, సాయి మరియు మెగా అభిమానులు జనసైనికులు పాల్గొన్నారు.

## ఉచిత మజ్జిగ వితరణ:శ్రీ సిద్ది గణపతి దేవస్థానం



**అనంతపురం అర్బన్ మార్చి 27 (సేవ వెలుగు ) పల్లె వెలుగు** ఈ రోజుల్లో డబ్బులు తీసుకుని కూడా నాణ్యమైన సేవా అందించలేకపోతున్నారు. ఏమన్నా అంటే వ్యాపారం ద్రోచింతన అంటారు. ఏ దైన సేవ చేసిన పబ్లిసిటీ కోసం ఫేస్బుక్ లో లైక్ ల కోసం,ఇంకా ఒక మాటలు లో చెప్పాలంటే పదిమంది ద ృష్టి ని ఆకర్షణ కోసం పది రూపాయలు ఇచ్చి,1000 రూపాయలు పబ్లిసిటీ కోరుకుంటారు. కానీ కేవలం దేవుడి మన్న న కోసం చిత్త శుద్ధ తో చేసే మంచి పనులు కొన్ని ఉంటాయి. ఇక అసలు విషయానికి వస్తే, వేసవి సమయం సమీపించిన కారణంగా నగరంలో పెద్ద ఎత్తున గణపతి దేవస్థానం సేవా సంఘం వారు ఉచిత మజ్జిగ విచారణ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతిరోజు 3000 మందికి ఉచితంగా మజ్జిగ వితరణ చేస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు మజ్జిగను ఉచితంగా విచారణ చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా అనంతపురంమునిసిపల్ అధికారులు ఆ మాత్రం మంచినీళ్లు( చలివేంద్రాలు ) కూడా ఏర్పాటు చేయలేకపోయినా సేవా సంఘం వారు మజ్జిగ వితరణ చేయడం సంతోషకరంగా ఉందని నగర ప్రజలు కొనియాడారు. మానవసేవయే మాధవసేవ అనే విషయం మర్చిపోకూడదు. ఏమి చేసినా దాంట్లో చిత్తశుద్ధి ఉండాలి. దైవానుగ్రహం కోసం చేయాలి.

## 6.3 లక్షలతో అభివ ృద్ధి పనులకు శ్రీకారం



**పల్లె వెలుగు మార్చి 27** డోన్ పట్టణంలోని శ్రీనివాస్ నగర్లో రూ.6.3 లక్షల వ్యయంతో చేపట్టిన డ్రైనేజ్ కాలువల నిర్మాణానికి గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గురువారం భూమి పూజ నిర్వహించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ఇది ప్రజల ఆరోగ్యానికి మరియు జీవన ప్రమాణాలకు సానుకూల ప్రభావం చూపిస్తుందని ఎమ్మెల్యే కోట్ల అన్నారు.





# పేద ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా పంపిణీ

## -మాజీ ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి

**నంద్యాల ప్రతినిధి. మార్చి 27 . పల్లె వెలుగు** ):నంద్యాలలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ అమీర్ బాషా ఆధ్వర్యంలో చీరలు, రంజాన్ తోఫా కిట్లను వైసీపీ మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి పంపిణీ చేశారు.పట్టణం లోని రెండు వేల మంది పేద ముస్లిం కుటుంబాలకు చీరలు, రంజాన్ తోఫా కీట్లను ఉపాధ్యక్షుడు దాల్ మిల్ అమీర్, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి అందజేశారు. ఈ సందరరేగా మాజీ ఎమ్మెల్యే శిల్పారవి మాట్లాడుతూ అధికారం ఉన్న లేక పోయినా ప్రతి సంవత్సరం ఆమీర్ భాష మహిళలకు చీరలు, రంజాన్ తోఫా కిట్లు మహిళలకు అందించడం అభినం దనీయమని,అమీర్ కుటుంబాన్ని ప్రజలు గుర్తు పెట్టుకోవాలన్నారు.హామీలను నెరవేర్చని కూటమి ప్రభుత్వాన్ని ప్రజలే ప్రశ్నించాలనీ కోరారు.ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు దేశం సుధాకర్ రెడ్డి, వైసిపి జిల్లా జనరల్ సెక్రెటరీ సోమశేఖర్ రెడ్డి , వైసిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవ నగర్ బాషా, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు







# నిరంజన్ స్వామి ఆధ్యాత్మిక యోగ చింతన కార్యక్రమం



**నాగల్ గిద్ద మండలం /మార్చ్/27/ పల్లె వెలుగు** నాగల్ గిద్ద మండలంలోని మావినేల్లి గ్రామంలో నిరంజన్ స్వామి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక యోగ చింతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా నిరంజన్ మహారాజ్ మాట్లాడుతూ, శ్రీ బసవేశ్వరుడి బోధనలను అనుసరించాలి, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి, మరియు సత్సంగతిని పెంపొందించుకోవాలి అంటూ సందేశం ఇచ్చారు. ఆయన సదోదేనతో గ్రామస్తులు శ్రద్ధగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుకుమార్ పటేల్ మాట్లాడుతూ, ఈ నెల 29న నాటక ప్రదర్శన, 30న కుస్తీ పోటీలు మరియు భక్తి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ పెద్దలు సహా పలువురు గ్రామస్తులు ఈ కార్యక్రమానికి హాజరై, భక్తి భావంతో పాల్గొన్నారు.



# ఆదర్శ పాఠశాల లో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ప్రారంభం



## సంగెపు నాగేశ్వర రావు

**రుద్రవరం ప్రతినిధి మార్చి 27పల్లె వెలుగు** ఆదర్శ పాఠశాల లో గొప్ప సేవా ద ృక్పథంతో దేశానికి, రాష్ట్రానికి, జిల్లాకి, మన మండలానికి, విశేష సేవలను అందించాలి అని స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలను మరింత విస్తరించాలని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ కోచ్ పీ. డి శ్రీనివాసులు,అను రాధ ఆధ్వర్యంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విన్యాసాన్ని తిలకించారు. ఈ సందరరేగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్కౌట్స్ మరియు గైడ్స్ సేవలను కొనియాడారు. సేవా ద ృక్పథంతో ముందుకు వెళ్తున్న ఈ సంస్థకు అత్యంత ప్రాముఖ్యత ఉందని అన్నారు. రుద్రవరం మండలంలో ఆదర్శ పాఠశాలల్లో 8,9,10 తరగతి విద్యార్థులకు అన్ని రకాల సేవలు పైన అవగాహన తీసుకురావాలని సూచించారు. స్కౌట్స్ టీచర్ శ్రీనివాసులు మాట్లాడుతూ, విద్యార్థుల్లో చిన్ననాటినుంచే దేశభక్తిని పెంపొందించేందుకు దోహదపడుతుందని అన్నారు. మంచి పౌరులను తీర్చిదిద్దడానికి ఉపయోగపడే ఈ కార్యక్రమం మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని అన్నారు. గైడ్స్ టీచర్ అను రాధ మాట్లాడుతూ ఈ ఉద్యమ చరిత్రను వివరించారు. 1907 లో కేవలం 20 మందితో ప్రారంభమైన ఈ ఉద్యమం, తరువాత కాలంలో 174 దేశాలకు విస్తరించిందని తెలిపారు.



1950 నవంబరు 7నుంచి దేశంలోని వివిధ సంస్థలన్నీ ఒకే గొడుగు క్రిందకు వచ్చి, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏర్పాటయ్యిందని చెప్పారు. జిల్లాలో కార్యకలాపాలు బాగా జరుగుతున్నాయని, భవిష్యత్ లో అన్ని రకాల సేవలు అందించాలి అని అన్నారు. ఉపాధ్యాయ బ ృందం కిరణ్ కుమార్, సుధాకర్ బాబు, ఖలీల్, చవాన్, విజయ లక్ష్మి, ఇశాక్, రమణ, లలిత, జ్యోతీ ప్రియ ఆఫీసు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# 1వ తేదిన అంతర్ రాష్ట్ర స్థాయి పాలబండ పోటీలు

**కొత్తపల్లి- పల్లె వెలుగు:** ఉగాది పర్వదినం సందరరేగా మండల పరిధిలోని కొక్కెరంచ గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి గుడి తరపున ఏప్రిల్ 1వ తేదిన అంతర్ రాష్ట్ర స్థాయి పాలబండ (2.2 పండ్లలోపు) పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు గురువారం ప్రకటనలో తెలిపారు.ఈ పందెంలో పాల్గొనువారు 1 షతేది ఉదయం 7:30గంటలలోపు రూ.500 ప్రవేశ రుసుము చెల్లించి వారి పేర్లను నమోదు చేసుకోవాలని వివరించారు. ఈ పందెంలో గెలుపొంది వ ృషభాలకు మొదటి బహుమతి రూ.20వేలు, రెండవది రూ.15వేలు, మూడవది రూ.10వేలు, నాల్గవది రూ.7వేలు, ఐదవది రూ.5వేలు, ఆరవది రూ.4వేలు, ఏడవవది రూ.3వేలు, ఎనిదవది రూ.2 వేలు ఉంటాయని పూర్తి సమాచారం కోసం 9490406045, 7799234299,9989949862 నెంబర్లను సంప్రదించాగలరు.

# శిశువుకు అత్యాధునిక వైద్యం

## పి ఈ ఎస్ ఆసుపత్రి వైద్య బృందం



**చిత్తూరు జిల్లా బ్యూరో, పల్లె వెలుగు మార్చి 27 :** కుప్పం పిఈ ఎస్ ఆసుపత్రిలో విలేకరుల సమావేశం గురువారం ఏర్పాటు చేశారు. పి ఈ ఎస్ ఆసుపత్రి లో 27 వారాలకే పుట్టిన శిశువుకు అత్యాధునికమైన వైద్యం పి ఈ ఎస్ ఆసుపత్రి బ ృందం అందించింది. వివరాల్లోకి వెళితే... చిత్తూరు జిల్లా ఎస్ఆర్ పురం మండలం, జంగాలపల్లి గ్రామం కు చెందిన రోషిని, మకుబాల్ దంపతులు ప్రసవం కొరకు ఈనెల 18వ తేదీన ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. వైద్యులు రోగిని పరీక్షించి శిశువు బరువు చాలా తక్కువ ఉందని తెలిపారు. పి ఇ ఎస్ చిన్న పిల్లల వైద్య నిపుణులు తల్లి బిడ్డకు ఎటువంటి ప్రమాదం జరగకుండా కాపాడేందుకు తల్లికి ముందస్తు ప్రసవం కల్పించారు. సాధారణంగా 40 వారం నిండిన తర్వాత ప్రసవం చేస్తారు. కానీ తల్లికి 27 వారములకే నొప్పులు రావడంతో ఆరోగ్య వంతమైన ప్రసవం కల్పించారు. శిశువు జన్మించినప్పుడు 740 గ్రాములు ఉన్నాయని వైద్యులు పేర్కొన్నారు. శిశువుకు అనేక రుగ్మతలు ఇనెక్షన్, అధిక రక్తహీనత, శ్వాసకోశ సంబంధిత వ్యాధి, కన్ను అభివ ృద్ధి లోపం, నరాల బలహీనత, అతి తక్కువ బరువు ఉండడంతో వైద్యులు ఎన్ ఐ సి యు తరలించి అత్యాధునిక చికిత్స చేయించడం జరిగిందని వైద్యులు పేర్కొన్నారు. ఆసుపత్రి నందు సుమారు మూడు నెలల కాలం పాటు వైద్యం అందించామని వైద్యులు పేర్కొన్నారు. ఇప్పుడు శిశు బరువు 1.5 కేజీ ఉందని చిన్నపిల్లల వైద్య నిపుణులు నిర్ధారించారు. . ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ రాజేంద్రనాయుడు, ప్రొఫెసర్ హరిచంద్ర, ఎన్ ఐ సి యు ఇన్చార్జి డాక్టర్ దీప్తి వైద్య బ ృందం ఆధ్వర్యంలో చికిత్స జరిగింది. వైద్య సేవలు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. సుబ్రహ్మణ్య. ఎన్. కే మార్గదర్శకంలో చికిత్స విజయవంతం చేశారు. వైద్యులను పి ఈ ఎస్ యాజమాన్యం గురువారం అభినందించింది.

# రజకుల సమస్యలపై తక్షణం ప్రభుత్వం స్పందించాలి.



**సిరివెళ్ల.( పల్లె వెలుగు** ఎస్సీ రిజర్వేషన్ రజకులకు 250 ఏనుట్ల ఉచిత విద్యుత్, బీసీ కార్పొరేషన్ లోన్లు, ధోబి గాట్లు, ఎలక్షన్ల ముందు ఇచ్చినటువంటి హామీని నెరవేర్చుకోవాలని అఖిలభారత రజక సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షుడు%ఎ%. నాగేంద్ర డిమాండ్ చేశారు. ఈ సందరరేగా వారు మీడియాతో మాట్లాడుతూ గురువారం నాడు నంద్యాల జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు అమ్మడాల రమణ, ఆళ్లగడ్డ మండల అధ్యక్షుడు ఆది నరసింహుడు నడిపిగురప్ప ఈశ్వరయ్య ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా అఖిలభారత రజక సంఘం మహిళ అధ్యక్షురాలిగా కోటపాడు గ్రామానికి చెందిన లింగమ్మ ను ఏకగ్రీవంగా వీరి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. లింగమ్మ మాట్లాడుతూ నా మీద అభిమానంతో నాకు ఈ హొదా కల్పించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ అఖిలభారత రజక సంఘం తరపున రజకుల సమస్యలపై నిత్యం పోరాడుతానని వారు తెలియజేశారు.

# రైల్వే అండర్ బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలి.

## సిపిఎం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న



**కేసముద్రం, మార్చి 27 పల్లె వెలుగు):**గురువారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే ఉప స్టేషన్ మాస్టర్ శివకుమార్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందరరేగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ మూడవ రైల్వే లైన్ పనులలో భాగంగా రైల్వే అండర్ బ్రిడ్జిని మూసివేయడంతో అంబేద్కర్ సెంటర్ నుండి అమరవీరుల స్థూపం వైపు రావాలన్నా ఇటు నుండి అటు పోవాలన్నా ప్రజలు, ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రజల సౌకర్యార్థం ఇప్పుడున్న అండర్ బ్రిడ్జి పక్కనే నూతనంగా అండర్ బ్రిడ్జిని నిర్మించాలని, లేనిచో రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గతంలో కేసముద్రం రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ ఉన్న రైళ్లను మళ్లీ కేసముద్రం రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు చాగంటి కిషన్, జల్లే జయరాజు, వేల్పుగొండ సావిత్ర, గుగులోతు కేశ్యా నాయక్, సోమారపు ఎల్లయ్య, బొల్లెద్దు పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు అవసరం

## కరాటే విద్యతో ఆత్మ రక్షణ.. బీసీ రాజారెడ్డి

**బనగానపల్లె మార్చి 27 పల్లె వెలుగు** విద్యార్థి దశలో విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు అవసరమని పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని నెహ్రూ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల యందు జెన్ షిటోరియో కరాటే – దూ అసోసియేషన్ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిసి రాజారెడ్డి హాజరై కరాటే లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ , సర్టిఫికెట్స్ అందజేశారు అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థిని , విద్యార్థులు కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణతో పాటు శారీరక , మానసిక ద ృఢత్వం లభిస్తుందని తెలిపారు. అంతకుముందు రాజారెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. . నెహ్రూ హైస్కూల్ నందు క్రీడలతో పాటు సాహితి , సాంస్క ృతి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇస్తుండటం అభి నందనీయం అన్నారు. విద్యార్థులకు విద్య ఒక్కటే ముఖ్యం కాదని, లోకజ్ఞానం అవసరం అన్నారు. లోకజ్ఞానం లేని విద్య వ్యర్థం అన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాలల్లో నిర్బంధ విద్యతో విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నరన్నారు. విద్యార్థుల కంటే ఎక్కువగా వారి తల్లిదండ్రులు కూడా మానసిక ఒత్తిడికి గురి కావడం ఆందోళన కలిగిస్తోందన్నారు. తమ పిల్లలు చదువులో ముందుండాలని కోరుకోవడం తప్పు కాదని , అయితే దానికోసం పిల్లలపై భారం వేయడం సరైన పద్ధతి కాదన్నారు. అనంతరం బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బిసి రాజారెడ్డి చేతుల మీదుగా మెడల్స్ , సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. కార్యక్రమంలో కరాటే అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షుడు కోలా ప్రతాప్ , నెహ్రు ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ హెచ్ఎం కోడూరు కమల్ తేజారెడ్డి , డైరెక్టర్ కోడూరు రవితేజారెడ్డి పాల్గొన్నారు.



# జడ్పీ కోఆప్షన్ మెంబర్ గా ఇలియాస్ ఖాన్...





**పల్లె వెలుగు వెలుగోడు:** ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ కో ఆప్షన్ మెంబెర్ గా వైసీపీ నేత మదర్ ఖాన్ ఇలియాస్ ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం కర్నూలు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ కో ఆప్టెడ్ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మదర్ ఖాన్ ఇలియాస్ ఖాన్ కు ధ్రువ పత్రం అందచేసి ప్రమాణ స్వీకారం చేయించిన ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి పి.రంజిత్ బాషా ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ పాపిరెడ్డి జడ్పీ సీఈవో నాసర రెడ్డి జడ్పిటిసి సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామంలో కొత్త మంచి నీటి పైపులైను ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్



**పాములపాడుమార్చి 27 పల్లె వెలుగు)** పాములపాడు మండలంలోని, జూటూరు గ్రామంలో సర్పంచ్ నాయిని.సావిత్రమ్మ తరపున ఆమె కుమారుడు నాయిని.ఉపేంద్ర నూతన పైపులైన్ నిర్మాణము చేపట్టడం జరిగింది. ఈ సందరరేగా జూటూరు గ్రామ సర్పంచ్ నాయిని.సావిత్రమ్మ మాట్లాడుతూ వచ్చే వేసవి కాలాన్ని ద ృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలకు ఎటువంటి నీటి కొరత లేకుండా రజక కాలనీ, మొదలగు కాలనీలలో జెసిబి సహాయంతో నూతన పైప్ లైన్ నిర్మాణం చేపట్టి, వాటికి కుళాయిలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా జూటూరు గ్రామంలోనీ కాలనీలలో, కోల్స్ ఆనందపురం గ్రామంలోని, కాలనీలలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నట్టు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నాయిని.మద్దిలేటి, నాయిని.ఉపేంద్ర, శ్రీనివాసులు ఆచారి, తదితర నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ఎన్ డి పి ఎస్ చట్టంపై అవగాహన సదస్సు



### జిల్లా అధికారులకు చట్టంపై అవగాహన కలిగించిన డీఎస్పీ నర్సింగరావుని ఎస్పీ అభినందించారు.

### ములుగు ఎస్పీ డా.శబరీష్.పి, ఐపిఎస్.

**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 27 పల్లె వెలుగు**

గురువారం నాడు ములుగు జిల్లా కేంద్రం లోని కానారేన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ డా.శబరీష్.పి, ఐపిఎస్., ఆధ్వర్యంలో ములుగు జిల్లా పోలీసు ఆఫీసర్ లకు ఎన్డీపీఎస్ చట్టం పైన అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఎస్పీ వినతి మేరకు తెలంగాణ ఆంటీ నార్కోటిక్ బ్యూరో యొక్క డైరెక్టర్ సందీప్ శాండిల్య ఆదేశాల మేరకు డీఎస్పీ నర్సింగరావు ములుగు వచ్చి, చట్టం పైన అవగాహన కలిగించారు. అలాగే చట్ట ప్రకారం అనుసరించవలసిన నియమ నిబంధనలు గురించి క్షుణ?ంగా వివరించారు. ఈసాక్ష్య అప్లికేషన్ గురించి, విచారణలో దాని ఉపయోగం గురించి వివరించారు. తదనంతరం విచారణ అధికారులు అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానమిచ్చి సందేహ నివ ృత్తి చేశారు. ఈ సందరరేగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ తాను అడగగానే ములుగు జిల్లా కు డీఎస్పీ నీ పంపిన సందీప్ శాన్డిల్య గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ములుగు కు వచ్చి జిల్లా అధికారులకు చట్టంపై అవగాహన కలిగించిన డీఎస్పీ గారిని అభినందించారు. అలాగే మన జిల్లా లో ఎన్డీపీఎస్ కేసుల విచారణలో నియమ నిబంధన ల ప్రకారం నడుచుకోవాలని, కేసులలో నేరస్తుల కు శిక్ష పడే విధంగా క ృషి చేయాలని, ములుగు జిల్లా ను డ్రగ్స్ రహిత జిల్లా గా మార్చాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్, ములుగు డీఎస్పీ రవీందర్ , డిసిఆర్బి డిఎస్పి కిషోర్ కుమార్, ఎస్ బి ఇన్స్పెక్టర్ రమేశ్, సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్ , సీఐ ములుగు శంకర్, సిఐ వెంకటాపురం బి కుమార్, సిఐ పస్రా రవీందర్, ఎస్ఐ ములుగు వెంకటేశ్వరరావు, ఎస్ఐ వెంకటాపూర్ సతీష్, ఎస్ఐ పస్రా కమలాకర్, ఎస్ఐ తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐ ఏటూర్ నాగారం తాజుద్దీన్, ఎస్ఐ మంగపేట టీవీఆర్ సూరి, ఎస్ఐ వాజేడు రాజ్ కుమార్, ఎస్ఐ పేరూరు క ృష? ప్రసాద్, ఎస్సై వెంకటాపురం తిరుపతి, ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్, డిసిఆర్బి ఎస్సై జగదీష్, రైటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.







## చాకలి అచ్చమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి, నివాళులర్పించిన ఎమ్మెల్యే



**పాములపాడు మార్చి 27 పల్లె వెలుగు:**-పాములపాడు గ్రామ నాయకులు చాకలి.గోవిందు తల్లి అచ్చమ్మ 27-03-2025న ఉదయం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త.జయసూర్య పాములపాడుకు వచ్చి, ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు మాండ్ర.సురేంద్రనాథ్ రెడ్డి, పాములపాడు మండల నాయకులు వాడాల.జనార్దన్ రెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పిఏ. మద్దిలేటి, సోషల్ మీడియా ప్రతినిధి ప్రవీణ్, తదితరులు పార్థివదేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.

## తేనెటీగల పెంపకం పై మూడవ రోజు శిక్షణ




**కొత్తపల్లి - పల్లె వెలుగు:** మండలలోని గువ్వలకుంట్ల గ్రామపంచాయతీలోని మజార గ్రామమైన పాలం చెరువు లో ఏడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మూడవరోజు శిక్షణ కార్యక్రమానికి క డాక్టర్ కె. మోహన్ రావు ప్రధాన శాస్త్రవేత్త కీటక శాస్త్రము మరియు అధిపతి, వ్యవసాయ పరిశోధన స్థానం విజయరాయి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి వారందరికీ కూడా తేనెటీగల పెంపకం పైన అవగాహన,తేనెటీగల లలో రకాలు,వాటి యొక్క స్వభావం మరియు తేనెటీగలు తేనెను ఏ విధంగా వివిధ మొక్కల పుష్పాల నుండి సేకరించటం వంటి అంశాల పై అవగాహన కల్పించారు. అంతే కాకుండా శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకాన్ని ఏ విధంగా చేపట్టవచ్చు తేనెటీగల పెంపకంలో ఎదురైనటువంటి సవాళ్లు అదేవిధంగా దాంట్లో ఎటువంటి చీడపీడలు మరియు వాటి యాజమాన్యం పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ కే అశోక్ కుమార్ డాక్టర్ కె మోహన్ విష?వర్ధన్ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు




# చిటారు కొమ్మన మిఠాయి పొట్లంగా రేవంత్ రెడ్డి పాలన.

### ఎంసిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పానుగంటి నర్సయ్య

**కేసముద్రం, మార్చి 27 పల్లె వెలుగు:** చిటారు కొమ్మన మిఠాయి పొట్లం మాదిరిగా రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందని ఎంసిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పానుగంటి నర్సయ్య అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్ లో కందుకూరి రమేష్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన గ్రామ పార్టీ సమావేశానికి పానుగంటి నర్సయ్య హాజరై మాట్లాడుతూ ఎన్నికల సందరరేలో వ ృద్ధాప్య పింఛన్లను రూ. 4వేలు చేస్తామని, కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం, విద్యార్థులకు స్కూటీలు, అర్హులైన అందరికీ ఆసరా పింఛన్లు, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని, రూ. 2 లక్షలకు పైగా ఉన్న రుణాలను కూడా మాఫీ చేస్తామని హామీలను ఇచ్చినట్లు తెలిపారు. ఎన్నికల్లో గెలిచిన అనంతరం రాష్ట్రంలో బడ్జెట్ లేదనే కారణాలు చూపుతూ ఈ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. మిర్చి రైతులకు గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నారని, క్వింటాకు రూ. 25 వేల చొప్పున ప్రభుత్వమే మిర్చి ఖరీదు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంపీపీఐ మండల కార్యదర్శి మరిపెల్లి మొగిలి, ఉల్లి ప్రతాప్, కీర్తి సదానందం, ఎండి మహబూబ్, ఉల్లి రాజేశ్వరరావు, లింభానాయక్, మంగ కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.




## నారాయణపురం భూ సర్వేను పరిశీలించిన జెసి.



**కేసముద్రం, మార్చి 27 పల్లె వెలుగు** అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తామని జెసి కె.వీర బ్రహ్మాచారి అన్నారు. గురువారం కేసముద్రం మండలం లోని నారాయణపురం గ్రామ పరిధిలో నిర్వహిస్తున్న భూ సర్వేను రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తామని, రైతులు ఆందోళన చెందకుండా సర్వేకు సహకరించాలని కోరారు. రెవెన్యూ అధికారులు అన్నదాతలకు నష్టం జరగకుండా ఎంజాయ్ మెంట్ సర్వేను జాగ్రత్తగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో క ృష?వేణి, తహశీల్దార్ తాల్లూరి దామోదర్, డిఐలు, ఏడీలు, సర్వేయర్లు, ఆర్ఐలు, జూనియర్ అసిస్టెంట్లు, మాజీ ఎంపిటిసి ధరావత్ రవి నాయక్, మాజీ సర్పంచ్ పందుల లక్ష్మీపతి, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ముమ్మరంగా భూ రీ సర్వే పనులు.



**శిరివెళ్ల: పల్లె వెలుగు** మండల పరిధిలోని జీనపల్లి గ్రామంలో జరుగుతున్నటువంటి భూ రీ సర్వే పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని మండల సర్వేయర్ చిన్న మల్లయ్య పేర్కొన్నారు. జిల్లా సర్వే అధికారులు స్థానిక తాసిల్దార్ పుష్పకుమారి ఆదేశాల మేరకు సర్వే టీం ఎండను సైతం లెక్కచేయకుండా ఉదయం నుండి సాయంత్రం వరకు సర్వే పనులు చేపడుతున్నట్లు చిన్న మల్లయ్య పేర్కొన్నారు. తరచూ జిల్లా సర్వే అధికారులు మరియు స్థానిక తాసిల్దార్ సర్వే పనులను తనిఖీ చేస్తూ వేగవంతంగా నిర్వహించేందుకు ప్రోత్సహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. నూతన టెక్నాలజీ సర్వే ఎంతగానో ఉపయోగపడుతున్నదని,అపరిష్కృతంగా మిగిలిన భూ తగాదా లు ఈ సర్వేతో ఒక కొలిక్కి వస్తాయని ఆయన సూచనప్రాయంగా వెల్లడించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకరంగా చేపట్టిన భూ రీసర్వే పనులు జీనపల్లి గ్రామంలో చివరి దశకు చేరుకున్నాయని త్వరలో మరో గ్రామాలను భూరి సర్వేల కింద అధికారులు ఎంపిక చేయనున్నట్లు మండల సర్వేయర్ పేర్కొన్నారు. నూతన టెక్నాలజీని వాడుతూ భూమీ హద్దులు విస్తీర?ం చిత్రాలను సేకరిస్తున్నామని వీటి ఆధారంగానే ఎఫ్ఎంబీ రూపొందిస్తున్నట్లు మండల సర్వేయర్ పేర్కొన్నారు.

## 4 పార్కింగ్ ప్రదేశాలకు బహిరంగ వేలంపాట

### నగరపాలకకు రూ.16.03 లక్షల ఆదాయం

### అనివార్య కారణాలతో 2 ప్రదేశాల వేలంపాట వాయిదా



**కర్నూలు పల్లె వెలుగు** నగరంలో వివిధ ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ ప్రదేశాలకు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధ్వర్యంలో గురువారం బహిరంగ వేలంపాట నిర్వహించారు. స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని కౌన్సిల్ హాల్లో ప్రశాంతంగా వేలంపాటలు ముగిసాయి. మొత్తం 6 పార్కింగ్ ప్రదేశాలకు బహిరంగ వేలంపాట నిర్వహించాల్సి ఉండగా, అనివార్య కారణాల వల్ల రెండింటికీ వాయిదా పడ్డాయి. వినాయక ఘాట్ పార్కింగ్ ప్రదేశానికి ఎవరు పాట పాడటానికి ముందుకు రాకపోగా, నగరపాలక సంస్థ కార్యాలయంలోని పార్కింగ్ ప్రదేశానికి అనివార్య కారణాలతో వాయిదా వేశారు. మిగిలిన 4 పార్కింగ్ ప్రదేశాల వేలంపాట ద్వారా నగరపాలకకు రూ. 16.03 లక్షల ఆదాయం సమకూరింది. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష?, ఆర్ఓ జునైద్, సూపరింటెండెంట్ వాజిద్, ఆర్ఐలు తిప్పన్న, ఖలీల్, సుహైల్, డిపిఓ వినోద్, వందన, తదితరులు పాల్గొన్నారు.

**ప్రదేశాలను దక్కించుకున్న లీజుదారులు..**

1. కింగ్ మార్కెట్ కూరగాయల మార్కెట్ పార్కింగ్ ప్రదేశానికి ధరవత్తు రూ. 6.35 లక్షలు నిర?యించగా, అత్యధికంగా పాట పాడి జి.యం.డి. ఖాజిం హుస్సేన్ రూ. 6.80 లక్షలతో పార్కింగ్ ప్రదేశాన్ని దక్కించుకున్నారు.
2. కింగ్ మార్కెట్ పక్కనున్న చేపల మార్కెట్ పార్కింగ్ ప్రదేశానికి ధరవత్తు రూ. 1.35 లక్షలు నిర?యించగా, అత్యధికంగా పాట పాడి టి.జి. రమేష్ బాబు రూ. 1.45 లక్షలతో పార్కింగ్ ప్రదేశాన్ని దక్కించుకున్నారు.
3. కిడ్స్ వరల్డ్ పార్కింగ్ ప్రదేశానికి ధరవత్తు రూ. 3.95 లక్షలు నిర?యించగా, అత్యధికంగా పాట పాడి వై.రామ్‌చరణ్ రూ. 4.15 లక్షలతో పార్కింగ్ ప్రదేశాన్ని దక్కించుకున్నారు.
4. శ్రీనివాస క్లాత్ మార్కెట్ వద్ద పార్కింగ్ ప్రదేశానికి ధరవత్తు రూ. 3.24 లక్షలు నిర?యించగా, అత్యధికంగా పాట పాడి వై.రామ్‌చరణ్ రూ. 3.63 లక్షలతో పార్కింగ్ ప్రదేశాన్ని దక్కించుకున్నారు.

## స్వల్ప నష్టాలతో ప్రశాంతంగా ముగిసిన రుద్రవరం మేజర్ పంచాయతీ మార్కెట్ వేళాలు.





**రుద్రవరం ప్రతినిధి మార్చి 27 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం రుద్రవరం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో గురువారం డి ఎల్ పి ఓ రాంబాబు అధ్యక్షతన గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన వారపు సంత, దినసరి మార్కెట్ మరియు కబేలాల వేలం పాటలలో గతంలో కంటే 3200 నష్టం తో ముగిశాయని ఈఓ సుబ్బారావు తెలిపారు. ముందుగా పంచాయతీ నియమాలను అనుసరించి వేలం పాటదారులు 50 వేల రూపాయలు డిపాజిట్ చేసి వేలాలలో పాల్గొనడం జరిగిందని, మార్కెట్ వేలాలలో గత సంవత్సరం 9 లక్షల 3 వేలకు పాడగా ఈ సంవత్సరం 8 లక్షల 5 వేల రూపాయలకు వేలం పాట దారులు దక్కించుకున్నారని, అలాగే దినసరి వేలం పాటలలో గత సంవత్సరం 3,71,000 రూపాయలు పడగా, ఈ సంవత్సరం 4 లక్షల 65 వేల రూపాయలకి దక్కించుకున్నారని, అలాగే కబేలాలు వేలం పాటలలో గత సంవత్సరం 8200 వేలం పాడగా, ఈ సంవత్సరం కబేలాలు 9 వేల రూపాయలకు దక్కించుకున్నారని గత సంవత్సరం వేళలతో పోలేస్తే ఈ సంవత్సరం దినసరి, వారపు సంత, కబేలా వేలాలలో రూ 3200 గ్రామపంచాయతీకి నష్టం వాటిల్లిందని ఈఓ సుబ్బారావు తెలిపారు. ఈ వేళాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై చిన్న పీరయ్య, ఏ ఎస్సై భూపాల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది వెంకటేశ్వర్లు, రామ్ మద్దిలేటి రెడ్డి, శ్రీనివాసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. వేలం పాటలో వేలంపాట దారులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళలకు రంజాన్ తోఫా పంపిణీ



**రుద్రవరం ప్రతినిధి మార్చి 27పల్లె వెలుగు :** మండల కేంద్రం రుద్రవరంలోని ముస్లిం పేద మహిళలకు రంజాన్ తోఫా సరుకులను పంపిణీ చేశారు. గురువారం మండలం లోని కొండ మాయ పల్లె గ్రామానికి చెందిన చాందు భాష రాబోయే రంజాన్ పండుగ సందరరేగా 30 ముస్లింనిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం పేద కుటుంబాల వారు ఎటువంటి ఇబ్బంది లేకుండా పండుగను జరుపుకునేందుకు వారికి నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. రంజాన్,పండుగ సందరరేగా తమకు తోచిన విధంగా దానధర్మాలు చేయడం తోటి వారిని ఆదుకున్న వారం అవుతామన్నారు.

# కుప్పం ఇండియన్ బ్యాంకు ను ప్రారంభించిన నారా భువనేశ్వరి



**చిత్తూరు జిల్లా బ్యూరో, పల్లె వెలుగు మార్చి 27** : కుప్పం పట్టణంలోని ఇండియన్ బ్యాంకు కుప్పం బ్రాంచ్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి గురువారం ప్రారంభించారు. భువనేశ్వరి మాట్లాడుతూ... మహిళలు అంటే ప్రత్యేకమైన శక్తి అనుకున్నది సాధించేంతవరకు నిద్రపోరని పేర్కొన్నారు. పొదుపు సంఘాలు మహిళలకు ఉపయోగపడుతుందని సూచించారు. అనంతరం ఇండియన్ బ్యాంక్ కు కుప్పం క్లస్టర్ పేరున మహిళా సంఘాలకు 30 కోట్లు చెక్కును నారా భువనేశ్వరి అందించారు. అనంతరం పొదుపు సంఘాలకు శాంక్షన్ టికెట్లు మహిళలకు అందించారు. ఈ కార్యక్రమంలో కుప్పం బ్రాంచ్ ఇండియన్ బ్యాంక్ సిబ్బందులు, మహిళా పొదుపు సంఘ లీడర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీ అత్యాచారానికి గురైన బాధితులకు సత్వర న్యాయం అందించండి






## -జిల్లా జాయింట్ కలెక్టర్ సి విష్ణుచరణ్

**నంద్యాల ప్రతినిధి. మార్చి 27 పల్లె వెలుగు** :షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ జాతులు, అణగారిన వర్గాల ప్రజలపై దాడులు, అత్యాచారానికి గురైన బాధితులకు సత్వర న్యాయం, పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ సి . విషు? చరణ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాలులో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తో పాటు జిల్లా అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు, డిఆర్ఓ రాము నాయక్, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, కమిటీ సభ్యులు బాల నాగన్న, నాగరాజు, కాశన్న, దేవదానం, రవికాంత్ బాబు, రమేష్ నాయక్, వెంకటేష్ నాయక్, నాగ నవీన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి విషు? చరణ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచారానికి గురైన బాధితులకు సత్వర న్యాయం అందించడంతోపాటు నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటికీ వరకు 18 కేసులు నమోదు అయ్యాయని కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు కేసుల వివరాలను క్షుణ?ంగా అధ్యయనం చేయాలన్నారు. 2022 ఏప్రిల్ 4వ తేదీ నుండి డిసెంబర్ 2024 వరకు 272 కేసులు ఎఫ్ఐఆర్ నమోదు కాగా 440 మంది బాధితులకు సంబంధించి 5.82 కోట్ల రూపాయలను పంపిణీ చేశామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. అలాగే జనవరి 2025 నుండి మార్చి 20వ తేదీ వరకు 27 కేసులు నమోదు కాగా 59 మంది బాధితులకు 10 లక్షల 61 వేల రూపాయలను పంపిణీ చేశామని జాయింట్ కలెక్టర్ సభ్యులకు వివరించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఎస్సీ ఎస్టీ బ్యాక్ ల్యాగ్ ఖాళీల వివరాలను తెప్పించుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. నంద్యాల పట్టణంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు త్వరితగతిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ వివరించారు. జిల్లా ఏఎస్పీ యుగంధర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచార కేసులను దాదాపుగా క్లియర్ చేశామన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచార బాధితులు, ఇందుకు సంబంధించిన సాక్షులను కమిటీ సభ్యులు పర్యవేక్షిస్తూ నిజమైన కక్షి దారులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిజ నిర్ధారణ కేసులకు శిక్ష పడితే నేరాలు తగ్గుముఖం పడతాయని ఏఎస్పీ తెలిపారు.

**సఫాయికర్మాచారులు సమస్యలను పరిష్కరిస్తాం** సఫాయి కర్మచారులు జీతభత్యాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ అన్నారు. చెల్లిస్తున్న జీతాలలో ప్రావిడెంట్ ఫండ్ పోను చెల్లిస్తున్న జీతభత్యాలు స్లిప్పులను కర్మచారులకు ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ అధికారులను సూచించారు. మున్సిపాలిటీ, ఆస్పత్రులు, దేవాలయాలలో సఫాయి కర్మచారులు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

# ఇఫ్తార్ విందుకు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే దంపతులకు ఆహ్వానం..



**సిరివెళ్ల** నంద్యాల పట్టణంలో ఈనెల 29 న రాష్ట్ర ప్రభుత్వం తరపున నిర్వహించనున్న ఇఫ్తార్ విందు కార్యక్రమానికి జిల్లా వక్ఫ్ బోర్డు తరుపున ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, ఆమె భర్త భార్గవరామ్ లను ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగిందని నంద్యాల జిల్లా వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ ఇమ్రాన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నంద్యాల జిల్లాలో ఇఫ్తార్ విందు నిర్వహణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ. 5 లక్షలు మంజూరు చేయడం జరిగిందని వక్ఫ్ బోర్డు అబూ బకార్ సిద్దిక్, జి. యునుష్ లు తెలిపారు.

# డోన్ పట్టణం లో కల్తీ మద్యం

**డోన్, పల్లె వెలుగు మార్చి: 27**,పట్టణంలోని వైన్ షాప్ లో ఓల్డ్ అడ్మిరల్ క్వార్టర్ బాటిల్లు మద్యం ప్రియులు కొనుక్కున్నారు. కొనుక్కున్న వాటిలో మధ్యమ్ ఒక దాంట్లో ఎక్కువ, ఒకదాంట్లో తక్కువ ఉన్న మందు గమనించి నకిలీ మద్యం సరఫరా అవుతున్నదేమోనని వాపోతున్నారు. సంబంధిత అధికారులు దాడులు జరిపి కల్తీ లేని మధ్యాన్ని అందించాలని మద్యం ప్రియులు కోరుకుంటున్నారు.

# స్వచ్ఛతలో ర్యాంకు సాధించేందుకు సహకరించండి

## కర్నూలును జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలుపుదాం

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు విజ్ఞప్తి



**కర్నూలు పల్లె వెలుగు...** స్వచ్ఛతలో దేశంలోనే మొదటి ర్యాంకు సాధించేందుకు నగర ప్రజలు తమ సహకారం అందించాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర గురువారం ఒక ప్రకటనలో కోరారు. కేంద్ర ప్రభుత్వం స్వఛ్ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఏటా నగరాల్లో, పట్టణాల్లో పారిశుద్ధ్య స్థితిగతులపై మదింపు జరిపి ర్యాంకులు ప్రకటిస్తుందని, కర్నూలు ప్రారంభంలో 22వ ర్యాంకులో ఉండగా, నగర ప్రజల సహకారంతో గత సంవత్సరానికి నగరం 32వ ర్యాంకు సాధించిందన్నారు. సింగిల్ డిజిట్ ర్యాంకు సాధించేందుకు నగరంలోని ప్రతి పౌరుడి సహకారం చాలా అవసరం ఉందన్నారు. ఇందు కోసం స్వచ్ఛ సర్వేక్షన్ వెబ్‌సైట్ %ష్ట్రజూం://ంఎఎబతీఝఅ.శీతీస్త్ర/టవవఎఝఎని% ను ఓపెన్ చేసి స్వఛతేకు సంబంధించి పది ప్రశ్నలకు జవాబులు ఇవ్వాలని కోరారు. ఈ సర్వే మార్చి 31 నాటితో పూర్తి అవుతుందని, కర్నూలు నగర ర్యాంకును జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రతి పౌరుడు ఫిడ్‌బ్యాక్ నమోదు చేయాలని కమిషనర్ కోరారు.

# 50% వడ్డీ రాయితీకి విశేష స్పందన

**నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ వెల్లడి**

**రెండు రోజుల్లో రూ.3.80 కోట్లు పన్ను వసూళ్లు**

**వడ్డీ రాయితీ వినియోగానికి మిగిలింది మూడు రోజులే**

**శివారు ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక కౌంటర్లు**



**కర్నూలు పల్లె వెలుగు..** రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్నుపై వన్‌టైమ్ సెటిల్మెంట్‌కు కల్పించిన 50% వడ్డీ రాయితీ అవకాశానికి నగర ప్రజలు పెద్దసంఖ్యలో సద్వినియోగం చేసుకుంటున్నారని, గడిచిన రెండు రోజులుగా నగర ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష? వెల్లడించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఆస్తి పన్ను మొత్తం రూ. 66.39 కోట్లు వసూలు అవ్వగా, కేవలం బుధ, గురువారాల్లో ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులు, తాగునీటి కొళాయి చార్జీలు రూ. 4 కోట్లు వసూలు అయిందన్నారు. జనవరి 19 నుండి మార్చి 24 వరకు విస ృతంగా నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ ద్వారా రూ. 15.58 కోట్లు వసూలు చేశామని, 50% రాయితీ రెండు రెండు రోజుల్లో రూ. 3.80 కోట్లు వసూలు అవ్వడం సరికొత్త రికార్డు నమోదు చేసిందన్నారు. నగరాభివ ృద్ధికి సంపూర? సహకారం అందిస్తున్న ప్రజల బాధ్యతాయుతం అభినందనీయమన్నారు. పన్ను చెల్లింపునకు ప్రజలు నగరపాలక కార్యాలయానికే కాకుండా ఇంటి నుంచైనా చెల్లించవచ్చని, స్థానిక సచివాలయం, ప్రత్యేక కౌంటర్లు, మీ సేవ, ఆన్లైన్ కేంద్రాల్లో సైతం పన్నులను చెల్లించవచ్చని అదనపు కమిషనర్ సూచించారు.

# రంజాన్ మాసంలో ఇఫ్తారువిందులో పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డా,



**ఆత్మకూరు, మార్చి27 పల్లె వెలుగు** పట్టణంలోని మక్కా మసీద్ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూముస్లీం సోదరులకు విందును 'వడ్డించారు. ముందుగా ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. ఈ కార్యక్ర మంలో మైనార్టీ నాయకులు. మైనార్టీ మత పెద్దలు పార్టీ నేతలతో పాటు పెద్ద ఎత్తున ముస్లిం మైనార్టీలు ప్రజలు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల సమూల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించండి




## -జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

**నంద్యాల ప్రతినిధి. మార్చి 27 . పల్లె వెలుగు )**:జిల్లాలో మాదకద్రవ్యాల సమూల నియంత్రణకు అన్ని ప్రభుత్వ శాఖలు సహకరించి పటిష్ట చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి. విషు?చరణ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో మాదకద్రవ్యాల జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు, డిఆర్ఓ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విషు?చరణ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నియంత్రణ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా తీసుకుంటున్న నేపథ్యంలో జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు అన్ని ప్రభుత్వ శాఖలు సహకరించి పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల నివారణ రవాణాను అరికట్టేందుకు ప్రణాళిక బద్ధంగా సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలలోని విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్ధాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కాలేజీలో మాదకద్రవ్యాల నియంత్రణకు కళాశాల సిబ్బంది పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ఫ్యాక్టరీలలో ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులు పనిచేస్తున్నారని...గంజాయి ఇతర మాదక ద్రవ్యాలను ఫ్యాక్టరీల్లోకి అక్రమంగా తరలించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సంబంధిత కార్మికులు మాదకద్రవ్యాలను సేవించకుండా ఫ్యాక్టరీల యజమానులు పక్కాగా తనిఖీలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న మెడికల్ దుకాణాల్లో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా నిద్ర మాత్రలను విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని డ్రగ్ కంట్రోలర్ ను కలెక్టర్ ఆదేశించారు. మిర్చి సాగులో గంజాయి పండించే ప్రమాదం ఉందని వీటిని అరికట్టేందుకు సంబంధిత వ్యవసాయం ఉద్యాన వనాధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఉన్న పర్యాటక కేంద్రాలకు బయటి రాష్ట్రాల నుంచి వచ్చే యాత్రికుల నుండి మాదకద్రవ్యాలను రవాణా అయ్యే ప్రమాదం వుందని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 8 జాతీయ రహదారులు అనుసంధానం కావడం వల్ల జిల్లాకు సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంటుందన్నారు వీటి ద్వారా సరఫరా అయ్యే రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖల సహకారంతో పటిష్ట చర్యలు తీసుకోనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సెబ్ సూపర్డెంట్ రవికుమార్, నంద్యాల, ఆత్మకూర్ ఆర్డీవోలు విశ్వనాధ్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సిన సెస్ మున్సిపల్ కమీషనర్లతో సమీక్ష పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం: చీఫ్ బ్యూరో మార్చి 27, పల్లె వెలుగు**

జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సిన గ్రంథాలయ సెస్ బకాయిలను వెంటనే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను, పంచాయతీ అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు గురువారం కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు టి.రాహుల్ కుమార్ రెడ్డి జిల్లాలోని పురపాలక సంఘాలు, గ్రామ పంచాయతీలు జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సిన సెస్ బకాయిలపై మున్సిపల్ కమిషనర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయ సంస్థకు సెస్ రూపేణా 4,53,48,404 రూపాయల బకాయిలు జమ కావాల్సి ఉందన్నారు. దీనిలో గ్రామ పంచాయతీల నుండి 2,96,90768 బకాయిలు ఉన్నాయన్నారు. మున్సిపాలిటీల వారీగా ఆయా కమిషనర్లతో సెస్ బకాయలపై ఆయన సమీక్షించారు. మున్సిపాలిటీల వారిగా ఇంటి పన్ను మొత్తం డిమాండ్, ఇప్పటివరకు వసూలు అయిన సొమ్ము , ఇంకను ఎంత పెండింగ్ ఉన్నది, వసూలు అయిన సొమ్ములో సెస్ బకాయి వివరాలపై తనకు నివేదిక సమర్పించాలన్నారు. సెస్ బకాయిలు గ్రంథాలయ సంస్థకు చెల్లించేందుకు మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి పాలకొల్లు మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, నరసాపురం మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.శేఖర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# డోన్ పట్టణం లో కల్తీ మద్యం




**డోన్, పల్లె వెలుగు మార్చి: 27**,పట్టణంలోని వైన్ షాప్ లో ఓల్డ్ అడ్మిరల్ క్వార్టర్ బాటిల్లు మద్యం ప్రియులు కొనుక్కున్నారు. కొనుక్కున్న వాటిలో మధ్యమ్ ఒక దాంట్లో ఎక్కువ, ఒకదాంట్లో తక్కువ ఉన్న మందు గమనించి నకిలీ మద్యం సరఫరా అవుతున్నదేమోనని వాపోతున్నారు. సంబంధిత అధికారులు దాడులు జరిపి కల్తీ లేని మధ్యాన్ని అందించాలని మద్యం ప్రియులు కోరుకుంటున్నారు.

# గడివేముల మూల పెద్దమ్మ ఆలయ ఏర్పాట్లను పరిశీలించిన పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి.



**పల్లె వెలుగు గడివేముల.** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల శ్రీముల పెద్దమ్మ ఆలయం నందు ఉగాది పండుగ రోజు ఏర్పాట్ల గురించి పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి పరిశీలించారు, సదువురా ప్రాంతాల జిల్లాల నుండి వచ్చే భక్తులకు ఏర్పాట్లు, అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు క్యూలైన్ల గురించి, దర్శనానికి వచ్చే భక్తులు కు జేబుదొంగ నుండి రక్షణ కల్పించుట కొరకు సీసీ కెమెరాలు ప్రత్యేక నిఘా ఏర్పాట్లను పరిశీలించారు, బస్టాండు రహదారుల వెంట ట్రాఫిక్ సమస్యల గురించి గడివేముల మండల దేశం సత్యనారాయణరెడ్డి, ఆలయ కార్య నిర్వహణ అధికారి రామలింగారెడ్డిని జాతరకు సంబంధించిన పలు ఏర్పాట్లను సమీక్షించి భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఇక్కడికి ఎంతమంది పోలీసు సిబ్బంది ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో దేశం నరేంద్ర రెడ్డి, రమణారెడ్డి, గడివేముల ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, గడివేముల పోలీస్ సిబ్బంది రామక ృష?, ఆచారి,మొదలగున వారు పాల్గొన్నారు.

# గోడౌన్ లో అగ్నిప్రమాదం





**ఆత్మకూరు మార్చి27 పల్లె వెలుగు** ఆత్మకూరుపట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా వున్న ఓ పాత ఇనుప సామాను గోడౌన్ లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గోడౌన్ లో పాట ప్లాస్టిక్ సామాన్లు ఉండడంతో భారీఎత్తునఎగసిపడుతున్న మంటలు ఎగసిపడుతున్నాయి. స్థానికుల సమాచారంతో ఘటనస్థలానికిచేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసే ప్రయత్నం చేస్తున్నారు ఈ ఘటనలో సుమారు ఐదు లక్షల మేర ఆస్తి నష్టం వాటికన్నట్లు తెలుస్తోంది అగ్ని ప్రమాదానికి కారణం షార్ట్ సర్క్యూట్ తో జరిగిందా లేక ఏ ఇతర కారణాలు ఉన్నాయా అన్న కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు,

# దానధర్మాలను అవలంబించడం పవిత్ర రంజాన్ మాసం ప్రతీక :జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి







**భీమవరం: చీఫ్ బ్యూరోమార్చి 28, పల్లె వెలుగు**
ప్రతి ఒక్క ముస్లిం భక్తి, శ్రద్ధలతో ఆత్మను, శరీరాన్ని శుద్ధి చేసుకుంటూ, పేద ప్రజలకు దానధర్మాలను అవలంబించడం పవిత్ర రంజాన్ మాసం ప్రతీక అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గురువారం జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రంజాన్ పరిష్కరించుకుని భీమవరం యల్.హెచ్.టౌన్ హాల్ నందు నిర్వహించిన "ఇఫ్తార్ విందు" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు మరియు రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ముస్లింలకు అత్యంత పవిత్రమైనది రంజాన్ మాసం అని, కఠినమైన ఉపవాస దీక్షతో శరీరాన్ని, ఆత్మని శుద్ధి చేసుకోవడంతో పాటు, పేదలకు సహాయంగా దానధర్మాలను చేయడం రంజాన్ మాసం విశిష్టత అన్నారు. ప్రతి ఒక్క ముస్లింకు మంచి జరగాలని, విద్యా, వ్యాపారం, ఉపాధిలో రాణించాలని ఆకాంక్షించారు. జిల్లాను అభివ ృద్ధి పథంలో నడిపించడానికి ప్రతి ఒక్క ముస్లిం తోడ్పాటునందించాలని ఈ సందర్భంగా కోరారు. జిల్లాలోని ముస్లింలు అందరికీ రంజాన్ పర్వదినాల సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ తెలిపారు. భీమవరం శాసనసభ్యులు మరియు రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ నెలరోజులు దీక్షలో పవిత్ర రంజాన్ మాసాన్ని ఆచరించడం జరుగుతుందని, అల్లా ఆశీస్సులతో ముస్లింలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నానన్నారు. అలాగే ముస్లింలకు అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో హిందూ, ముస్లిం సత్సంబంధాలతో మెలుగుతున్నారని, ఎల్లప్పుడు ఇలాగే కలిసి ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు స్వీయనియంత్రణతో అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ఉపవాస దీక్షను కొనసాగిస్తారన్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలని, వ్యాపారాలు మంచిగా అభివ ృద్ధి చెందాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా మైనార్టీ కార్పొరేషన్ అధికారి ఎన్.ఎస్ క ృపా వర్మ, సూపరింటెండెంట్ శేషుమూర్తి, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు నౌషర్ , కార్యదర్శి జాకీర్ ,జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహబూబ్ ఆలీ జానీ, సెక్రటరీ షాబు, నియోజకవర్గం అధ్యక్షులు ఖాలీలు, ఎస్.నసీమా బేగం, ఎండి షబీనా, నసీమా షబీనా ఫిరోజ్, షేక్ రబ్బాని ఆజాహోద్,ఏ పి ఎస్ ఆర్ టి సి మాజీ చైర్మన్ మెంటే పార్థసారథి, మాజీ ఏఎంసీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30న ఘనంగా ఉగాది వేడుకలు జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం: చీఫ్ బ్యూరో మార్చి 27, పల్లె వెలుగు** శ్రీ విశ్వావసునామ ఉగాది వేడుకలను సంప్రదాయభద్దంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ ఆదేశించారు. ఉగాది వేడుకల నిర్వహణపై తమ ఛాంబర్ నందు వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. రాష్ట్రప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఈనెల 30వ తేదీన ఉగాది వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలుగువారి సంప్రదాయం ఉట్టిపడే విధంగా మామిడాకుల తోరణాలు, అరటి చెట్లతో అలంకరణలు చేయాలని సూచించారు. ఉగాది పంచాంగ శ్రవణం, వేదాశీర్వచనం, ఉగాది పచ్చడి, ప్రసాదాల ఏర్పాటు, వేదిక అలంకరణ బాధ్యతలను, వేదికపై బ్యాక్ డ్రాప్ ఏర్పాటును దేవాదాయశాఖ నిర్వహించాలని ఆదేశించారు. సౌండ్ సిస్టమ్, లైవ్ స్ట్రీమింగ్ ఏర్పాటును సమాచార పౌర సంబంధాల శాఖను పర్యవేక్షించాలని సూచించారు. అతిథులకు ఆహ్వానం, ఇతర ప్రోటోకాల్ బాధ్యతలను ఆర్డిఓకు పర్యవేక్షించాలన్నారు. సాంస్క ృతిక కార్యక్రమాల నిర్వహణను డి ఈ ఓ కు అప్పగించారు. విధులను అన్ని శాఖలు సమర్థవంతంగా నిర్వహించి, వేడుకలను విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ కోరారు. ఈ సమీక్షా సమావేశంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ టి.వి.సుబ్బారావు, డి పి ఆర్ టి.నాగేశ్వరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, సిపిఓ కె.శ్రీనివాసరావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.ఎం.మురళీక ృష?, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్ర రెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామ్ చరణ్ జన్మదిన వేడుకలు నిర్వహించిన జనసేన (పార్టీ)సైనికులు.



**పల్లె వెలుగు గడివేముల.** నంద్యాల జిల్లా గడివేముల మండల కేంద్రంలో మండల జనసేన పార్టీ ప్రెసిడెంట్ చంద్రమోహన్, రఫీ,వారి ఆదేశాల మేరకు రామ్ చరణ్ (40)జన్మదిన వేడుకలను జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు, కోటి కాంతుల చిరునవ్వుతో ఆ భగవంతుడు నీకు నిండు నూరేళ్లు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీ భవిష్యత్తులో మరింత శోభయమనంగా ఉన్నతంగా మీరు మరిన్ని ఉన్నత శిఖరాలకు అవరోధించి సమ ృతంగా సంపూర? ఆరోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఆశిస్తూ రాంచరణ్ ఇలాంటి పుట్టినరోజులు జరుపుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఉన్నత ఆశయాలు పొందాలని తెలుపుతూ కార్యకర్తలు ఈరోజు గడివేములలో రామ్ చరణ్ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిలకల గూడూరు కాటిపోగు వెంకటేశ్వర్లు, చిందుకూరు నాగేశ్వర్రెడ్డి,బొల్లవరం సురేష్,మంచాలకట్ట రవి,పుల్లారెడ్డి గడివేముల ఫరూక్, మరియు జన సైనికులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్.




**కేసముద్రం, మార్చి 27 పల్లె వెలుగు** గ్రామాభివ ృద్ధికి పాటు పడిన తమకు రావాల్సిన గ్రామ పంచాయితీల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ గురువారం చలో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన పలు గ్రామాల తాజా మాజీ సర్పంచ్ లను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ చేసిన వారిలో ఉమ్మడి కేసముద్రం మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ నాయకులు నజీర్ అహ్మద్, జాటోత్ హరీష్ నాయక్ లు ఉన్నారు.

## నారాయణఖేడ్‌లో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**నారాయణఖేడ్ మార్చ్ /27/ పల్లె వెలుగు** సంగారెడ్డి జిల్లా:-నారాయణఖేడ్ పట్టణంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,మాజీ ప్రణాళిక సభ్యులు నగేష్ షెట్కార్,డివిజన్ డీఎస్పీ వెంకటరెడ్డి,డివిజన్ ఎంఆర్ఓలు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ సమాజంలో బంధుత్వాలు, ఐక్యత, సోదరభావం పెంపొందించేలా ఇలాంటి వేడుకలు ఉత్సాహాన్ని ఇచ్చే విధంగా ఉంటాయని పేర్కొన్నారు.రంజాన్ నెల పవిత్రతను గుర్తుచేసుకుంటూ, ప్రతి ఒక్కరూ సమాజ హితం కోరుకుంటూ ప్రార్థనలు చేయాలని ముస్లిం మత పెద్దలు సూచించారు.ఈ ఇఫ్తార్ విందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రభుత్వం తరఫున ముస్లిం సోదరులకు అందిస్తున్న మద్దతును,సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు క ృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ మార్చ్ /27/ పల్లె వెలుగు** నారాయణఖేడ్ మండలం అబ్బెంద గ్రామంలో రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి హాజరై ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసి ఉపవాస దీక్షను వీరవంపజేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు నవాబ్, మాజీ సర్పంచులు సుదర్శన్, సంగప్ప టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్ కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్, యువత అధ్యక్షులు మచ్చేందర్,నాయకులు శంకర్, చింటూ నరేష్,మాధవరావు, సంజువు సాగర్, గోపాల్ రెడ్డి, నర్సింలు,యేసు, రాములు, లక్ష్మయ్య, రఫీ, యాదుల్, అబ్దుల్, కాజా మియా, రహీం, మహబూబ్ సాబ్, చాంద్ పాషా, కలీం, షరీఫ్ తదితరులు ఉన్నారు.

## ఆకతాయికి 7 రోజులు జైలు శిక్ష

**మహానంది, మార్చి 27 పల్లె వెలుగు–** మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామానికి చెందిన నిమ్మకాయల శ్రీకాంత్ అనే యువకుడిని 7 రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు మహానంది ఎస్సై ఎన్. రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం ఆయన మాట్లాడుతూ తిమ్మాపురం గ్రామంలో మంగళవారం సాయంత్రం మద్యం సేవించి దారిలో వెళ్లే వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో,అతనిపై కేసు నమోదు చేశామన్నారు.నిందితున్ని నంద్యాల కోర్టులో హాజరుపరుచగా,ఏడు రోజులు జైలు శిక్ష విధించారని తెలిపారు.



## డి.సి.ఆర్.బి. నలివేల లక్ష్మణ్ ముదిరాజ్'కి ఘన సన్మానం.



**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 27పల్లె వెలుగు**ఈ మధ్య కాలంలో రామగుండం కమిషనరేట్ ఏ.ఎస్సై'గా విధులు నిర్వహించి, ప్రమోషన్లో బదిలీ' భాగంగా ములుగు జిల్లా' కు నూతనంగా విచ్చేసిన ( డి సి ఆర్ బి) (డిస్ట్రిక్ట్ క్రైం రికార్డ్స్ బ్యూరో)నలివేల లక్ష్మణ్' ముదిరాజ్'కిలి ఈరోజు మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) జిల్లా కార్యాలయానికి ఆహ్వానించి, ముదిరాజ్'ల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి చిత్రపటాన్ని ఇచ్చి, శాలువా'తో ముదిరాజ్ బంధువులు మరియు మెప జిల్లా నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మెపా జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ మాట్లాడుతూ... ఇతర ప్రాంతాల నుంచి బదిలీ పై ములుగు జిల్లా కు విచ్చేసిన ఉద్యోగులందరని మెపా ఘనంగా సన్మానించుకోవడం జరుగుతుందని, మన జాతి బిడ్డలు ఎక్కడ ఉన్నా ఒకరికొకరు మర్యాదపూర్వకంగా కలుసుకోవడం, మాట్లాడుకోవడం జాతి ఐక్యత'కు నిదర్శనం అని తెలిపారు.అనంతరం డి.సి.ఆర్.బి. నలివేల లక్ష్మణ్'ముదిరాజ్ మాట్లాడుతూ... సన్మానం చేసినా మెపా టీమ్ కి, ముదిరాజ్ బంధువులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శి సింగారపు రామక ృష? ముదిరాజ్, మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, మెపా జిల్లా గౌరవ అధ్యక్షుడు బండి రాజు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు భూమ నరేష్ ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహా సభ జిల్లా అధ్యక్షుడు ఏర్ల వెంకన్న ముదిరాజ్, అబ్బాపూర్ మాజీ సర్పంచ్ గండి కుమార్ ముదిరాజ్, కానిస్టేబుల్ నూనె అశోక్ ముదిరాజ్, బొజ్జ సిద్దార్థ ముదిరాజ్, సాధినేని శ్రీనివాస్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



### మాకు దిష్టి తగిలింది అధ్యక్షా..!: మల్లారెడ్డి

తన పంచ్ డైలాగులు, వ్యవహారశైలితో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఎప్పుడూ ట్రెండింగ్ లో ఉంటారు. తాజాగా ఈరోజు శాసనసభలో ఆయన నవ్వులు పూయించారు. సభలో ఆయన మాట్లాడుతూ... "అధ్యక్షా, ప్రభుత్వానికి నేను రెండు విషయాలను చెప్పాలనుకుంటున్నా. ఒకటి ప్రభుత్వానికి రూ. 11 వందల కోట్లు వచ్చే విషయం. మరొకటి మా మేడ్చల్ నియోజకవర్గంలో సర్పంచ్ లు, కౌన్సిలర్ల బాధలు" అని చెప్పారు. దీంతో స్పీకర్ కలగజేసుకుని రెండు వద్దు ఒకటే చెప్పాలని సూచించారు. స్పీకర్ సూచనతో మాట్లాడటం మొదలుపెట్టిన మల్లారెడ్డి... తమ మేడ్చల్ నియోజకవర్గానికి దిష్టి తగిలింది అధ్యక్షా అని అన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతి పై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలి.

### గద్దల లాజర్. బిఎస్పీ పార్టీ నియోజవర్గ నాయకులు.




**నందికొట్కూరు మార్చి 27( పల్లె వెలుగు )** తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖమైన దైవ సేవకుడు ప్రవీణ్ ప్రగడాల మ ృతిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని బిఎస్పి పార్టీ నియోజవర్గ నాయకులు గద్దలలాజర్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ సెంటర్ నందు బహుజన సమాజ్ పార్టీ నియోజవర్గ నాయకులు గద్దల లాజర్, మరియు గ్రేస్ గా స్పాల్ ఆధ్వర్యంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మ ృతిని చింతిస్తూ కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ కార్యకర్తలు, గ్రేస్ గాస్పల్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు రోజుకు రూ. 400 ఇవ్వాలి




**నందవరం పల్లె వెలుగ మార్చి 27** గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనులు చేసే కూలీలకు రోజుకు రూ. 400ఇవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేయంయు) జిల్లా సహాయ కార్యదర్శి జి. సోమేశ్వర రెడ్డి అన్నారు. గురువారం ముగతిలోని ఉపాధి పనులు చేస్తున్న కూలీలతో మాట్లాడారు. మాములుగా ఊరిలో వెళ్లే రోజువారి కూలీలకు రూ. 300 ఇస్తున్నారని, ఉపాధి కూలీలకు కచ్చితంగా రూ. 400 ఇవ్వాలన్నారు. అలాగే కూలీ పనులు చేసిన వారంలోపే డబ్బులు అకౌంట్ లో జమ చేయాలన్నారు. గతం 2నెలలుగా కూలీ డబ్బులు రాకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దొంగ హాజర్లు వేసుకోకుండా ఉపాధి అధికారులు తరుచు తనిఖీలు చేసి, కష్ట పడ్డ ప్రతి కూలికి న్యాయం చేయాలన్నారు. ఉపాధి కూలీలకు అన్యాయం జరిగితే పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి రమేష్, తిప్పన, గోవర్ధన్, ఉరుకుందు, వీరారెడ్డి, లక్ష్మన్న పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఉప సర్పంచ్ సత్తార్ ప్రతాప్ రెడ్డి భార్య రాణమ్మ

### పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందజేత

**శిరివెళ్ళ:(పల్లె వెలుగు )**బీలిసిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గురువారం ఉపసర్పంచ్ ప్రతాప్ రెడ్డి భార్య రాణమ్మ పారిశుద్ధ్య కార్మికులకు ఉగాది పండగ పురస్కరించుకొని నూతన వస్త్రాలను అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ప్రతాపరెడ్డి భార్య రాణమ్మ మాట్లాడుతూ ఉదయం లేవగానే గ్రామంలో నీ కాలుష్యాన్ని చెత్త, చదరాన్ని పేరుకుపోయిన డ్రైనేజీని తొలగిస్తూ నిత్యం తమ జీవితాలను పణంగా పెడుతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. శిరివెళ్ళ మండల ప్రజలకు, మరియు యర్రగుంట్ల గ్రామ ప్రజలకు ఉషస్సుల ఉగాది నవ్యతకు నాంది అని, నెల రోజులు పవిత్ర ఉపవాస దీక్షలకు ప్రతిఫలం లభించే రోజు ఈదుల్ ఫ్రీత్.. రంజాన్ మరియు ఉగాది శుభాకాంక్షలు ఈ సందర్భంగాతెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ హరి లీల, తదితరులు పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి





**నారాయణఖేడ్ మార్చ్ /27/ పల్లె వెలుగు** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని సాయి బాబా ఫంక్షన్ హాల్ లో పవిత్ర రంజాన్ ను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు పండ్లను తినిపించి ఉపవాసం వీరమాంపజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముందుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ముస్లిం సోదరులు అందరూ ఎమ్మెల్యే సన్మానించి ఇంత పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే కి ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి నగేష్ శేట్కర్ మాజీ జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు, రాకేష్ శేట్కర్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మరియు ఆనంద్ స్వరూప షేట్కర్ మాజీ మున్సిపల్ చైర్మన్,దారం శంకర్ సెట్ మున్సిపల్ వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు, తాహెర్ మండల అధ్యక్షులు, ముంతాజ్ సెట్ మాజీ ఎంపిటిసి, మొయినుద్దీన్, షారుకన్, రమేష్ చౌహాన్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు,మరియు నారాయణఖేడ్ నియోజకవర్గ ముస్లిం పెద్దలు మరియు యువకులు ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## వచ్చే ఏప్రిల్ లోపు లాటరీ పద్ధతిలో ఒకటిన్నర సెంటు స్థలం శెట్టిపల్లి పెండింగ్ లబ్దిదారులకు అందిస్తాం

### ఇన్చార్జి మంత్రి మరియు మునిసిపల్ శాఖ మంత్రులు శెట్టిపల్లి భూ పరిష్కారానికి అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నాం: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్



**తిరుపతి, చీఫ్ బ్యూరో మార్చి 27: పల్లె వెలుగు** దీర కాలంగా అపరిష్కృతంగా ఉన్న శెట్టిపల్లి భూ సమస్యల పరిష్కార దిశలో గౌ. ముఖ్యమంత్రి చొరవతో పరిష్కార దిశగా అన్ని చర్యలు చేపట్టామని, వచ్చే ఏప్రిల్ లోపు శెట్టిపల్లి పెండింగ్ లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో ఒకటిన్నర సెంటు స్థలం కేటాయించి అందిస్తామని, శెట్టిపల్లి భూ పరిష్కారానికి అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఇన్చార్జి మంత్రులు అనగాని సత్యప్రసాద్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు.

కలెక్టర్ల సదస్సు నేపథ్యంలో విజయవాడలో గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి జిల్లా కలెక్టర్ శెట్టిపల్లి పెండింగ్ అంశాలు తీసుకెళ్లగా, వెంటనే ముఖ్యమంత్రి స్పందించి మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి , మున్సిపల్ శాఖ మంత్రి కి, సీసీఎల్ఏ కమిషనర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి, తిరుపతి జిల్లా కలెక్టర్, తిరుపతి నగరపాలక కమిషనర్ మరియు విసి తుడా లు కలిసి వెంటనే సమన్వయ సమావేశం నిర్వహించి పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారని కలెక్టర్ తెలిపారు. ఆ నేపథ్యంలోనే నేడు గురువారం విజయవాడలో జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, సి సి ఎల్ ఏ కమిషనర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, విసి తుడా ఎన్ మౌర్య లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు శెట్టిపల్లి భూ సమస్యల పెండింగ్ అంశాలు, క్లియరెన్స్ కావాల్సిన అంశాలపై జిల్లా కలెక్టర్ పూర్తిగా నివేదించారు. ఈ సందర్భంగా గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ మాట్లాడుతూ ఒకటిన్నర సెంటు స్థలం శెట్టిపల్లి పెండింగ్ లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో ఏప్రిల్ నెల ఆఖరి లోపు కేటాయించాలని ఆదేశించారు. అలాగే ఇతర అంశాలపై క్లియరెన్స్ మరియు రావాల్సిన జీఓ లపై కలెక్టర్ సంబంధిత కార్యదర్శులకు ప్రతిపాదనలు పంపి త్వరితగతిన జీవోలు వచ్చే విధంగా పర్యవేక్షించాలని, సంబంధిత కార్యదర్శులు తదనుగుణంగా పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రులు ఆదేశించారు.

## రంజాన్ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఆరణి



**తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 27 పల్లె వెలుగు** ఈ నెల 31వ తేది జరిగే రంజాన్ ప్రార్ధనల కోసం ఈద్గా మైదానంలో మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఏర్పాట్లను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మున్సిపల్ కార్పోరేషన్ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సహాయ కమిషనర్ అమరయ్య, ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. గురువారం ఉదయం మైదానంలో జరుగుతున్న పనులును పరిశీలించి శనివారం నాటికి పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆదేశించారు. ముస్లీంలను అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి తీసుకొచ్చేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి తెలిపారు. నెల రోజుల పాటు ఎంతో నిష్టతో అల్లాను ముస్లీంలు ప్రార్థించడం ఆనవాయితీగా వస్తోందని ఆయన చెప్పారు. ముస్లీంల ప్రార్థనలు ఫలించాలని ఆయన కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అల్లా దయ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ముస్లీం సోదరులు, రైల్వే శాఖ మధ్య నలుగుతున్న ఈద్గా మైదాన సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష?, కార్పొరేటర్లు ఎస్ కే బాబు, నరసింహాచ్చారి, ఈద్గా కమిటీ సభ్యులు, తదితరలు పాల్గొన్నారు.

### ఈనెల 29న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పుట్టినరోజు సందర్భంగా వ్యాసరచన పోటీలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 27పల్లె వెలుగు** ఈ నెల 29 న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియా పుట్టినరోజు సందరరేగా ఆళ్లగడ్డ లోని కె వి సుబ్బారెడ్డి కళాశాల నందు పాఠశాల మరియు కళాశాల విద్యార్థుల చే వ్యాసరచన పోటీల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఇందులో మూడు అంశాల గురించి విద్యార్థులు రాయవలసి ఉంటుంది.

1).ఆళ్లగడ్డ గొప్పతనం మరియు అభివృద్ధి గురించి

2) నా ఆళ్లగడ్డ అభివృద్ధి కి - నా ఆలోచనలు

3) భవిష్యత్తు లో ఆళ్లగడ్డ ఎలా ఉండాలి

అనే అంశాలు పై 15 సంవత్సరాల లోపు పిల్లలు అయితే (150 నుండి 200)పదాలు,

16 సంవత్సరాల నుండి 21 సంవత్సరాల పిల్లలు అయితే (200- 300) పదాలు వరకు రాయవలసి ఉంటుంది.ఇందులో విజేత లుగా గెలుపొందిన 15 సంవత్సరాల లోపు పిల్లలకు మొదటి బహుమతి గ 20,000/-

రెండవ బహుమతి గ 10,000/-

మూడవ బహుమతి గ 5,000/-

అలాగే 16 నుంచి 21 సంవత్సరాల పిల్లలకు మొదటి బహుమతి గ 20,000/-, రెండవ బహుమతి గ 10,000/-, మూడవ బహుమతి గ, 5,000/- అందజేయడం జరుగుతుందని ఈ కార్యక్రమం లో పాల్గొనాలనుకునే విద్యార్థులు 9542922462 నెంబర్ కు ఫోన్ చేసి వారి పేర్లు నమోదు చేపించు కోవాలని నిర్వాహకులు తెలిపారు .

### బిలకల గూడూరు గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం..



**గడివేముల పల్లె వెలుగు** నంద్యాల జిల్లా గడివేముల మండల పరిధిలోగల బిలకల గూడూరు గ్రామంలో గురువారం నాడు సౌమ్య కేర్ ఉదయ నంద ఆసుపత్రి డాక్టర్. %%.సోమ్యారెడ్డి, వారి ఆధ్వర్యంలో గిలకల గూడూరు గ్రామ ప్రజలకు ఉచిత కంటి వైద్య చికిత్స చేయడం, కంటి లోపాలు ఉన్నవారికి పరీక్ష నిర్వహించి వారికి కంటి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగినదిజరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ %వా.ూా%.రఫీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుడి హుండీ ఆదాయం రూ.39.23 లక్షలు



**మహానంది,మార్చి 27 పల్లె వెలుగు -** మహానంది పుణ్యక్షేత్రంలో స్వయంభుగా వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలు ద్వారా రూ.39,23,405 ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గురువారం ఆలయంలోని అభిషేక మండపంలో ఉభయ దేవాలయాల హుండీ లెక్కింపు నిర్వహించగా హుండీ కానుకల ద్వారా 35 రోజులకు గాను రూ.38,71,856, అన్నప్రసాదం రూ.31,134, గో సంరక్షణ రూ.20,415 ఆదాయం వచ్చిందన్నారు. వీటితో పాటు 87 గ్రాముల 200 మిల్లి గ్రాముల బంగారం, 475 గ్రాముల వెండిని భక్తులు సమర్పించారన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల డివిజన్ ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ హరిచంద్ర రెడ్డి,ఏఈఓ వై మధు, పర్యవేక్షకులు దేవిక,శశిధర్ రెడ్డి, దేవస్థానం అధికారులు, సిబ్బంది, బాలాజీ సేవా ట్రస్ట్, తిరుమల బాలాజీ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్లకు మార్కింగ్ లు వేసిన టీడీపీ యువ నాయకులు



**మహానంది,మార్చి 27పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో టీడీపీ నాయకురాలు గంగవరపు శశికళ కొండారెడ్డి ఆదేశాల మేరకు స్పీడ్ బ్రేకర్లకు మార్కింగ్ లు వేశారు.గురువారం గాజులపల్లి లోని ఒంగోలు-గుంటూరు హైవే రహదారి మీదగా వెళ్లే వాహనాలు ఈ మధ్యకాలంలో వరుస యాక్సిడెంట్లకు గురవడంతో స్థానిక టిడిపి నాయకురాలు ఆదేశాల మేరకు టిడిపి యువ నాయకులు ఆధ్వర్యంలో స్పీడ్ బ్రేకర్లకు మార్కింగ్ లు వేశారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో నిత్యం యాక్సిడెంట్లకు ప్రయాణికులు గురవుతుండడంతో ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని స్పీడ్ బ్రేకర్లకు మార్కింగ్ లు వేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు జి.శ్రీనివాసరెడ్డి,మధు,దత్తాత్రేయ గౌడ్,మాలిభాష, హరినాథ్ గౌడ్ మరియు పాల్గొన్నారు.

### మహానంది పుణ్యక్షేత్రంలో వైభవంగా ప్రదోషకాల నందీశ్వరాభిషేకం



**మహానంది మార్చి 27 పల్లె వెలుగు** నందీశ్వరుడు జన్మించిన మహానంది పుణ్యక్షేత్రంలో ఫాల్గుణ బహుళ త్రయోదశి సందరరేగా ప్రదోషకాల నందీశ్వరాభిషేకం నిర్వహించారు.ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు,అర్చకులు క్షేత్రంలో కొలువైన నందీశ్వరునికి విశేష పూజలు నిర్వహించారు.ముందుగా గణపతి పూజ,పుణ్యాహవాచనం,నవదేవతా ధ్యాన్యపీఠాపూజానంతరం ,వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకార్చనలు,అలంకార హారతి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి,దేవస్థానం అధికారులు,సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మార్చిలో వికసించిన మే పుష్పం



**కొత్తపల్లి - పల్లె వెలుగు :** మండలంలోని గువ్వలగుంట్ల గ్రామంలో ఎస్ సి కాలని మూల రాజశేఖర్ ఇంటి పెరట్లో అరుదుగా కనిపించే మే పుష్పం వికసించింది ఎండలు ఎక్కువ ఉన్న మాసంలోనే వికసించే అరుదైన జాతికి చెందిన పుష్పాం మే నెలలో మాత్రమే కనువిందు చేస్తుంది కాబట్టి మే పుష్పం అని పేరు వచ్చింది ఈ సారి మార్చి నెలలో ఎండ వేడిమి అధికంగా ఉండడంతో ముందుగానే ఈ పుష్పము వికసించి అందరికీ కనువిందు చేస్తూ ఆశ్చర్యపరుస్తుంది

## కడుపునొప్పి తాళలేక ఆత్మహత్య

**బనగానపల్లె మార్చి 27 పల్లె వెలుగు** బనగానపల్లె పరిధిలోని నందివర్గం గ్రామానికి చెందిన కోట దస్తగిరి కడుపునొప్పి తాళలేక ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గ్రామంలో చర్చినియాంశమైంది పోలీసులు తెలిపిన వివరాల మేరకు దస్తగిరి గత కొద్ది కాలంగా ఆరోగ్యం సరిగా లేక కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. గత బుధవారం రాత్రి సమయంలో కడుపునొప్పి తీవ్రం కావడంతో అది భరించలేక సెనగలలో కలిపే కెమికల్ పౌడర్ ను నీటిలో కలుపుకొని త్రాగి వాంతులు చేసుకుంటుండగా, ఇది గమనించిన అతని కోడలు కోటా రాజ్యలక్ష్మి ఇంటి ప్రక్కల వారి సహాయంతో హుటాహుటిన నంద్యాలలోని శాంతిరాం హాస్పిటల్ లో చేర్పించడం జరిగినది. కోలుకోలేక ఈరోజు ఉదయం 10 గంటల సమయంలో చనిపోయినాడని అతని కోడలు కోటా రాజ్యలక్ష్మి నందివర్గం పోలీస్ స్టేషన్కు వచ్చి రిపోర్టు ఇవ్వగా పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు

## ఉగాది కిట్స్ పంపిణి చేసిన నంద్యాల జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు భవనాశి నాగమహేష్



**నంద్యాల ప్రతినిధి. మార్చి 27 . పల్లె వెలుగు:**నంద్యాల స్థానిక వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారిశాల నందు ఉగాది పండుగని పురస్కరించుకొని భవనాశి వెంకట్ సుబ్బయ్య శెట్టి, వెంకమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద ఆర్య వైశ్య కుటుంబాలలో పండుగ సంతోషం నింపాలి అని సదువుదేశంతో సుమారు 3,00,000/- విలువ గల నిత్యావసర సరుకులు ఉన్న ఉగాది కిట్లను 350 కుటుంబాలకు అందచేసిన నంద్యాల జిల్లా ఆర్య వైశ్య సంఘం ప్రధమ అధ్యక్షులు భవనాశి నాగమహేష్.ఈ సందర్భంగా అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ జిల్లాలో ఎప్పుడు లేని విధంగా వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ సారి ఉగాది పండుగను ప్రతి పేద ఆర్య వైశ్యుడు సంతోషంగా జరుపుకోవాలని ఉదేశంతో తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వార పంపిణి చేశాం అన్నారు అలాగే ప్రతి ఆర్య వైశ్యుడికి జిల్లా సంఘం తరుపున్న మును ముందు పేద విద్యార్థులకు వేసవిలో కంప్యూటర్ శిక్షణ మరియు తమ సహాయ సహకారాలు ఉంటాయి అన్ని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కాశీ అనపూర? సత్ర సముదాయల అధ్యక్షుడు భవనాశి వాసు,జిల్లా సంఘం కార్యదర్శి కాల్వ విజయ్ శేఖర్, కోశాధికారి మామిళ్ళ నాగరాజు,అమావారిశాల ఉపాధ్యక్షులు మిర్యాల రాంప్రసాద్,అమావారిశాల కార్యదర్శిలు బైసాని రామశేషు,కృష? రావు, త్రివిక్రమ్ మరియు వివిధ వైశ్య సంఘ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



## పట్టణ పంచాయతీలో వేలం పాటలు



**బనగానపల్లె మార్చి 27 పల్లె వెలుగు** బనగానపల్లె పట్టణ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలోని దినపు సంత మార్కెట్ కు, వాహనాలు నిలుపుదల స్టాండ్ కు, కబేలాలకు సంబంధించి గురువారం జిల్లా పంచాయతీ అధికారి బాలకృష?డు ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. వేలం పాటలకు పట్టణ సర్పంచి ఈసారి ఎల్లమ్మ అధ్యక్షత వహించారు 2025 ఏప్రిల్ నుండి 2026 మార్చి 31 వరకు నిర్వహించడం జరిగింది దినపు సంత మార్కెట్ 20,12000, వాహనముల నిలుపుదల స్టాండ్ 2000000 కబేలాలకు సంబంధించి 200000 వేలం పాటలు ఆశావహులు దక్కించుకున్నట్లు పంచాయతీ కార్యనిర్వాహణ అధికారి సతీష్ కుమార్ రెడ్డి తెలిపారు.

# నాణ్యతమైన ఉత్పద నలు వాడండి





ఎమ్మిగనూర్ పల్లె వెలుగు మార్చి 27 పంట సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయని "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె. కిరణ్ కుమార్ పేర్కొన్నారు. కర్నూల్ జిల్లా ఎమ్మిగనూరు మండలంలోని తిమ్మాపురం, కలగట్ల ,గ్రామాలలో " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు. "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రీయ ఎరువులు, యోధ %జమీ%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, (గ్రో హై గ్రాన్యూల్), (గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప్ర ద్యోరాజ్, తిరంగా, నైట్, త్రిలోక్, ఇగ్నస్ 5 అవని న్యూట్రిన్, అవని గోల్డ్, అవని జింక్ ప్లస్ (%(33%లా%15%), అవని న్యూట్రిసోల్ (%ఖమీ%-22.18.20), అవని కాబన్, అవని సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవని సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తున్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " నిర్వహించారు ఈ కార్యక్రమంలో జీఎం శ్రీనివాస్ రెడ్డి,ఏ ఎస్ ఎం లింగన్న, ఫీల్డ్ స్టాఫ్ నాగేష్ మరియు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రంను ప్రారంభించిన ప్రముఖ డాక్టర్ నరసింహారెడ్డి



ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 27 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్లో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గురువారం ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటేశ్వర్రావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్.నరసింహారెడ్డి ప్రారంభించారు. ప్రముఖ ఆర్థో వైద్య నిపుణులు డాక్టర్ లక్ష్మిరెడ్డి, కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ చంద్రిక, దయాబెటిక్ స్పెషలిస్ట్ డాక్టర్ యశ్వంత్ రెడ్డిల సౌజన్యంతో వేసవికాలం దృష్ట్యా ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యుడు డాక్టర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ పూర్వం వేసవికాలంలో బాటసారులకు దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేసే వారని.. ప్రస్తుతం బాటలు లేవు బాటసారులు అన్న మాట లేకపోవడంతో ఆర్టీసీ బస్టాండ్ లో నిత్యం ప్రయాణం చేసే ప్రయాణికుల సౌకలాలుగా భావించి బస్టాండ్ లో చలివేంద్రం ని ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్ నరసింహారెడ్డి తెలిపారు. ఇందుకు సహాయ సహకారాలు అందజేసిన ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటేశ్వర్రావు, యాజమాన్యానికి, కార్మిక సోదరులకు డాక్టర్ నరసింహారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. డిపో మేనేజర్ వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ ప్రముఖ వైద్యులు డాక్టర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు బస్టాండ్లో చలివేంద్రాన్ని ప్రారంభించడం ఎంతో విశేషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, కార్మికులు, ఆప్తాల్మిక్ నిపుణుడు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల్ల రోళ్లపెంట ఘాట్లో రోడ్డు ప్రమాదం

**బొలెరో ను ఢీకొన్న... కరా?టక ఆర్టీసీ బస్సు**

**7 మందికి తీవ్ర గాయాలు**

**మరో లారీ అదుపుతప్పి రోళ్లపెంట ఘాటు దగ్గర లోయలో పడ్డ వైనం**

ఆత్మకూరు మార్చి 27 పల్లె వెలుగు ఆత్మకూరు మండలం నల్లమల్ల అడవి ప్రాంతం రోళ్ల పెంట సమీపంలో గురువారం మధ్యాహ్నం బొలెరో వాహనాన్ని కరా?టక రాష్ట్రానికి చెందిన ఆర్టీసీ బస్సు అతివేగంతో ఢీకొనడంతో బొలెరో వాహనంలో ప్రయాణిస్తున్న 7 మందికి తీవ్ర గాయాలు కాగా, మరి కొంతమంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో ఆత్మకూరుకు తరలించి ప్రథమ చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. గత మంగళవారం అర్ధరాత్రి 12గంటల సమయంలో చీపిరి వుల్లల లోడుతో వెళ్తున్న ఓ లారీ అదుపుతప్పి రోళ్లపెంట ఘాటు లోయలో పడగా డ్రైవర్ కు తీవ్ర గాయాలైన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఉగాది సమీపిస్తున్న సందర్భంలో కరా?టక రాష్ట్రం నుండి అధిక సంఖ్యలో భక్తులు వాహనాలలో శ్రీశైలం తరలి వస్తున్నారని ఈ నేపథ్యంలో వాహనదారులు అతి జాగ్రత్తగా నడపాలని పోలీసులు వాహనదారులకు హెచ్చరిస్తున్నారు.

## ఆ తహసీల్దార్ ఆఫీస్‌లోకి మీడియాకు నో ఎంట్రీ..




నారాయణఖేడ్ మార్చ్ /27/ పల్లె వెలుగు సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మీడియాకు నో ఎంట్రీ అంటూ అధికారులు పోస్టర్లు అతికించడం చర్చనీయాంశమైంది. ఈ విషయం విలేకరులకు తెలియడంతో వివాదం చెలరేగింది. ఈ విషయమై విలేకరులు వెంటనే తహసీల్దార్ కార్యాలయానికి చేరుకోగానే అక్కడి సిబ్బంది వాటిని వెంటనే తొలగించారు.ఎందుకోసం ఇలా పోస్టర్లను అతికించారని ప్రశ్నించాలని విలేకరులు తహసీల్దార్ ఛాంబర్‌లోకి వెళ్లగా.. ఇది గమనించిన తహసీల్దార్ నజీమ్‌ఖాన్ కార్యాలయం పక్కనే ఉన్న పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి విలేకరులను పిలిపించాలని ఎస్సై విజయ్‌కుమార్‌కు సూచించారు. ఈ నేపథ్యంలో తహసీల్దార్ ఆఫీసులో ఉన్న విలేకరులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. తాము పోస్టర్లను ఎందుకోసం అతికించారని అడిగేందుకు కార్యాలయానికి వెళ్లామని విలేకరులు ఎస్‌ఐకు స్పష్టం చేశారు. కాగా మీడియాను కట్టడి చేసేందుకు తహసీల్దార్ ప్రయత్నిస్తున్నారని.. స్థానిక విలేకరులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మీడియాపై విషం వెళ్లగక్కిన తహసీల్దార్‌పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక విలేకరులు డిమాండ్ చేస్తున్నారు.

# కుంజ రామన్న కు ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్ ఢుడుం దెబ్బ జిల్లా స్టేట్ నాయకులు



ములుగు జిల్లా బ్యూరో : మార్చి 27 పల్లె వెలుగు) ఆదివాసి మా ఊళ్లో మా రాజ్యం అని నినాదించి వర్యులు గౌరవ సీతక్క భర్త గారైన కామ్రేడ్ కుంజ రామన్న 20 వ వర్ధంతి యాది సభ కార్యక్రమం లో మాట్లాడుతున్నా.... ఆదివాసీ బిడ్డల / ఆదివాసీ తరాల భవిష్యత్ కోసం జల్ - జంగిల్ - జమీన్, ఉద్యమ స్ఫూర్తితో తుపాకి పట్టి ... పూరు బాటలో నడిచి అమరులైన ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, %ఐ% గ్రామీణ అభివృద్ధి, మహిళ సంక్షేమ విభాలగాలుల సంక్షేమ శాఖ మంత్రి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మ శ్రీ అవార్డు గ్రహీత భారత దేశ పీడిత వర్గాల ప్రజల దిక్సూచి మాన్యులు మంద క ృష్?మాదిగ గారి ఉద్యమాల మహాజన సోషలిస్ట్ రాజ్యాధికార చైతన్య కార్యకర్త, నెమలి నర్సయ్యమాదిగ కార్యక్రమంలో పాల్గొన్న తుడం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం%శీ% ఉపేందర్ ఆదివాసి మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు వాదిలాల స్వామిమాదిగ, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణ?ఆదివాసి, ములుగు జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్ %వీరా% మహబూబ్ జిల్లా అధికార ప్రతినిధి మిడత పల్లి యకయ్య ప్రేమ్ సాగర్

## వృక్షశాస్త్రంలో పోరిక రమేష్ కు డాక్టరేట్

**గిరిజన కుటుంబంలో పేదింట పెద్ద సదువు**



ములుగు జిల్లా బ్యూరో: మార్చి 27 పల్లె వెలుగు ) ములుగు మండలం దేవగిరిపట్నం గ్రామానికి చెందిన పోరిక జుమ్మిలాల్ బుల్లిబాయి దంపతుల కుమారుడు. పోరిక రమేష్ గిరిజన బంజారా కుటుంబానికి చెందినవారు,వీరిది వ్యవసాయ ఆధారిత కుటుంబం. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రతిష్టాత్మక విద్యా గౌరవాన్ని సాధించడానికి అనేక సవాళ్లను అధిగమించి వెనుకబడిన జిల్లాలోని మారుమూల గ్రామంలో పుట్టి పెరిగి. ఆయన అంకితభావం మరియు పట్టుదల ఆయనను ఈ ప్రతిష్టాత్మక విద్యా గౌరవాన్ని సాధించాడు. నల్లమల అడవిలో కనిపించే అరుదైన స్థానిక ఔషధ మొక్క అయిన ఆర్గిరియా క్యూనియాటా యొక్క మధుమేహ నిరోధక లక్షణాలపై ఆయన పరిశోధన చేయాలని పట్టుదలతో దృష్టి సాధించారు. "స్టడీస్ ఆన్ ఫైటోకెమికల్ ప్రొఫైలింగ్ అండ్ దేర్ బయోలాజికల్ యాక్టివిటీస్ ఆఫ్ ఆర్గిరియా క్యూనియాటా (విల్డ్) కెర్ గాల్" అనే పరిశోధన అంశం పై ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పోరిక రమేష్ కు వృక్షశాస్త్రంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్.డి) డిగ్రీని ప్రదానం చేసింది. ఆయన పరిశోధన హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని వృక్షశాస్త్ర విభాగంలో మాలిక్యులర్ జెనెటిక్స్ అండ్ బయోటెక్నాలజీ లాబొరేటరీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. కిరణ్ కుమార్ పర్యవేక్షణలో జరిగింది. రమేష్ కు డాక్టరేట్ రావడంపై ఉస్మానియా యూనివర్సిటీ వృక్షశాస్త్రం విభాగంకు చెందిన ప్రొఫెసర్స్, ఉస్మానియాలో పలువురు ఉద్యోగులు, తోటి పరిశోధకులు అభినందించారు. తన సొంత గ్రామంలో కూడా పలువురు రమేష్ కు ప్రశంశించారు . కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# కుటుంబంలో వ్యక్తి మరణిస్తే భర్తకు లేదా భార్యకు పెన్షన్ మంజూరు

**జీవో ఎంఎస్ 31 ప్రకారం పెన్షన్ మంజూరు చేయబడుతుంది**

**వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న కుటుంబ వ్యక్తి మరణిస్తే భార్యకు లేదా భర్తకు వెంటనే పెన్షన్ మంజూరు.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



ములుగు జిల్లా బ్యూరో : మార్చి 27 పల్లె వెలుగు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము కుటుంబంలోని భార్య లేదా భర్త ప్రస్తుతం వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న వ్యక్తి మృతి చెందిన పక్షంలో భర్త చనిపోతే భార్యకు వృద్ధాప్య లేదా వితంతు పింఛను, భార్య చనిపోతే భర్త 57 సంవత్సరాలు దాటినట్లయితే వృద్ధాప్య పింఛను వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాల మేరకు జీవో ఎమ్మెస్ నెంబర్ 31 ప్రకారం పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు.

నూతన పెన్షన్ పొందాలంటే గ్రామ పంచాయతీ సెక్రెటరీ కి స్పౌజ్ ఆధార్ కార్డ్ జిరాక్స్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్, మరణించిన వృద్ధాప్య పెన్షన్ దారుని మరణ ధృవీకరణ పత్రము అందచేయాలని తెలిపారు.

జిల్లాలో ఎవరైనా వృద్ధాప్య పెన్షన్ పొందుతూ వ్యక్తి మరణించిన పక్షంలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

పెన్షన్ దారుల వివరాలను నమోదు చేయాలి గ్రామాలలో పలు రకాల పెన్షన్లను పొందుతున్న లబ్ధిదారుల వివరాలను, మృతి చెందిన వారి వివరాలను ఎప్పటికప్పుడు ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ గ్రామపంచాయతీ సెక్రెటరీలను ఆదేశించారు. మరణించిన వృద్ధాప్య పెన్షన్ దారుని యొక్క భార్య లేదా భర్త వివరాలను మండల స్థాయిలో ఎంపీడీఓ ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని, పంచాయితీ సెక్రెటరీ ఇచ్చిన నివేదిక ప్రకారం కంప్యూటర్ ఆపరేటర్ లాగిన్ లో నమోదు చేసిన వివరాలను ఎంపీడీఓ పరిశీలించి ధృవీకరణ చేయాలని సూచించారు. అనంతరం జిల్లా స్థాయిలో పరిశీలించి వెంటనే పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఇంకెక్కడి వసుధైక కుటుంబం?

## సుప్రీంకోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు

భారతీయ కుటుంబ వ్యవస్థ క్షీణిస్తోందని సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. వసుధైక కుటుంబం అనే భావనను విశ్వసించే మనం సొంత కుటుంబ సభ్యులతోనే కలిసి ఉండలేకపోతున్నామని కోర్టు విచారం వ్యక్తం చేసింది. ఈ ధోరణి ఒంటరి కుటుంబాలకు దారితీస్తోందని వ్యాఖ్యానించింది. ఉత్తరప్రదేశ్ లోని సుల్తాన్‌పూర్ జిల్లాకు చెందిన ఒక మహిళ తన పెద్ద కొడుకును ఇంటి నుంచి బయటకి పంపించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టీలతో కూడిన ధర్మాసనం విచారించింది. కుమారుడు తల్లిని అవమానించాడని లేదా ఆమె జీవితంలో జోక్యం చేసుకున్నాడని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు లేవని కోర్టు తెలిపింది. ఆస్తికి తండ్రి మాత్రమే యజమాని అని చెప్పలేమని, కుమారుడికి కూడా అందులో వాటా ఉంటుందని కోర్టు పేర్కొంది. కొడుకును ఇంటి నుంచి పంపించేంత తీవ్రమైన చర్యలు తీసుకోవలసిన అవసరం లేదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్ జిల్లాకు చెందిన కల్లూ మాల్, సంతోలా దేవి దంపతులకు ముగ్గురు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అయితే కుమారులకు, తల్లిదండ్రులకు మధ్య సత్సంబంధాల్లేవు. తమ కుమారుల నుంచి జీవనభృతి ఇప్పించాలంటూ 2017లో స్థానిక ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించగా... తల్లిదండ్రులకు నెలకు రూ.8 వేలు చెల్లించాలంటూ ఆదేశించింది.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మిషన్ కరపత్రం విడుదల

**ములుగు జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మిషన్ కరపత్రాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్. దివాకర్ టిఎస్**

ములుగు జిల్లా బ్యూరో: మార్చి 27 పల్లె వెలుగు ములుగు జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చేరదానికి కళాశాల రూపొందించిన 2025-26 సంవత్సరానికి అడ్మిషన్ కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ టీఎస్ దివాకర ఆవిష్కరించారు. కళాశాలలో అడ్మిషన్ల పెంచడానికి మరియు కళాశాల అందిస్తున్న సౌకర్యాలను, గత సంవత్సరము కళాశాల విద్యార్థులు వివిధ ఉన్నత విద్య పోటీ పరీక్షల్లో సాధించిన విజయాలతో రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. . ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి బాలయ్య, న్యాక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ కవిత, కళాశాల అడ్మిషన్ కై దోస్త్ కన్వీనర్ డాక్టర్ జె శంకర్ మరియు దోస్త్ కమిటీ సభ్యులు అధ్యాపకులు బి శిరీష పాల్గొన్నారు. కళాశాల అడ్మిషన్లు పెంచడానికి అందరం సమిష్టిగా కృషి చేస్తామని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

# వక్ఫ్ ఆస్తులకు రక్షణ

**ముస్లింలకు ఉన్నత స్థితి కల్పిస్తాం**
**బడ్జెట్‌లో 5,300 కోట్లు కేటాయింపు**
**గతేడాది కంటే 1,300 కోట్లు ఎక్కువ**
**సద్గుణాలకు రంజాన్ ప్రతీక**
**ఇఫ్తార్ విందులో సీఎం చంద్రబాబు**
**ఉగాది రోజున బంగారు కుటుంబం**
**పీ4 కార్యక్రమంలో నిర్వహణ**



**విజయవాడ, మార్చి 27 పల్లె వెలుగు** ముస్లింల సంక్షేమానికి ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.5,300 కోట్లు కేటాయించామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గత ఏడాది కంటే రూ.1,300 కోట్లు పెంచామన్నారు. వక్ోే ఆస్తులకు రక్షణ కల్పించి, మత సామరస్యాన్ని కాపాడటంతో పాటు ముస్లింలకు ఉన్నత స్థితి కల్పిస్తామని హామీ ఇచ్చారు. గురువారం విజయవాడలోని ప్రైవేటు ఫంక్షన్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందరరేగా చంద్రబాబుకు ముస్లిం మతపెద్దలు స్వాగతం పలికి, పవిత్ర గ్రంధం ఖురాన్‌ను అందజేశారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు. క్రమశిక్షణ, దాత ృత్వం, ధార్మికత్వం... ఈ సద్గుణాలకు రంజాన్ ప్రతీక అని వ్యాఖ్యానించారు. ఇది ఎంతో పవిత్రమైన మాసమని, ముస్లింలు కఠిన ఉపవాస దీక్షలు చేస్తారన్నారు. పవిత్రమైన ఆచారంతో ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లింలకు ఆయన అభినందనలు తెలిపారు. ధనవంతులు పేదలకు సహాయం చేయడం ఖురాన్ నేర్పిన మంచి గుణమన్నారు. మైనార్టీలతో టీడీపీకి ఎంతో అనుబంధం ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ముస్లింలకు టీడీపీ పాలనలోనే న్యాయం జరిగిందన్నారు. ఎన్టీఆర్ మొదటిసారిగా మైనారిటీ ఫైనాన్స్ కమిటీ ఏర్పాటు చేస్తే, తాను ఉమ్మడి రాష్ట్రంలో ఉర్దూను రెండో భాషగా అమలు చేశానని చెప్పారు.

%ూదీచీ% ఛానల్ ఫాలో అవ్వండి మక్కా యాత్రకు వెళ్లే వారికి హైదరాబాద్‌లో హజ్ భవనం నిర్మించామన్నారు. కడపలో హజ్ భవనం నిర్మాణానికి శ్రీకారం చుడితే వైసీపీ ప్రభుత్వం పక్కన పెట్టేసిందన్నారు. వక్ోే ఆస్తుల పరిరక్షణకు కమిటీలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఉమ్మడిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌లో విభజన తర్వాత కర్నూలులో ఉర్దూ వర్సిటీ ఏర్పాటు చేయించామన్నారు. ఇమామ్‌లకు గౌరవవేతనం మొదటిసారిగా టీడీపీ అమలు చేసిందన్నారు. మౌజాన్‌లకు రూ.5 వేలు, ఇమామ్‌లకు రూ.10 వేలు గౌరవ వేతనం ఇస్తున్నామని తెలిపారు. అర్హులైన ఇమామ్‌లను ఖాజీలుగా నియమిస్తుమన్నారు. జకాత్ పేరుతో పేదలకు సహాయం చేసే గుణం ముస్లింలకు ఉందని కొనియాడారు.

## తెలంగాణ అసెంబ్లీలో డీలిమిటేషన్ తీర్మానం... స్పందించిన స్టాలిన్

**చెన్నైలో లేవనెత్తిన ఆకాంక్ష హైదరాబాద్‌లో నెరవేరిందన్న స్టాలిన్**
**పారదర్శక డీలిమిటేషన్... న్యాయం, సమానత్వం, సమాఖ్య సూార్తీని చాటుతుందని వెల్లడి**
**తెలంగాణ దారిలో మిగతా రాష్టాలు నడుస్తాయని ఆకాంక్షించిన స్టాలి**



లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనను వ్యతిరేకిస్తూ తెలంగాణ శాసనసభ చేసిన తీర్మానంపై తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం. కే. స్టాలిన్ స్పందించారు. చెన్నైలో లేవనెత్తిన ఆకాంక్ష హైదరాబాద్‌లో నెరవేరిందని ఆయన పేర్కొన్నారు. పారదర్శక డీలిమిటేషన్... న్యాయం, సమానత్వం, సమాఖ్య సూార్తీని చాటుతుందని వ్యాఖ్యానించారు. కేంద్రం ప్రవేశపెట్టాలని భావిస్తున్న డీలిమిటేషన్ చట్టం ప్రజాస్వామ్య సమతుల్యతను దెబ్బతీసే చర్యను బలోపేతం చేస్తుందని ఆయన విమర్శించారు. చెన్నైలో అఖిలపక్ష సమావేశం, తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానం ఆరంభం మాత్రమేనని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానం బాటను మిగతా రాష్ట్రాలు కూడా అనుసరిస్తాయని ఆకాంక్షించారు. హైదరాబాద్‌లో రెండో సంయుక్త కార్యాచరణ కమిటీ సమావేశం జరుగుతుందని స్టాలిన్ తెలిపారు. దేశ భవిష్యత్తును అన్యాయంగా మార్చడాన్ని తాము అనుమతించబోమని స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేయడం ఒక మైలురాయి అని ఆయన పేర్కొన్నారు.

# ఉగాది వేడుకలకు ముస్తాబు



**రాజధానిలో 50 ఎకరాలు సిద్ధం**
**సభా ప్రాంగణంలో రెండు షెడ్లు ఏర్పాటు**
**పీ4కి కూడా ఇక్కడి నుంచే సీఎం శ్రీకారం**
**ప్రారంభ ఏర్పాట్లపై సీఎస్ సమీక్ష**

**మంగళగిరి/అమరావతి, మార్చి 27పల్లె వెలుగు** రాజధాని అమరావతి ఉగాది వేడుకలకు ముస్తాబవుతోంది. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం వెనుక వైపు స్థలాన్ని ఆ వేడుకలకు వేదికగా నిర?యించారు. గత వారం రోజులుగా ఆ ప్రాంగణాన్ని వేడుకల కోసం సిద్ధం చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిషా'త్మకంగా భావిస్తున్న పీ4 విధానాన్ని కూడా ఉగాది రోజునముఖ్యమంత్రి చంద్రబాబు ఇక్కడి నుంచే ప్రారంభించనున్నారు. ఇదే ప్రాంగణాన్ని ఏప్రిల్ మూడవ వారంలో ప్రధాని మోదీ పర్యటనకు కూడా వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ప్రధాని మోదీ సభకు 250 ఎకరాలను ఇక్కడ సిద్ధం చేయాలని నిర?యించారు. అయితే ఈనెల 30న నిర్వహించనున్న ఉగాది వేడుకలకు మాత్రం 50 ఎకరాలను మాత్రమే వినియోగించుకోనున్నారు.

**ఉగాది రోజు పీ4 లాంఛనంగా ప్రారంభం: సీఎస్** ఉగాది రోజున సీఎం చంద్రబాబు పీ4 (ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజలు, భాగస్వామ్యం) విధానాన్ని రాష్ట్ర స్థాయిలో లాంఛనంగా ప్రారంభించనున్నారని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయం నుంచి ఆయన జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కానారేన్స్ నిర్వహించారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ4 విధానానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతోందన్నారు. సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది అట్టడుగున ఉన్న పేదలను దత్తత తీసుకుని వారికి అండగా నిలిచి పేదరికం నుంచి పైకి తీసుకురావడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని చెప్పారు. ఉగాది రోజు సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకూ పీ4 ప్రారంభ కార్యక్రమం అమరావతి వేదికగా జరుగుతుందన్నారు. సుమారు 11,500 మంది హాజరయ్యే అవకాశం ఉందని, ఇందులో 3 వేల వరకు మహిళలు ఉండొచ్చని చెప్పారు.

**ఉగాది రోజున 'మార్గదర్శి-బంగారు కుటుంబం'**

తెలుగు సంవత్సరాది రోజున రాష్ట్రంలో 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కార్యక్రమానికి శ్రీకారం చుడతామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. పీ4 కార్యక్రమంలో భాగంగా దీన్ని అమలు చేస్తామన్నారు. దీనికి 'మార్గదర్శి-బంగారు కుటుంబం' అని నామకరణం చేశామన్నారు. గురువారం విజయవాడలో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మూడు పూటలా తిండిలేని పేదలు ఉన్నారని, వారి జీవన ప్రమాణాలు సరిగా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. పేదవాళ్లతోనే ఉండాలన్నది తన జీవిత ఆశయమని, పేదరికంలో ఉన్న వాళ్లను పైకి తీసుకువస్తానని వెల్లడించారు. కార్యక్రమంలో మంత్రులు ఫరూక్, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు, యార్లగడ్డ వెంకటరావు, పార్టీ నాయకులు ఫారూక్ షిబ్లీ, జలీల్‌ఖాన్, నెట్టెం రఘురాం, కంభంపాటి రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు బెయిల్ కోసం హైకోర్టుకు రజిని



**అమరావతి, మార్చి 27 పల్లె వెలుగు** స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి, రూ.2.20 కోట్లు వసూలు చేశారనే ఆరోపణలతో నమోదైన ఏసీబీ కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ వైసీపీ నేత, మాజీ మంత్రి విడదల రజిని వేసిన పిటిషన్ గురువారం హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలు సమర్పించాలని న్యాయస్థానం ఏసీబీ అధికారులను ఆదేశించింది. విచారణను ఏప్రిల్ 2కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లికార్జునరావు ఉత్తర్వులు ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో విజిలెన్స్ తనిఖీల పేరుతో తనను బెదిరించి, రూ.2.20 కోట్లు అక్రమంగా వసూలు చేశారని పల్నాడు జిల్లా యడ్లపాడులోని లక్ష్మీబాలాజి స్టోన్ క్రషర్స్‌కు చెందిన నల్లపనేని చలపతిరావు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా రజినిపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ రజిని హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ తరఫు న్యాయవాది దుష్యంత్‌రెడ్డి వాదనలు వినిపించారు.

## నాలా చట్టం రద్దుకు త్వరలో రూల్స్ : అనగాని




**విజయవాడ(వన్‌టౌన్), మార్చి 27 పల్లె వెలుగు** నాలా (నాన్ అగ్రికల్చరల్ ల్యాండ్ అసెసమెంట్) చట్టం రద్దుపై త్వరలోనే విధివిధానాలను విడుదల చేస్తామని రెవెన్యూ, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. అభివ ృద్ధికి ఆటంకంగా ఉన్న ఈ చట్టాన్ని రద్దు చేయాలని సీఎం చంద్రబాబు కలెక్టర్ల కానారేన్స్‌లో ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రియాల్టీ సంస్థ అయిన నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (నారెడ్కో) ప్రతినిధులు గురువారం అమరావతి సచివాలయంలో మంత్రిని కలిశారు. నాలా చట్టం రద్దు వెనుక ఆయన కృషి ఎంతో ఉందన్నారు. ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. ఆయన్ను కలిసిన వారిలో నారెడ్కో సంస్థ ప్రతినిధులు గద్దె చక్రధర్, కిరణ్ పరుచూరి, దుర్గాప్రసాద్, సీతారామయ్య, జగన్, నాగవంశీ, పాపారావు ఉన్నారు.

## అలాంటి వారి పట్ల మోదీ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది: అమిత్ షా

**దురాలోచనతో దేశంలోకి అక్రమంగా ప్రవేశించే వారిని అడుగుపెట్టనివ్వబోమన్న అమిత్ షా**
**విద్య, వైద్యం, పర్యాటకం, వ్యాపార పరంగా వస్తే ఆహ్వానిస్తామని స్పష్టీకరణ**
**అక్రమ చొరబాటుదారులకు బెంగాల్ ప్రభుత్వం సహకరిస్తోందని ఆరోపణ**

దురాలోచనతో దేశంలోకి ప్రవేశించి, హాని కలిగించాలనుకునే వారి పట్ల నరేంద్ర మోదీ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ అలాంటి వారిని అడుగు పెట్టనివ్వబోమని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. అందరికీ ఆహ్వానం పలకడానికి భారతదేశం ధర్మశాల కాదని వ్యాఖ్యానించారు. 'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు-2025'కి లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఈ సందరరేగా అమిత్ షా మాట్లాడుతూ, విద్యా, వైద్యం, పర్యాటకం, వ్యాపార పరంగా మన దేశంలోకి విదేశీయులను ఆహ్వానిస్తామని, కానీ దురుద్దేశంతో ప్రవేశించే వారి పట్ల కఠినంగా ఉంటామని స్పష్టం చేశారు. దేశాభివ ృద్ధికి సహకరించే వారికి తాము ఎల్లప్పుడూ సహకరిస్తామని ఆయన అన్నారు. ఈ బిల్లు భారత్ సందర్శించే ప్రతి విదేశీయుడి గురించిన మొత్తం సమాచారాన్ని స్వీకరిస్తుందని ఆయన వెల్లడించారు. మయన్మార్ నుంచి అక్రమంగా వచ్చే రోహింగ్యాలు, బంగ్లాదేశీయుల సంఖ్య పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యక్తిగత ప్రయోజనాలతో అలాంటి వారిని దేశంలోకి రానిస్తే అది ఎంతమాత్రమూ సురక్షితం కాదని అన్నారు.బెంగాల్‌లోని మమతా బెనర్జీ ప్రభుత్వం అక్రమ చొరబాటుదారులకు సహకరిస్తోందని ఆరోపించారు. వారికి ఆధార్ కార్డులు ఇచ్చి సౌకర్యాలు కల్పిస్తోందని మండిపడ్డారు. చొరబాట్ల నివారణకు కంచె ఏర్పాటు చేయడానికి బెంగాల్ ప్రభుత్వం కనీసం భూమిని కేటాయించలేకపోయిందని విమర్శించారు. అందుకే 450 కిలోమీటర్ల మేర కంచె పూర్తి కాలేదని అన్నారు. ఈ ఇమ్మిగ్రేషన్ బిల్లు దేశ భద్రతకు, అలాగే 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అత్యంత అభివ ృద్ధి చెందిన దేశంగా రూపుదిద్దుకునేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.




## మంత్రి నారా లోకేశ్ చొరవతో గుండెను తరలించేందుకు గ్రీన్ ఛానల్

**చెరుకూరి సుష్మ అనే మహిళ బ్రెయిన్ డెడ్**
**అవయవదానానికి ముందుకొచ్చిన కుటుంబ సభ్యులు**
**గుంటూరు నుంచి తిరుపతికి గుండె తరలింపు**
**ప్రత్యేక విమానం ఏర్పాటు చేసిన మంత్రి నారా లోకేశ్**



ఏపీ మంత్రి నారా లోకేశ్ చొరవతో గుంటూరులోని రమేష్ ఆసుపత్రి నుంచి తిరుపతికి గ్రీన్ ఛానల్ ద్వారా ఒక మహిళ గుండెను విజయవంతంగా తరలించారు. చెరుకూరి సుష్మ అనే మహిళ బ్రెయిన్ డెడ్ అవ్వడంతో ఆమె కుటుంబ సభ్యులు అవయవదానానికి ముందుకు వచ్చారు. రమేష్ ఆసుపత్రి యాజమాన్యం గుండెను తిరుపతికి తరలించడానికి గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయాలని మంత్రి నారా లోకేశ్ కు విజ్ఞప్తి చేసింది. వెంటనే స్పందించిన మంత్రి లోకేశ్ ప్రత్యేక విమానం ఏర్పాటు చేశారు. గుంటూరు నుంచి గన్నవరం విమానాశ్రయానికి, అక్కడి నుంచి రేణిగుంటకు, ఆపై తిరుపతిలోని ఆసుపత్రికి గుండెను తరలించారు. ఈ మొత్తం ప్రక్రియ కోసం అవసరమైన గ్రీన్ ఛానల్ ఏర్పాటు కోసం లోకేశ్ ప్రత్యేకంగా శ్రద్ధ చూపించారు. ఈ సందరరేగా మ ృతురాలి భర్త శ్రీనివాస్ మాట్లాడుతూ, తన భార్య అనారోగ్యం బారిన పడి కోమాలోకి వెళ్లారని, అవయవదానం ద్వారా ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపే అవకాశం ఉందని వైద్యులు చెప్పడంతో కుటుంబ సభ్యులతో చర్చించి ఈ నిర?యం తీసుకున్నామని తెలిపారు. మంత్రి నారా లోకేశ్ సహకారంతో తిరుపతిలో ఉన్న వ్యక్తికి గుండెను అందించడం సంత ృప్తిగా ఉందని అన్నారు.



# గజరాజుల బీభత్సం

**ఏనుగులు తొక్కేసిన వరి పంట,విరిచేసిన బోరుబావి పైపులు**
**ధ్వంసమైన పంటలు, వ్యవసాయ పరికరాలు**

## పేయ దూడను తొక్కి చంపేసిన ఒంటరి ఏనుగు

**యాదమరి, మార్చి 27** యాదమరి మండలంలోని దళవాయిపల్లె వద్ద బుధవారం రాత్రి 14 ఏనుగులతో కూడిన గుంపు బీభత్సం స ృష్టించింది. గ్రామానికి చెందిన రైతులు, రవి, ప్రసాద్, అశోక్, బాబు, చిన్నదొరలకు చెందిన వరి, కొబ్బరి, మామిడి, అరటి పంటలను, గజేంద్ర, వాసులకు చెందిన వ్యవసాయ బోరు బావి పైపులు, నీటి సరఫరా వ్యవస్థను, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను ధ్వంసం చేశాయి. ఈ క్రమంలో గుంపు నుంచి విడిపోయిన ఒంటరి ఏనుగు దళవాయిపల్లె సమీపంలోని రైతు మణికి చెందిన పేయ దూడను తొక్కి చంపేసింది. అలాగే రాచూరు బీట్ పరిధిలో పెరగాండ్లపల్లె, యలమూరు, రాచూరు వద్ద నాలుగు ఏనుగులు సంచరిస్తూ పంటలను నాశనం చేస్తున్నాయి. సమాచారం అందుకున్న వెస్ట్ ఫారెస్ట్ రేంజ్ ఇన్‌చార్జి సంకేత్ గరుడ్, ఎఫ్ఎసవో మోహన్ మురళి, ఎఫ్‌బీవో ప్రతాప్, సిబ్బంది ఏనుగులు నాశనం చేసిన పంటలను, మ ృతిచెందిన దూడను పరిశీలించి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అటవీశాఖ ఆధ్వర్యంలో యాదమరి వెటర్నరి వైద్యురాలు డాక్టర్ సంధ్యారాణి సంఘటన స్థలంలోనే దూడకు పోస్టుమార్టం నిర్వహించారు.

**హడలిపోతున్న రైతులు** ఏనుగుల వరుస దాడుల నేపథ్యంలో అటవీ సమీప గ్రామాల రైతులు హడలిపోతున్నారు. కళ్లముందే పంటలు ధ్వంసమవుతున్నా కాపాడుకోలేక కన్నీరు పెడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే పరిహారాన్ని పెంచాలని కోరుతున్నారు. ఏనుగుల దాడుల నివారణకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.




# నైతిక పతనంలో న్యూస్ ఛానల్స్




ఇతరుల జవాబుదారీతనాన్ని డిమాండ్ చేసే జర్నలిస్టులు తమ వ ృత్తిధర్మ నిర్వహణ విషయమై చిత్తశుద్ధితో ఆత్మ పరిశీలన చేసుకోవడం అరుదు అని పలువురు తరచు విమర్శిస్తుంటారు. కొద్ది రోజుల క్రితం ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి గ ృహంలో పెద్ద ఎత్తున నోట్ల కట్టలు లభించడంపై న్యూస్ టీవీ ఛానెల్స్ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశాయి. అది సహేతుకమే. న్యాయమూర్తుల ప్రవర్తనలోని మంచి చెడులను నిర?యించేదెవరు? అని న్యూస్ యాంకర్లు తీక్షణంగా ప్రశ్నించారు. ఇది జరిగిన 24 గంటల అనంతరం సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఆత్మహత్యకేసులో తమ దర్యాప్తును ముగించినట్టు సీబీఐ ఒక నివేదికను కోర్టుకు నివేదించింది. సుశాంత్ మరణానికి ఆత్మహత్యే కారణమని, ఆ ఘటనకు ఇతర అసహజ కారణాలు ఏవీ లేవని సీబీఐ స్పష్టం చేసింది. ఈ దర్యాప్తు నివేదికపై మీడియాలో ఎటువంటి గగ్గోలు లేదు. చర్చలేవీ జరగలేదు సుశాంత్ మరణానికి దారితీసిన కారణాలు నిజంగా ఏమిటనేవి తెలుసుకోవాలని ప్రజలు అభిలషిస్తున్నారు. సుశాంత్ స్నేహితురాలు రియా చక్రవర్తి శీల హననానికి పాల్పడినవారు 'నేను తప్పు చేశాను' అని ఒప్పుకున్నారా లేదా అనే విషయాన్ని కూడా ప్రజలు తెలుసుకోవలసి ఉన్నది.అయితే ఇవేమీ జరగలేదు. ప్రతిభావంతుడు అయిన బాలీవుడ్ నటుడు జూన్ 2020లో ముంబైలోని తన గ ృహంలో మరణించినట్టు పోలీసులు కనుగొన్నారు. ఈ యువ నటుడి మరణంపై అనేక అనుమానాలు వ్యక్తమయ్యాయి. సుశాంత్ మరణంలో యువ నటి రియా చక్రవర్తి ప్రమేయముండవచ్చని ఆరోపణలు వచ్చాయి. సుశాంత్ మరణంపై తలెత్తిన వివాదానికి ఆమే కేంద్రమయింది. ఇది ఆమెకు ఊహించని పరిణామం. వారాలు, నెలల తరబడి రియాను, ఆమె కుటుంబాన్ని మీడియా వెంటాడింది. పోలీసు దర్యాప్తును ఎదుర్కొన్నారు. సుశాంత్ మరణంలో రియా, ఆమె కుటుంబం ప్రమేయం ఉండి ఉంటుందని న్యూస్ టీవీ ఘోషించింది. తొలుత ప్రైమ్ టైమ్ టీవీ కథనాలు సుశాంత్ ఆత్మహత్య చేసుకునేలా అతడిని రియా, ఆమె కుటుంబమే ప్రేరేపించి ఉంటుందని సూచించాయి. ఆ తరువాత సుశాంత్ ఆత్మహత్య చేసుకోలేదని, హత్యకు గురయ్యాడని, అందుకు జరిగిన కుట్రలో రియా భాగస్వామి అని అభియోగాలు మోపాయి. సుశాంత్ ఆస్తులను కైవశం చేసుకునేందుకు రియా కుట్ర పూరితంగా ప్రయత్నించిందని ఆరోపించిన న్యూస్ టీవీ ఒక అంతర్జాతీయ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా ముఠాలో భాగస్వామిగా ఉందని కూడా ఆమెను చిత్రించాయి. ఇలా ఆ యువ నటి పట్ల ద్వేషపూరితంగా ఎడతెగని దుష్ప్రచారం చేశాయి. అంతేనా? సుశాంత్‌కు చేతబడి చేసిందని కూడా విమర్శించాయి. రియాను 'మంత్రగత్తె' అని పేర్కొంటూ ఆమెను తీవ్రంగా దూషించాయి. సామాజిక మాధ్యమాల వైఖరి మరింత ఘోరంగా, భయానకంగా ఉన్నది. 'సుశాంత్‌కు న్యాయం జరగాలి' అనే ఉద్యమాన్ని ఆరంభించాయి. సుశాంత్ విషాద మరణానికి రియానే కారకురాలు అని గొంతుచించుకున్నాయి. ఈ ఆరోపణలు ఏవీ అప్పుడూ ఇప్పుడూ రుజువు కానేలేదు. అవి పూర్తిగా నిరాధారమైనవి. అయినప్పటికీ ఆమె ఒక నెలరోజుల పాటు జైలు వాసం చేయవలసివచ్చింది. న్యూస్ టీవీ తీరుతెన్నుల ఫలితంగానే ఈ శోచనీయమైన పరిణామాలు సంభవించాయి. రియాపై విమర్శలు, ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని ఇప్పుడు రుజువయింది. మరి ఐదు సంవత్సరాల క్రితం అప్పుడే ప్రారంభమైన వ ృత్తి జీవితం దాదాపుగా అంతమై పోయింది. ఉన్నత విద్యాభ్యాసానికి విదేశాలకు వెళ్లదలుచుకున్న ఆమె సోదరుడి స్వప్నాలను నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో దర్యాప్తు ఛిద్రం చేసింది. రియా తండ్రి సైనిక వైద్యుడు. పాతికేళ్లకు పైగా మన భౌగోళిక సరిహద్దుల రక్షకులకు ఆయన వైద్య సేవలు అందించారు. అయినా మీడియాలోని తోడేళ్ల గుంపు ఆయన్నీ వదలలేదు. తమ ఛానెల్‌కు టీఆర్‌పీ రేట్లను పెంచడమే లక్ష్యంగా పనిచేసే న్యూస్ యాంకర్ల మూలంగా ఒక మధ్యతరగతి వ ృత్తి నిపుణుల కుటుంబం సర్వనాశనమయింది. ఇదంతా కోవిడ్ విలయంలో చోటుచేసుకున్న మరో విషాదం. దేశమంతా లాక్‌డౌన్‌లో మగ్గిపోయిన కాలమది. సామాజిక దూరం నిబంధనలు పాటించేందుకు ప్రజలు ఇళ్లలోనే ఉండిపోయిన రోజులవి. అటువంటి ఆరోగ్య అత్యవసర పరిస్థితిలో తీసుకోవలిసిన జాగ్రత్తలపై ప్రజలకు మార్గదర్శకత్వం వహించాల్సిన మీడియా 'ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం' పేరిట పూర్తిగా అవాంఛనీయమైన వార్తలతో ప్రజలను తప్పుడు రీతుల్లో ఉద్దీపింపచేయడం జరిగింది. రియా చక్రవర్తి దురవస్థ నొక్కి చెప్పుతున్నదేమిటి? స్పర్థాత్మక మీడియా జగత్తులో ఒకటి రెండు మినహాయింపులతో న్యూస్ నెట్‌వర్క్ అన్నీ తమ నైతిక దిక్సూచిని కోల్పోయాయనే కదూ! 1990ల నడిమి సంవత్సరాలలో ఎంతో ఆశాజనకంగా ఆరంభమైన ప్రైవేట్ న్యూస్ టీవీ విప్లవాన్ని, టెలివిజన్ రేటింగ్ పాయింట్స్‌లో ప్రథమ స్థానంలో ఉండి తీరాలనే ఆరాటంతో అనైతిక మార్గంలో ముందుకు సాగిన మీడియా సంస్థలు పూర్తిగా వ్యర్థపరిచాయి. ఆ విప్లవం నిరర్థకమైపోయింది. అర్థవంతంగా జరగవలసిన వార్తా నివేదన అనవసర సంచలనాత్మకత సంతరించుకోవడం సాధారణమైపోయింది. అసలు ఘటనలపై కాకుండా ఏవో ఘోషలు, గందరగోళాలపైకి ద ృష్టి మళ్లేలా చేయడంలో న్యూస్ టీవీ ఆరితేరిపోయింది. దుష్ట స్వభావాలు, స్త్రీ ద్వేషం వలలో రియా చిక్కుకుపోయింది. ఒక స్వతంత్ర మహిళ, తన సొంత పేరు ప్రతిష‘లకు బాధితురాలు అయింది. లోకులను హీరోలు, విలన్లుగా విభజించిన మీడియా జగత్తు రియాను ఒక వగలాడి, లేదా దుష్టురాలుగా పరిగణించింది. 'సుశాంత్ ప్రభవిస్తున్న నటుడు. ఉజ్వల భవిష్యత్తు ఉన్నవాడు. రియాకు సహచరుడు. అమాయకుడు అయిన ఆ యువ నటుడిని ఆ 'స్వార్థ స్వభావి' తన సుఖ సౌఖ్యాలు, వ ృత్తిగత ఎదుగుదలకు తెలివిగా ఉపయోగించుకుంది'. వార్తల ముసుగులో ప్రసారితమవుతున్న టీవీ సీరియల్స్‌కు ఇంతకంటే మంచి ఇతివ ృత్తం మరొకటి ఉంటుందా? ఇక ఇప్పుడు అసలు ప్రశ్నకు వస్తాను: రియాను దూషించిన, ఆమె గౌరవాన్ని మంటగలిపిన వారిని తమ దుర్మార్గానికి జవాబుదారీలుగా చేయడం ఎప్పటికైనా జరుగుతుందా? రియా ఉదంతం కేవలం ఒక వ్యక్తి పరువుకు నష్టం కలిగించిన వ్యవహారం మాత్రమే కాదు. జర్నలిస్టులు అందరూ వార్తారచన ప్రక్రియలో పొరపాట్లు చేసే అవకాశమున్నది. తప్పుడు సమాచారమందించినందుకు పాత్రికేయులు తరచు లేదా అప్పుడప్పుడు క్షమాపణలు చెప్పుతుండడం కద్దు. అయితే రియా కేసు భిన్నమైది. అది అధర్మ పాత్రికేయానికి ఒక తిరుగులేని నిదర్శనం. సుశాంత్ ఆత్మహత్య విషయంలో తాను చెప్పవలసిన విషయాలను వెల్లడించేందుకు అవకాశం లభించని ఒక నిస్సహాయ యువతి జీవితాన్ని గౌరవాన్ని మంటగలిపేందుకు బుద్ధిపూర్వకంగా చేసిన ప్రయత్నమది. ఆ క్లిష్ట కాలంలో ఆమె గోడు ఎవరు విన్నారు? ఆగస్టు 2020లో కన్నీటి పర్యంతమవుతూనే విరాగినిలా నిర్లిప్తంగా ఉండిపోయిన రియాను నేను ఇంటర్వ్యూ చేశాను. ఆమెతో మాట్లాడడానికి, ఆమె చెప్పేదాన్ని స్థిమితంగా, సానుభూతితో వినడానికి ప్రప్రథమంగా జరిగిన ప్రయత్నమది. ఆమెతో సంభాషించడం ద్వారా ఒక పాత్రికేయుడుగా నా విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తించాను. అయితే రియాను ఇంటర్వ్యూ చేసినందుకు సామాజిక మాధ్యమాలలో నాపై నిరసన వెల్లువెత్తింది. నన్ను పదే పదే విమర్శించారు. దూషించారు. రియాను కాపాడేందుకు నేను ప్రయత్నిస్తున్నట్టు దుయ్యబట్టారు. ఐదు సంవత్సరాలు గడిచిపోయాయి. రియా విషయంలో నా వైఖరి పూర్తిగా కాకపోయినప్పటికీ సరైనదేనని రుజువయింది. రియా తీవ్ర వ్యాకులత నెదుర్కొన్నది. అయితే ధైర్యంగా నిలబడింది. ఆమె నిజాయితీ నిరూపితమయింది. ఆమె జీవితంలో ఆశాజ్యోతి కొడిగట్టలేదు.. అయితే రియా ఎదుర్కొన్న భయానక పరిస్థితులు ముగింపునకు వచ్చేది ఆమెను ఆ కష్టాల పాలుచేసినవారు తమ దుర్మార్గానికి భారీ మూల్యం చెల్లించేలా చేసినప్పుడే అని నిక్కచ్చిగా చెప్పుతున్నాను. న్యూస్ టీవీ విశ్వసనీయతను, మీడియాపై ప్రజల నమ్మకాన్ని పునరుద్ధరించాలంటే రియాకు ఎదురైన అనుభవాలు పునరావ ృతం కాకూడదు. రియా తన జీవితంలో ఐదేళ్ల విలువైన కాలాన్ని కోల్పోయింది. కోల్పోయిన గౌరవాన్ని పొందేందుకు ఆమె పరిపూర?ంగా అర్హురాలు. రియాకు బేషరతు క్షమాపణలు ఆమె గౌరవ పునరుద్ధరణకు శుభారంభం కాగలదు.

## కందుకూరి పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం



**అమరావతి, జనవరి 27 పల్లె వెలుగు** కందుకూరి వీరేశలింగం పంతులు 177వ జయంతి సందర?ేగా కళాకారులకు రాష్ట్రస్థాయిలో విశిష‘ పురస్కారాలు అందజేస్తున్నట్లు రాష్ట్ర చలన చిత్ర, టీవీ, నాటకరంగ అభివ ృద్ధి సంస్థ ఎండీ హిమాన్షు శుక్లా తెలిపారు. ఏప్రిల్ 16న అందించబోయే పురస్కారాలకు రాష్ట్రంలోని రచయితలు, దర్శకులు, కళాకారులు, సాంకేతిక నిపుణులు ఏప్రిల్ 7లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గతంలో రాష్ట్రస్థాయి పురస్కారాలు అందుకున్న వారి నుంచి దరఖాస్తులు స్వీకరించబోమని, జిల్లా స్థాయి పురస్కారాలు అందుకున్న వారు రాష్ట్ర స్థాయికి అర్హులని శుక్లా వివరించారు. దరఖాస్తులను విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ ఆవరణలో ఉన్న ఎన్టీఆర్ పరిపాలనా భవనం నాలుగో అంతస్తులో నేరుగా అందజేయవచ్చన్నారు. దరఖాస్తు ఫారంను ీీీ.్చటజ్టఛ్ఛీధీ.జీ్న? నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

## వైద్య మిత్రల ఆందోళన

### సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



**అమరావతి, మార్చి 27 పల్లె వెలుగు** ఉద్యోగ భద్రత, మినిమమ్ టైమ్ స్కేల్ తదితర డిమాండ్లపై వైద్య మిత్రలు గురువారం మంగళగిరిలోని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. దాదాపు 500 మంది ఆందోళనలో పాల్గొన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్‌లో 17 ఏళ్లుగా ఫీల్ట్ హెూదాలో విధులు నిర్వహిస్తున్న తమకు ఉద్యోగ భద్రత లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 12వ తేదీన ట్రస్ట్ సీఈవోతో జరిపిన చర్చల్లో ఎలాంటి హామీ రాకపోవడంతో పాటు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి పని చేస్తున్నా క్షేత్రస్థాయి ఉద్యోగులకు క్యాడర్ లేదని, కనీస వేతనాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి తమ గోడును వినిపించాలనే ఉద్దేశంతో నిరసనలు చేస్తున్నామని తెలిపారు. తమ సమస్యలపై అధికారులు స్పందించడం లేదని, పైగా ఒకరికి న్యాయం.. మరొకరికి అన్యాయం అన్నట్లు ప్రత్యేక జీవోలు స ృష్టించి ఉద్యోగుల్లో కుమ్ములాటలు పెట్టి చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న తమను ఇన్సూరెన్స్ కంపెనీల పరిధిలోకి పంపిస్తారేమోనన్న భయాందోళన ఉందన్నారు.

## ఆ ఐదు కులాలను ఓబీసీల్లో చేర్చండి

### కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్‌కు రాష్ట్ర నేతల విజ్ఞప్తి





**న్యూఢిల్లీ, మార్చి 27 పల్లె వెలుగు** 'ఆంధ్రప్రదేశ్‌లోని శిష్టకరణం, కళింగ వైశ్య, సొండి, తూర్పు కాపు, అర్వల కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలి. ఆమేరకు జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ (ఎన్‌సీబీసీ) ఇప్పటికే సిఫారసు చేసింది' అని రాష్ట్ర నేతలు పేర్కొన్నారు. గురువారం పార్లమెంటు భవనంలోని సమావేశ గదిలో కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత మంత్రి వీరేంద్ర కుమార్‌తో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అధ్వర్యంలో ఎంపీలు కలిశెట్టి అప్పలనాయుడు, కె.లక్ష్మణ్, రాష్ట్ర మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, సత్యకుమార్, ఐదు కులాలకు చెందిన సుమారు 80 మంది నేతలు సుధీర?ంగా భేటీ అయ్యారు. శిష్టకరణం, కళింగ వైశ్య, సొండి, తూర్పు కాపు, అర్వల కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చే ప్రక్రియను వేగవంతం చేసేలా సంబంధిత మంత్రిత్వ శాఖ అధికారులను ఆదేశించవలసిందిగా కోరారు.

## సజ్జల, భార్గవ్‌లకు ముందస్తు బెయిల్

**అమరావతి, మార్చి 27 పల్లె వెలుగు** వైసీపీ నేత సజ్జల రామక ృషా?రెడ్డి, ఆయన కుమారుడు భార్గవ్‌రెడ్డిలకు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. రూ.10 వేలతో ఒక్కొక్కరూ రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. దర్యాప్తునకు సహకరించాలని పిటిషనర్లకు స్పష్టం చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి గురువారం తీర్పు ఇచ్చారు. సజ్జల, ఆయన కుమారుడు ఇచ్చిన స్క్రిప్ట్, ప్రోత్సాహంతోనే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, వారి కుటుంబసభ్యులు, కమ్మ సామాజికవర్గంపై అసభ్య పదజాలంతో దూషించానంటూ సినీనటుడు పోసాని క ృష? మురళి నేరాంగీకార వాంగ్మూలం ఇచ్చిన విషయం తెలిసిందే. దీని ఆధారంగా ఓబుళవారిపల్లె పోలీసులు అరెస్ట్ చేస్తారని భయంగా ఉందని, ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఇద్దరూ హైకోర్టును ఆశ్రయించారు.



# రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు మహర్దశ




'రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయడానికి, మౌలిక సదుపాయాలు, పరిశోధన అభివ ృద్ధి కోసం బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.2,000 కోట్లు కేటాయించింది. మరికొన్ని ప్రత్యేక కార్యక్రమాలకు కేంద్ర నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకుంటుంది. ఆచార్యుల ఖాళీలను భర్తీ చేస్తా'మని ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివ ృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించడంతో ఏపీ విశ్వవిద్యాలయాల్లో నూతనోత్సాహం చోటుచేసుకుంది. ఎన్నో ఏళ్లుగా నిరాదరణకు గురైన ఉన్నత విద్యారంగానికి మంచిరోజులు రానున్నాయని వర్సిటీ వర్గాలు భావిస్తున్నాయి. విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన మరోసారి నొక్కి చెప్పారు. రాష్ట్రంలో సగానికి పైగా విశ్వవిద్యాలయాలకు ఇప్పటికే ఉపకులపతుల్ని నియమించారు. విశ్వవిద్యాలయాల్ని పరిశ్రమలతో అనుసంధానం చేసి ఉపాధి అవకాశాలను మెరుగుపర్చనున్నారు. ఈ ఆలోచనను విద్యావేత్తలు పూర్తిగా సమర్థిస్తున్నారు. అందుకు తగిన విధంగా కోర్సులను రూపకల్పన చేయనున్నారు. వాటికి తగిన పాఠ్యాంశాలను ప్రవేశపెట్టనున్నారు. పరిశోధనలను, ఆవిష్కరణలను పెంపొందించే దిశగా అడుగులు వేస్తున్నారు. అదనంగా ఉన్నత విద్యావ్యవస్థను మెరుగుపరచడానికి నాణ్యత హామీ, ఫ్యాకల్టీ, అభివ ృద్ధి కార్యక్రమాలు, అంతర్జాతీయ ఆకర్షణలు కలిగించే చర్యలు అమలు చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం గతంలోనే రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో ఖాళీలను గుర్తించి 2017%--%18 విద్యాసంవత్సరంలో రెండు ప్రకటనలు విడుదల చేసింది. ఏపీపీఎస్సీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించింది. ఈ స్క్రీనింగ్ పరీక్షే యూజీసీ నిబంధనలకు విరుద్ధమని అభ్యర్థుల నుంచి విద్యావేత్తల వరకు తప్పుపట్టారు. జరిగిన స్క్రీనింగ్ పరీక్ష ప్రశ్నాపత్రాల్లో దొర్లిన తప్పులు మీద పెద్దయెత్తున అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. వీటితో పాటు రిజర్వేషన్ విధానంలో, రోస్టర్ పాయింట్లలో తప్పులున్నాయని హైకోర్టు పరీక్ష రద్దు చేసింది. తర్వాత జరిగిన పరిణామాల్లో అర్హత సాధించిన అభ్యర్థులు సర్వోన్నత న్యాయస్థానానికి అప్పీల్ చేసుకున్నారు. తరువాత ఈ కేసు విషయంలో వైసీపీ ప్రభుత్వం ఎటువంటి చొరవ తీసుకోకుండా నీరుగార్చింది. ఆదరాబాదరాగా, తప్పుల తడకగా ప్రకటనలు ఇచ్చి ఖాళీలు భర్తీ చేయకుండా నిరుద్యోగుల్ని మోసగించింది. ఈ ప్రకటనల మీద కూడా ఉన్నత న్యాయస్థానంలో 10కి పైగా కేసులు నమోదయ్యాయి. ఈ ప్రకటనల్లో కూడా చాలా తప్పులున్నాయని ప్రభుత్వమే అంగీకరించి, సవరణలతో కూడిన ప్రకటన, లేదా కొత్త ప్రకటన విడుదల చేస్తామని న్యాయస్థానానికి తెలియజేసింది. ఈ లోగా జరిగిన 2024 సాధారణ ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం ఘోరపరాజయం పొంది కూటమి ఘనవిజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. తదనంతర విధాన నిర?యాల్లో భాగంగా మానవ వనరుల అభివ ృద్ధి శాఖ మంత్రి లోకేష్ విశ్వవిద్యాలయాల్లో ఖాళీలు భర్తీ చేస్తామని ప్రకటన చేశారు. ఏకసభ్య కమిషన్ నియమించి నివేదిక రాగానే ప్రక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు. దీంతో వర్సిటీలకు మహర్దశ రానుందని విద్యావంతులు భావిస్తున్నారు. ప్రపంచీకరణ పోటీలో రెండు దశాబ్దాలుగా ఉపాధి అవకాశాలు సన్నగిల్లిన కొన్ని అంశాలను ఇప్పటికే ప్రభుత్వం గుర్తించింది. ఆర్ట్స్, హ్యూమానిటీస్, లాంగ్వేజెస్ కోర్సులకు ఉపాధి అవకాశాలు లేక నిరాదరణకు గురవుతున్న విషయం మీద ప్రభుత్వం ప్రత్యేక ద ృష్టి కేంద్రీకరించింది. కొంతమంది ఐఐటీ, ఎన్ఐటీ, ఇంకా ఇతర జాతీయ సంస్థలకు చెందిన అకడమీషియన్లతో చర్చించి పరిష్కారాలను కనుగొనే పనిలో నిమగ్నమయింది. ఈ కోర్సులను పారిశ్రామిక రంగంతో అనుసంధానించడంతో అధికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపరచవచ్చని భావించింది. ఇంటర్న్‌షిప్, నైపుణ్య ఆధారిత అభ్యాసాన్ని ఖచ్చితంగా ప్రవేశపెట్టాలని ప్రభుత్వం బలంగా యోచిస్తోంది. పరిశోధన, ఆవిష్కరణలపై ద ృష్టి కేంద్రీకరించడం ముఖ్య లక్ష్యంగా కూటమి ప్రభుత్వం శరవేగంగా ముందుకు సాగుతోంది. దీనిలో భాగంగా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను స్థాపించనున్నారు. అంతర్జాతీయ విద్యార్థులను ఆకర్షించేందుకు తగిన విధంగా స్టార్టప్ ఇంక్యుబేషన్‌తో అంతర్జాతీయ సామర్థ్యాలను సాధించి స్టడీ ఇన్ ఆంధ్రప్రదేశ్ వంటి కార్యాచరణ చేపట్టనుంది. ఏపీ విశ్వవిద్యాలయాలను జాతీయ ర్యాంకింగ్‌ల్లో నిలబెట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఐటిఐ, పాలిటెక్నిక్‌లను తగిన పాఠ్యప్రణాళికలతో పారిశ్రామిక అభివ ృద్ధిలో భాగం చేయనున్నారు. ఈ నిర?యాలన్నీ రాష్ట్ర విశ్వవిద్యాలయాలను ఉన్నతంగా తీర్చిదిద్దే విధంగా ఉన్నాయి. అయితే వీటిని ప్రణాళికగాబద్ధంగా ఆచరణలోకి తీసుకొస్తే వర్సిటీలకు మహర్దశ కలుగుతుంది. అప్పుడే మన విశ్వవిద్యాలయాలు జాతీయ, అంతర్జాతీయంగా ఆశించిన ర్యాంకుల్లో నిలుస్తాయి.

## మా ప్రభుత్వంలో మాయ మాటలు చెప్పేవాళ్లు లేరు: పోలవరం నిర్వాసితులతో సీఎం చంద్రబాబు

"పోలవరం ప్రాజెక్టు ఏపీకి జీవనాడి. ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. 2026 డిసెంబర్‌కే పునరావాసం కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని అధికారులను కోరుతున్నా. అందుకు అవసరమైన సిబ్బందిని ఇస్తాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు గురువారం ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. అనంతరం నిర్వాసితులతో ముఖాముఖిలో పాల్గొన్నారు.

**ఖర్చుచేసే ప్రతిపైసా నిర్వాసితులకే చెందాలి...**

2014లో తాము అధికారంలోకి రాకముందు నిర్వాసితులకు చాలా తక్కువ పరిహారం ఇచ్చారని సీఎం చంద్రబాబు అన్నారు. 2014లో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక రూ.4,311 కోట్ల పరిహారం చెల్లించిన విషయాన్ని ఈ సందర?ేగా గుర్తు చేశారు. కానీ 2019లో వచ్చిన ప్రభుత్వం ఆ ఐదేళ్లలో ఒక్కసారి కూడా నిర్వాసితుల గురించి ఆలోచించడం కానీ, పట్టించుకోవడం కానీ చేయలేదని విమర్శించారు. కనీసం వారి సమస్యల పట్ల ఆలోచించిన దాఖలాలు కూడా లేవన్నారు.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com